19-04Pg1exHMNWJQEBPRCKLT.qxd:19-04Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:22 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 77 పేజీలు: 16 వెల: 6.50





జగ్గయ్యపేట పట్టణంలో క్రైస్తవ సహోదరుల గుడ్ ఫ్రైడే యాత్రలో శిలువ మోస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

# యేసుక్రీస్తు చేసిన మహాత్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

## ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం క్రైస్తవ సహోదరుల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే శిలువ యాత్ర భక్తిభావంతో అద్భుతంగా జరిగింది. యేసుక్రీస్తు చేసిన మహాత్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అంటూ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ శిలువ మోశారు. గుడ్ ఫ్రైడే గురించి ఎంఎల్ఏ రాజగోపాల్ వివరిస్తూ మనిషి కేవలం తన కోసమే మరణిస్తాడని, ఏసుప్రభువు మనందరి పాప పరిహారార్ధమై తన ప్రాణాన్ని త్యాగంచేశారని, పరిశుద్ధ రక్తాన్ని శిలువపై చిందించటం ద్వారా మనందరికీ రక్షణ తీసుకువచ్చి పాపం నుండి విడుదలచేశారని అన్నారు. అనంతరం ఆర్‌సిఎం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అలాగే వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కన్వీనర్ తన్నీరు నాగేశ్వరరావు కోదాడ రోడ్‌లో జరిగిన శిలువ యాత్రలో పాల్గొని శిలువను భుజానికెత్తుకుని మోశారు. క్రైస్తవులందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

# సమసిపోని గోవుల మృత్యుఘోష

>> 21 గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాదుల కారణంతో 191 గోవులు మృతి చెం దాయనేది గోశాల అధికారుల వ్యాఖ్యలు.గోవులు మరణించడంపై అసలు విషయాలు ఏమిటనేది వెలుగుచూస్తే దాతలు, భక్తుల్లో టిటిడిపై ఉన్న విశ్వాసం సన్నగిల్లే అవకాశం లేకపోలేదు.

**గోవుల మరణాల ఉదంతంవెనుక అసలు కథేంటో!?:**
హిందువులు విశ్వాసంతో భావించి పూజించే గోమా తల విషయంలో టిటిడి ధార్మికసంస్థ ఎంతో బాధ్యతతో కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరం కూడా ఉంది. ఇందుకోసం గోసంరక్షణ ట్రస్ట్‌ను కూడా నిర్వహిస్తోంది. ఈ ట్రస్ట్‌కు దాతలు విరాళాలందిస్తున్నారు. దేశీయ గోవులను కూడా పలువురు దాతలైన మాజీ ట్రస్ట్‌బోర్డు మెంబర్లు ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చి అందజేశారు. వీటికి గత ఐదేళ్ళ వైసిపి పాలనలో రెండేళ్ళుగా దేశీయగోవులు గోశాలలో ఉన్నాయి. గోవులను తల్లిలా బావించి దాణా,సమయాను కూలంగా సంరక్షణ సపర్యలు చేస్తున్నామని ఐదురోజుల క్రిందట టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు వెల్లడించారు.గత ఐదేళ్ళలో వైసిపి పాలకమండలి పెద్దలు కాలంచెల్లిన మందులు, పురుగులు పడ్డదాణా ఇచ్చారని విజిలెన్స్ నివేదికల్లో రికార్డుల్లో నమోదైందన్నారు. దానివల్లే గోవులు పెద్దసంఖ్యలో వయోభారం, వ్యాధులతో మరణించాయని పేర్కొన్నారు. దాణా మందుల సరఫరా కాంట్రాక్టులోనూ అక్రమాలు,అవకతవకలు జరిగాయని ,ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇఒనే సంచలన వ్యాఖ్యలు చేశారు. మరీ ఇన్ని జరుగుతున్నా గత ఐదేళ్ళలో ఎన్ని గోవులు చనిపోయాయి, ఎందుకు చనిపోయాయనేది ప్రస్తుతం టిటిడి అధికారులు కూడా వెల్లడించడంలేదు. కూటమి ప్రభుత్వం హాయాంలోని పాలకమండలి బాధ్యతలు చేపట్టిన తరువాత వందకుపైగా గోవులు మరణించాయని భూమన బహిర్గతం చేయడంతోనే వెలుగుచూసింది.ఆయన ఆరోపణలపై ఒక్క గోవుకూడా మర ణించలేదని, 23గోవులు మాత్రమే చనిపోయాయని, కాదు 40 గోవులు, మరో అధికారి 43గోవులు వయోభారం, వ్యాధులతో మరణించాయని చెప్పడం అనుమానాలకు బలమైన కారణంగా మారింది.

**దుమారంరేపుతున్న సుబ్రమణ్యస్వామి వ్యాఖ్యలు:** టిటిడి గోశాలలో పెద్దసంఖ్యలో గోవులు మరణిస్తే ఎందుకు అధికారులు వెల్లడించలేదని, పైగా గోవుల మరణాలపై దాపరికం చేశారనేది మాజీకేంద్రమంత్రి సుబ్రమణ్యస్వామి విరుచుకుపడుతున్నారు. సామాజిక మాధ్యం వేదికగా ఆయన ఎస్వీగోశాలలో గోవుల మరణాలపై సమగ్రదర్యాప్తుకు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించడం ఎక్కడకు దారితీస్తుందనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది. అంతేగాక గోవుల మృతిని వెలికితీసిన భూమనపై కేసులు పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. ఛైర్మన్ బిఆర్‌నాయుడుపై కీలక వ్యాఖ్యలు చేశారు. సరైన సంరక్షణ లేకపోవడంవల్లే ఈ పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు.

# గోవుల మరణాలను రాజకీయ లబ్ధికోసం వాడుకోవద్దు

>> ఆరోపణలకు ఇక ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందిగా ఆయన కోరారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గోశాల విషయాన్ని రాజకీయలబ్ధికోసం వాడుకోవద్దని, తాను చేతులుజోడించి కోరుతున్నానన్నారు. హైడ్రామాలు సృష్టించి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించవద్దన్నారు. ఇంతటితో రాద్ధాంతం మానుకోవాలని అన్నారు. న్యాయవ్యవస్థను ధ్వంసం చేసే రీతిన బిజెపి ప్రయత్నం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులను గవర్నర్‌లుగా నియయమించి ,రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్‌లదే పెత్తనంగా మారిందన్నారు. గవర్నర్‌ల నిర్ణయాలపై పలురాష్ట్రాలు సుప్రీంను ఆశ్రయించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును ఉపరాష్ట్రపతి ఆక్షేపించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ,ప్రభుత్వ తీరును ఆయన తప్పుపట్టారు.



# చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### తప్పించుకున్న పలువురు మావోయిస్టులు

### సుకుమా జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగుబాటు

### భారీగా నగదు, ఆయుధాలు, సామాగ్రి స్వాధీనం

### వీరిపై రూ.40లక్షల రివార్డు

**చర్ల : ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని నారాయణ్ పూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలుస్తుంది. ఈ ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టులు తప్పించుకున్నట్లు సమాచారం కొహ్కామెటా పోలీస్ స్టేషన్ పరిధిలోని కసోది కుమురాడి అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోలు తారసపడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పు లు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో పెద్ద కేడర్ చెందిన మావోలు మృతిచెంది ఉంటారని భద్రతా బలగాలు బావిస్తున్నాయి. పలువురు గాయపడే అవకాశం ఉందని ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో భారీమొత్తంలో ఆయుధాలను మందుగుండి సామాగ్రి ఆరు లక్షల రూపాయల నగదును భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్ కౌంటర్ పై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..

**22 మంది మావోయిస్టుల లొంగుబాటు** చత్తీస్‌గఢ్ లోని సుకుమా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపొయారు.లొంగిపొయిన వారిపై 40 లక్షల రివార్డు ఉంది.వీరిలో తొమ్మిది మంది మహిళలు 13 మంది పురుషులు ఉన్నారు.సుకుమా పోలీసులు చేపట్టిన నెల్ నార్ పథకం పట్ల ఆకర్షితులై వీరంతా లొంగిపొయారని ఎస్పీ తెలిపారు.వీరికి ప్రభుత్వం తరుపున ఆర్ధికసాయం పునరాసం కల్పిస్తామని ఆయన తెలిపారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

>> శిక్షిస్తాం. ఇకపై ఎవరైనా భూ కబ్జా అనాలంటే భయపడాలి. నేరాలు చేసి ,సాక్ష్యాలు తారుమారు చేసి తప్పించుకునే వారికి కాలం చెల్లింది రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తాము. సీసీ టీవీ కెమెరాలు పెడుతున్నాం.. 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లు పెడుతున్నం. నేరస్థులను వెంటనే పట్టుకుంటాం. నేను సమైక్యాంధ్రలో ప్రతి రెవెన్యూ డివిజన్ కు పోలీస్ డ్ర్వాగ్స్ ను పెట్టి నేరాలకు అడ్డుకట్ట వేశాను. చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసారు.నేరాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించారు.సంచలనం కలిగించిన వివేకానంద హత్య ఉదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6 మంది సాక్ష్యులు చనిపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2019లో వివేకా హత్య జరిగింది. మొదట వివేకా గుండెపోటుతో చనిపోయినట్లు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎన్నికల హడావుడిలో నేనూ అదే నిజమనుకున్నాను. నేరస్థులు ఏ విధంగా ట్రాప్ లో వేస్తారో ఇదో ఉదాహరణ. మధ్యాహ్నానికి బాడీ పోస్టుమార్టమ్ చేయాలని ఆయన కూతురు సునీత అడిగారు. ఆవిడ పోస్టుమార్టమ్ అడగకపోతే నిజం సమాధయ్యేది. అప్పటివరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టీవీ చానల్ పోస్టుమార్టమ్ తర్వాత మాట మార్చింది. నారాసుర రక్త చరిత్ర అని నాపై విష ప్రచారం చేశారు. ఇలాంటి అరాచకాలు చేసి కూడా రాజకీయాలు చేశారు. నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడా హత్యా రాజకీయాల మరక అంటకుండా ఉన్నాను. హత్యారాజకీయాలు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష పడేలా చేశాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించుకుంటానంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వను. ప్రజలకు భద్రతకల్పించడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత. పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తాం. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే పేట్రేగుతారు. ప్రభుత్వం కఠినంగా ఉంటే అందరూ లైన్ లోకి వస్తారు. ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తాం. గత టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్ ఫోర్స్ లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు. అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్ లో ఫిర్యాదు చేస్తే చాలు...నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చి రక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది దిక్కుమాలిన యాప్ గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**గుడ్ ఫ్రై డే సందర్భంగా సీఎం చంద్రబాబు సందేశం**
గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులకు సీఎం చంద్రబాబు ఎక్స్ ఖాతాలో సందేశం ట్వీట్ చేసారు. శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆ దేవదూత శాంతినే ప్రబోధించాడు అందుకే ఆయన చూపిన మార్గం అనుసరణీయం క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన బోధనలు పాటిస్తూ సర్వ మానవ సమానత్వాన్ని, శాంతిని నెలకొల్పేందుకు కృషి చేద్దామని పేర్కొన్నారు.

# ఉచ్చులోపడి చిరుత మృతి

## విచారణకు డిప్యూటీ సిఎం పవన్ ఆదేశం



**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచ్చులోపడి చిరుత బలి కావడంపై విచారణకు ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు.అన్నమయ్య జిల్లా పొన్నూటిపాళెం సమీపంలో ఉచ్చులో చిక్కుకొని చిరుత బలయిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు పి.సి.సి.ఎఫ్. చలపతిరావుని విచారణ అధికారిగా నియమించారు. పొన్నూటిపాళెం వద్ద ఆడ చిరుత ఉచ్చులోపడిపోయి కొన్ని గంటల పాటు పెనుగులాడి చనిపోవడం, ఆ చిరుత కడుపులో రెండు కూనలు ఉండటం, ఆ కూనలు కూడా గర్భంలో చనిపోయిన విషయాలు పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చాయి. క్షేత్ర స్థాయి నుంచి అందిన ప్రాథమిక సమాచారాన్ని, శాఖాపరంగా ఇచ్చిన సమాచారాన్నిపరిశీలించారు. ఘటనచోటు చేసుకున్న అనం తరం సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందించారనేవిషయాన్నీ తెలియచేయాలని ఆద ేశించారు. అటవీప్రాంతాల్లోనూ, అటవీ ప్రాం తాన్ని సమీప గ్రామాల్లో జంతువుల కోసం ఉచ్చులు వేసేవేటగాళ్ళు, ఆతరహా నేరాలు చేస్తు న్నవారిపై నిఘా ఉంచాలని ఉప ముఖ్య మంత్రి స్పష్టంచేశారు. పొన్నూటిపాళెం ఘటనపై విచా రణను పర్యవేక్షించాలని అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావుకి దిశానిర్దేశం చేశారు.

### చలించిన ఉప ముఖ్యమంత్రి

# గిరిజనులకు పాదరక్షల పంపిణీ

**డుంబ్రిగుడ, రూరల్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారత భావాన్ని చాటుకున్నారు. ఈనెల 7న పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడులో ఆయన పర్యటించారు. ఆ గ్రామస్థులతో ముఖాముఖీ కార్యక్రమంతో మమేకమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన పాదరక్షలు లేకుండా అక్కడి గిరిజనులు ఉండడంపై చలించి పోయారు. ఆ కార్యక్రమంలో ఘనంగా స్వాగతించి చెప్పులు లేకుండా నేరుగా ఆయనతో పొంగి మిత్తు అనే గిరిజన వృద్ధురాలు పాదరక్షలు లేకుండా నడుస్తూ మమేకమయ్యారు. గిరిజనుల వినతితో గ్రామాభివృద్ధికి అన్ని పరిష్కరిస్తామని హామినిచ్చారు. దీనిలో భాగంగానే ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్ఆర్జీఎస్ ఉన్నత యంత్రాంగం నుంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతమంది ఉన్నారు.

ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. వారికి ఏ సైజులో చెప్పులు ఆవరసమో సర్వేను చేయించారు. సర్వేను పూర్తి చేసిన యంత్రాంగం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆ యన కార్యాలయ సిబ్బందితో గురువారం పాదరక్షలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు, వార్డు సభ్యుడు రామునాయుడు సమక్షంలో పాదరక్షలు పంపిణీ చేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారతకు ఆ గ్రామ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. 87 కుటుంబాలు నుంచి 345 మంది గిరిజనులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఏపీఎం దొరబాబు, షీల్డ్ అసిస్టెంట్ శాంతకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు తేలికపాటి వర్షాలు

>> అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ,పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులు పడటంతో పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని పేర్కొంది.ఇప్పటికి నంద్యాల జిల్లా గోస్పాడు, రుద్రవరంలో 42.1 డిగ్రీలు, వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో 41.5, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 41.4, కర్నూలులో 40.7డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. 36ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని వెల్లడించింది.

# యునెస్కో గుర్తింపు

>> ఉన్న ప్రతిభారతీయుడికి ఇది గర్వకారణమైన క్షణం. యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, నాట్యశాస్త్రం చేర్చడం అంటే మన కాలాతీత జ్ఞానం, గొప్ప సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా దక్కిన ఘనమైన గుర్తింపు. గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరికత, చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని ప్రధాని మోదీ అన్నారు.యునెస్కో తన మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో 74 కొత్త డాక్యుమెంటరీ హెరిటేజ్ కలెక్షన్స్ జోడించింది. దీనితో తాజాగా లిఖిత సేకరణల సంఖ్య మొత్తం 570కి చేరుకుంది. నాట్యశాస్త్రం కళ ప్రదర్శనలకు సంబంధించి ఒక ముఖ్యమైన గ్రంథంగా పరిగణిస్తారు.

# మద్యం విక్రయాల్లో కసిరెడ్డే కీలకం

>> మోసం చేసింది తనను కాదని పార్టీని.. ప్రజలనని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్, అమరావతిలో జరిగిన భేటీల్లో.. జరిగిన విషయాలపై ఉన్నతాధికారులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పానన్నారు. నాటి సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి ఈ సమావేశాలకు వచ్చారా? అని ప్రశ్నించగా.. తనకు గుర్తు ఉన్నంత వరకు వాళ్లెవరూ ఈ సమావేశాలకు రాలేదని తెలిపానన్నారు.

కిక్ బాక్స్ గురించి చర్చించారా? అని ప్రశ్నించగా.. తనకు తెలియదని చెప్పానని పేర్కొన్నారు. అలాగే రాజ్ కసిరెడ్డి వసూలు చేసినవి ఎవరికి వెళ్లాయో కూడా తనకు తెలియదనిఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అరబిందో వద్ద రూ. వంద కోట్లు అప్పుగా ఇప్పించానని.. అందుకు 12 శాతం వడ్డీకి చెల్లింపులు జరిగేలా అప్పు ఇప్పించానని సీట్ అధికారుల ఎదుట చెప్పినట్లు తెలిపారు. ఇక డీకార్ట్, అడాన్ కంపెనీలకు అప్పులు సైతం ఇప్పించానన్నారు. ఒకరికి రూ. 60 కోట్లు, మరొకరికి రూ. 40 కోట్లు ఇచ్చారని చెప్పానన్నారు. ఈ విచారణలో మరోసారి పిలిచినా వస్తానని.. సిట్ అధికారులకు తాను చెప్పానన్నారు. ప్రాంతీయ పార్టీల్లో నెంబర్ 2 స్థానం ఉండదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధికారంలో లేని సమయంలో అన్నీ తానే చూసుకున్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇక అధికారంలోకి వచ్చాక నెంబర్ 2 అనేది మిధ్యగా భావించానని తెలిపారు.

తనను వెన్నుపోటు దారుడనని వైఎస్ జగన్‌కు చెప్పారని.. దీంతో 2వ స్థానం నుంచి తాను 2 వేల స్థానంకు పడిపోయానని చెప్పారు. రాజ్యసభకు తాను పోటీలోనే లేనన్నారు. ప్రజలు కోరుకుంటే రాజకీయాల్లోకి వస్తానని చెప్పారు. కోటరీ వల్లే తాను వేదన చెంది వైసీపీని వీడానంటూ పార్టీ వీడడానికి గల కారణాన్ని విజయసాయి వివరించారు సిట్ అధికారులు తనను 4 ప్రశ్నలు అడిగారని, తన జవాబులతో సంతృప్తి చెందారని భావిస్తున్నానన్నారు.

రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు. రాజ్ కసిరెడ్డి అనే వ్యక్తి తెలివైన క్రిమినల్ అని అన్నారు. ఇక ప్రాంతీయ పార్టీల్లో నెంబర్2 అనేది ఉండదని, కోటరీ తనపై లేనిపోనివి చెప్పి జగన్ మనసు మార్చిందని మరోసారి చెప్పారు.

కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డానన్న విజయసాయి రెడ్డి, తన స్థానం నెంబర్2 నుంచి 2000కు పడిపోయిందని వ్యాఖ్యానించారు.



పెదపాడులో గిరిజనులకు చెప్పులు పంపిణీ చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

# విద్యుత్ సంస్థల్లో కీలక పోస్టుల భర్తీ

>> పాటు ఇంకొకరి పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది.వారిలో ఒకరిని ఖరారు చేసే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలోని పెద్దలతో అంటకాగిన కొందరు అధికారులు మళ్లీ డైరెక్టర్ పోస్టులను దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అప్పట్లో డైరెక్టర్లుగా పనిచేసి, ఆరోపణలు ఎదుర్కొన్న వారు కూడా ఇందులో ఉండడం గమనార్హం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14 మంది డైరెక్ట రాజీనామా చేవారు. వారిలో కిందరు బహిరంగంగా ప్రభుత్వ పెద్దలకు అనుకూలంగా పనిచేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వారంతా మళ్లీ దరఖాస్తు చేశారు. మళ్లీ వారిలో కొందరికి అవకాశం కల్పించినా కూటమి ప్రభుత్వ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. డైరెక్టర్ల పోస్టుల కోసం మొత్తంగా 189 మంది నుంచి దరఖాస్తులు అందాయి. పోటీ తీవ్రంగా ఉండటంతో ఇంటర్వ్యూలు పూర్తిచేసినా తుది జాబితా తయారు చేయడం అదికారులకు ప్రయాస పడాల్సిన పరిస్థితి జెన్‌కో డైరెక్టర్ గా నేగి పేరు వినిపిస్తోంది. ఆయన దక్షిణ రైల్వేలో కీలకమైన పోస్టులో పనిచేయడంతోపాటు సింగరేణి కాలరీస్‌లో ఐదేళ్లు బాధ్యతలు నిర్వర్తించారు. డైరెక్టర్ గా సుజయ్, థర్మల్ డైరెక్టర్‌గా బాబ్జి ఫైనాన్స్ డైరెక్టర్‌గా ఐఆర్‌ఎస్ అధికారి సీతారామరాజు పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. డైరెక్టర్ ఎవరనేది తెలియాల్సి ఉంది. ట్రాన్స్‌కోలో డైరెక్టర్ టెక్నికల్‌గా టీవీరావు పేరును ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. ఎస్‌పీడీసీఎల్‌లో డైరెక్టర్ అయూబ్‌ఖాన్ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, డైరెక్టర్ గురవయ్య పేర్లు ఖరారయ్యే అవకాశం ఉంది. ఈపీడీసీఎల్‌లో టెక్నికల్ డైరెక్టర్‌గా సూర్యప్రకాష్, ఆపరేషన్స్ డైరెక్టర్‌గా వనజ పేర్లు వినిపిస్తున్నాయి. సీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్‌గా మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ గా టీవీఎస్ఎన్ మూర్తి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈయన ఈపీడీసీఎల్ సీజీఎంగా పనిచేస్తున్నారు. చంద్రబాబు తిరిగి వచ్చిన తర్వాత సీఎండీలు, డైరెక్టర్లను ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. పదవుల కోసం కొన్ని నెలల నిరీక్షణకు వచ్చే వారంలో తెరపడే అవకాశం ఉంది. గత వైకాపా ప్రభుత్వం సీఎండీలు, డైరెక్టర్ల నియామకంలో అడ్డగోలుగా వ్యవహరించిందన్న ఆరోపణలు ఉ ఈ కారణంగా విద్యుత్ సంస్థల్లో ఒక రకంగా విధ్వంసమే జిరగింది. నియామకాల్లో సంస్థకు మేలు చేయాలన్న భావజాలం ఉన్నవారికి అవకాశం కల్పిస్తే గతంలో జరిగిన నష్టాన్ని కొంతమేర భర్తీ చేయడం సాధ్యమవుతుంది. డిస్కంలలో చేపట్టే అభివృద్ధి పనుల్లో లొసుగులు కొందరు ఇంజినీర్లకు తెలిసినంతగా మరెవరికీ తెలవదు. మూడు డిస్కంల సీఎండీలుగా విద్యుత్ ఇంజినీర్లు పనిచేసిన సమయంలో అభివృద్ధి పనుల మాటున రూ.వేల కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. సీఎండీలుగా ఇంజినీర్లకు బదులు ఐఏఎస్ అదికారులున్న చోట్ల మాత్రం పరిస్థితి కొంత అదుపులో ఉంది. దీంతో సీఎండీలుగా ఐఏఎస్‌లను నియమిస్తే మేలన్న అభిప్రాయాన్ని విద్యుత్తు సిబ్బంది వ్యక్తం చేస్తుందిజ గత ప్రభుత్వంలో మూడు డిస్కంలకూ విద్యుత్ ఇంజనీర్లనే సీఎండీలుగా నియమించింది. ఎస్‌పీడీసీఎల్ సీఎండీగా తొలుత కర్నూలు జిల్లాకు చెందిన పుల్లారెడ్డి పేరు వినిపించింది. మారిన సమీకరణాల దృష్ట్యా ఆయన్ను సీపీడీసీఎల్ సీఎండీగా నియమించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని విశ్వసనీయ సమాచారం. ఎస్‌పీడీసీఎల్ సీఎండీగా కూడా ఇంజినీర్‌నే నియమించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

# బీసీఐ కోఛైర్మన్ వై.ఆర్.సదాశివారెడ్డి పై దాడి

## దాడిని ఖండించిన ఆలూరు రామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 18,ప్రభాతవార్త బ్యూరో:** బెంగళూరులోని తన చేంబర్‌లో బీసీఐ కో ఛైర్మన్ వై .ఆర్.సదాశివరెడ్డి శుక్రవారం కేసులను అధ్యయనం చేస్తూ విధి నిర్వాహణలో ఉన్న సమయంలో ఒక కక్షిదారుడు చేంబర్‌లోకి ప్రవేశించి రాడ్లతోదాడి చేసిన ఘటన తీవ్రంగా కలచివేసింది అని,ఈ క్రూరమైన చర్య అని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ ఛైర్మన్ ఆలూరు రామిరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. దేశంలో న్యాయవాదుల అత్యున్నత స్టాట్యుటరీ సంస్థ అయిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కోఛైర్మన్‌గా ఉన్న ఒక సీనియర్ అడ్వకేట్‌పై ఇలాంటి ఘటన చోటుచేసుకుంటే, సాధారణ న్యాయ వాదుల భద్రతపై ఎంతటి ప్రమాదం ఉందోస్పష్టంగా తెలుస్తోంది అన్నారు .ఇది ప్రజాస్వామ్యంపై ఒక సవాల్‌గా భావించాలి అని అభిప్రాయపడ్డారు.

# యాప్‌లను అణచివేస్తాం

>> సినీ తారాలు ప్రచారంతో నిర్వహించే బెట్టింగ్ యాప్‌ల వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయంటూ పౌరులు పెట్టిన పోస్ట్ పై మంత్రి లోకేశ్ స్పందించారు.

## వారం - వర్జ్యం

తేది : 19-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.షష్ఠి సా.6.18
మూల ఉ.10.18
వర్జ్యం రా.8.29–రా.10.11
దు.శె.5.50–ఉ.7.28
రాహుకాలం – ఉ.9.00–10.30

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఋణ వత్తిడులు తొలుగుతాయి. వస్తులాభం.

**సింహం:** కుటుంబ సమస్యలు పరిష్కరించుకుంటారు. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య :** వ్యాపారాలలో మార్పులు వుంటాయి. ఉద్యోగులకు స్థాన మార్పులు వుంటాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**తుల :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత గందరగోళం కలిగిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలు లాభిస్తాయి. సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు వస్త్రాలు కొనుగోలు.

**మీనం :** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బంధువుల నుండి శుభవార్తలు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-4Pg3exHMNWJQE.qxd:19-4Pg3exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 77 పేజీలు: 16 వెల: 6.50

రష్యాకు ఆయుధాలు.. జెలెన్‌స్కీ ఆరోపణలు అవాస్తవం

టెస్లా అధినేత మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

5లో



## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు

**ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణమైన క్షణం: ప్రధాని నరేంద్ర మోడీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్18:** యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు తార్కాణంగా పిలిచే పవిత్ర గ్రంథం భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రాలకు చోటు దక్కింది. భారతదేశ సంస్కృతి, చారిత్రక, తాత్విక వారసత్వానికి ప్రతీకలుగా గుర్తిస్తూ యునెస్కో ఈ గౌరవాన్ని కల్పించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ ఘనతపై ప్రధానిమోడీ సంతోషం వ్యక్తంచేస్తూ ఎక్స్‌లో ఇలా ట్వీట్ చేశారు."ప్రపంచవ్యాప్తంగా >>2

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

## వారి రక్షణ కోసమే 'శక్తియాప్'

## పేదల భూములకు రక్షణ

## అవగాహనకు ముమ్మర చర్యలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం స్త్రీల రక్షణ,భద్రత కోసం తీసుకున్న చర్యలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా అధికారులను ఆదేశించారు. మహిళల రక్షణకోసమే శక్తియాప్ తెచ్చామని చెప్పారు. పేదల భూములు కాపాడతామన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొస్తున్నామని వెల్లడించారు. వీటిని ప్రజలకు దగ్గరకు తీసుకుని వెళ్ళేందుకు అవగాహన చర్యలు ముమ్మరం చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని అన్నారు. గత పాలకుల అలస్వతం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్ , గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యతకలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయమంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్ లపై దాడులు జరిగిన ఘటనలు నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. రాజకీయ కక్షసాధింపులకు నేను దూరంగా ఉంటాను. గత పాలకులు కనీసం గంజాయి, డ్రగ్స్ పై సమీక్ష చేయలేదు. అసెంబ్లీలో చర్చించిన పాపాన పోలేదు. మత్తు పదార్థాలకు అల వాటు పడిన వారిలో మార్పు అంత తేలిగ్గా రాదు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయిసాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చాం. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. ఎక్కడికక్కడ ఏజెన్సీలను పెట్టి రాష్ట్ర సరిహద్దుల్లోకి కూడా డ్రగ్స్ రానివ్వము. గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం.తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లి దండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలి. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారారు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా పోస్టులు పెట్టారు. అసెంబ్లీ లోపల, బయటా బూతులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. వాటన్నింటికీ చెక్ పెట్టాం. అసెంబ్లీలో బూతులకు తావులేదు. అర్థవంతమైన చర్చ జరుగుతోంది. మరోవైపు తీవ్రవాదం అరికట్టాలి. మత సామరస్యం పెంచాలి. ముఠానాయకులు, రౌడీ అనే మాట వినపడకూడదని నేను గతంలో కూడా మెసేజ్ ఇచ్చి ఆచరణలో చేసి చూపించాను.గత పాలకులు చేసిన భూ మాఫియా అంతా ఇంతాకాదు. 22ఏ ఉపయోగించి భూ దందాలు చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రభుత్వ, పేదల, ఫారెస్ట్ భూములు కొట్టేశారు. అందుకే కొత్తచట్టం తెస్తున్నాం. భూకబ్జాలకు పాల్పడితే కొత్తచట్టం ద్వారా కఠినంగా >>2

# బెట్టింగ్ యాప్‌లను అణచివేస్తాం

## మంత్రి లోకేష్



**విజయవాడ, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** బెట్టింగ్ యాప్‌లపై తమ ప్రభుత్వ కఠినంగా వ్యవహరిస్తుందని ఏపీ మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.ఏ రాష్ట్రంలోని రీతిలో దేశానికే ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నామని తెలిపారు.బెట్టింగ్ యాప్‌లపై ఒక యూట్యూబర్ "ఎక్స్"లో పెట్టిన పోస్టులపై మంత్రి లోకేశ్ స్పందించారు. ఆమేరకు ఆయన 'ఎక్స్' వేదికగానే లోకేష్ బదులిచ్చారు. ఇటువంటి బెట్టింగ్ యాప్ పేరుపొందిన సినితారలు, ఇతర ప్రముఖులు ప్రమోటర్స్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈపో నిరంతర అవగాహన, బెట్టింగ్ యాప్‌లపై కఠిన శిక్షలు బెట్టింగ్ యాప్ ల నియంత్రణకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడిన వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నానని, ఇది ఆపుతామని స్పష్టం చేసారు. >>2

# విద్యుత్ సంస్థల్లో కీలక పోస్టుల భర్తీ

## ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో పోస్టుల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు.ఆయా సమీక్షా సమావేశాలల్లో సీఎం చంద్రబాబు ప్రస్తావించిన అంశాలు,.సమాచారం మేరకు విద్యుత్తుసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులతో పాటు ఇతర పోస్టులు భర్తీ చేస్తారు. రెండు డిస్కంల సీఎండీలతోపాటు ట్రాన్స్‌తో, జెన్‌కో, మూడు డిస్కంలలో డైరెక్టర్లను అధికారులు నియమించనున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇంధనశాఖ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక పంపించాలని ఆదేశించినట్లు తెలిపారు. మూడు డిస్కంల్లో ఒక్కో పోస్టుకు ఇద్దరు ముగ్గురి పేర్లను ఖరారు చేశారు. అందులో ఎవరికి తుది జాబితాలో చోటు కల్పించాలనే దానిపైతీసుకోవాల్సి నిర్ణయం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.ఈ అంశంపై సీఎం చంద్రబాబునాయుడు యూరప్ పర్యటనకు వెళ్లే ముందు తుది జాబితాపై ఉన్నతాధికారులతో చర్చించనట్లు ఇంధన శాఖ వర్గాల సమాచారం. పస్తుత సీఎండీగా సంతోషరావు వ్యవహరిస్తున్నారు. ఆయన పదవీకాలం ఈ నెల 20తో ముగియనుంది. మరో డిస్కంకు సీఎండీగా నియమించేందుకు తీవ్ర ఒత్తిడి వస్తోంది. అయినా కొత్తవారికి అవకాశం కల్పించాలని ఆలోచనలో ఉన్నారు.ఇందుకుగాను మూడు పేర్లను పరిశీలిస్తున్నారు. అందులో ముగ్గురూ ఇంజినీర్లే ఉన్నట్లు తెలిసింది. గతంలో సీఎండీగా పనిచేసిన హెచ్‌వై దొర, ఈపీడీసీఎల్‌లో డైరెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాసమూర్తి తో >>2

# మూడు రోజులపాటు తేలికపాటి వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాతావరణ అనిశ్చితి ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు,వర్షాలతో భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట భానుడు నెత్తిన నిప్పుల కుంపటిని తలపిస్తున్నాడు. ఈ వేసవి చాలా హాట్ అన్న అంచనాలు నిజంచేస్తూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరో వైపు సాయంత్రం కాగానే వాతావరణం చల్లబడిపోతోంది. హోరుగాలితో మొదలై చిటపట చినుకులు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో వర్షాలు పడుతున్నాయి. రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, >>2

# సమసిపోని గోవుల మృత్యుఘోష

## పొంతనలేని వ్యాఖ్యలతో అన్నీ అనుమానాలే!?

**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని ఎస్వీగోశాలలో 191గోవులు మృత్యువాతపడిన ఉదంతంలో రాజకీయ రగడ సమసిపోలేదు. గురువారం అటు కూటమి ప్రజాప్రతినిదులు, ఇటు వైసిపి నేత సవాల్,ప్రతిసవాళ్లతో తిరుపతి ఉద్రిక్తంగా మారింది. పెద్దసంఖ్యలో గోవుల మరణాలకు కారణాలను మాత్రం టిటిడి పెద్దలు, గోశాల అధికారులు బహిర్గతం చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. గోశాలలో ఉన్న గోవుల సంరక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, నాణ్యమైన దాణా,అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని టిటిడి అధికారులు వెల్లడించిన విషయాలు. అయితే ఒకే ఏడాదిలో 191 గోవులు మృతిచెందిన ఉదంతం వైసిపినేత, టిటిడి ట్రస్ట్‌బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించే వరకు అటు టిటిడి పాలకమండలిగానీ ఇటు టిటిడి అధికారులు గానీ ఎందుకు పట్టించుకోలేదనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు, గోసంరక్షకుల నుండి వ్యక్తమవుతున్న విమర్శలు. ప్రతినెలా పెద్దసంఖ్యలో గోశాలలోని గోవులు మరణిస్తే ఈ విషయాలను వెల్లడించడంచేయాలిగానీ బయటకు రానీయకుండా వాటిని ఏం చేస్తున్నారనే అనుమానాలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ గోవుల కళేబరాలను రెస్టారెంట్లకు పంపుతున్నారా?అనే సందేహాలను బిజెపి సీనియర్‌నేత, మాజీ కేంద్రమంత్రి సుబ్రమణ్యస్వామి సంచలన ఆరోపణలు చేయడం అందరినీ ఆలోచనచేసేదిశగా తీసుకెళుతోంది. గోవుల మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, దీనికోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని సామాజిక మాధ్యంలో వెల్లడించడం మరింత చర్చ,రచ్చకు దారితీస్తోంది. వయోభారం, వ్యాదుల కారణంగా గోవులు చనిపోతుండటం సహజమరణాలుగానే టిటిడి పాలకమండలి, టిటిడి అధికారులు మీడియాకు వెల్లడించడం కూడా బాధ్యతారాహిత్యమేనని విమర్శలు ఉన్నాయి. గోశాలలో వ్యాధుల బారిన పడినగోవులకు సరైన వైద్యం అందించలేక ,సరైన సంరక్షణ లేకపోవడం వల్ల గోవులకు ఈ పరిస్థితి దాపురించిందని ఆయన పేర్కొనడం దారుణంగా మారింది. మరీ ఈ పరిస్థితుల్లో ఇప్పటికే తిరుపతి గోశాలలో గత ఏడాది 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉం డటం, టిటిడి ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్ నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్ నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15, సెప్టెంబర్‌లో >>2



### గోవుల మరణాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దు

### తిరుపతిలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా టిటిడిపై ప్రజలు ఎంతోవిశ్వాసంగా ఉన్నారని, అటువంటి చోట రాజకీయాలు తగదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె,నారాయణ హితవు చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసి లబ్ధిపొందేలా వివిధ రాజకీయపార్టీల నేతలు పరస్పర >>2

# మద్యం విక్రయాల్లో కసిరెడ్డే కీలకం

## సిట్ విచారణకు హాజరైన మాజీ ఎంపి విజయసాయి రెడ్డి



**విజయవాడ, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. అప్పటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు చేసి కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. తనను అడిగిన ప్రశ్నలన్నింటికి రాజ్ కసిరెడ్డి మాత్రమే సమాధానం చెప్పగలరని ఈ సందర్భంగా సిట్ అధికారుల ఎదుట చెప్పినట్లు విజయసాయిరెడ్డి వివరించారు. ఇక మూడు కంపెనీలను రాజ్ కసిరెడ్డి లీజుకు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తాను పైవిధంగా సమాధాన మిచ్చానన్నారు. ఇక రాజ్ కసిరెడ్డి >>2

## జెఇఇ మెయిన్ సెషన్-2 ఫైనల్ కీ విడుదల

# నేడు ఫలితాలు విడుదల

### ప్రకటించిన ఎన్‌టిఏ

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జేఈఈ) మెయిన్స్-2కి సంబంధించిన ఫైనల్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని ఎన్‌టిఏ శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసింది. మొదట జేఈఈ మెయిన్ రెండో విడత ఫైనల్ కీని గురువారమే విడుదల చేస్తామని ప్రకటించిన ఎన్‌టిఏ సాయంత్రం ఫైనల్ కీని అప్‌లోడ్ చేసింది. గురువారం సాయంత్రం జేఈఈ మెయిన్స్ ఫైనల్ కీని విడుదల చేసిన ఎన్‌టిఏ కొద్దిసేపటికే దానిని అధికారిక వెబ్‌సైట్ నుంచి తొలగించింది.దీంతో ఫలితాల కోసం ఎదురు చూసిన అభ్యర్థులు >>2

### మద్యం కుంభకోణం కేసులో

## నేడు విచారణకు రావాలని ఎంపి మిథున్‌రెడ్డికి సిట్ నోటీసులు



**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసుల్లో ఈ నెల19న విచారణకు హాజరు కావాలని ఎంపీ మిథున్‌రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది.ఈ కేసులో శుక్రవారం రావలసిన మిథున్‌రెడ్డి సిట్ నోటీసుపై హైకోర్టును ఆశ్రయించారు. తన విచారణను ఆడియో వీడియో రికార్డింగ్ చేయాలని కోరారు. ఇందుకు కోర్టు నిరాకరించడంతో ఆయన సిట్ ముందు హాజరు కావడం తప్పని సరిగా మారింది.అయితే విచారణ సందర్భంలో మిథున్‌రెడ్డితో ఇద్దరు న్యాయవాదులను వెళ్ళడాని హైకోర్టు అనుమతినిచ్చింది. అయితే వీరిలో ఒక్కరికి మాత్రమే విచారణ గమనించే అవకాశం కల్పించింది. దీంతో మిథున్ సిట్ 19న విచారణ అవసరమయ్యే దిశలో సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఈ కేసులో కీలకం నిందితుడు కసిరెడ్డి రాజ్‌రెడ్డి తండ్రి ఉపేందర్‌రెడ్డి సిట్ శుక్రవారం విచారించింది.ఈ సందర్భంలో రాజ్ ఎక్కడకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లారు.. ఎక్కడ ఉండే అవకాశం ఉంది.. ఎక్కువగా ఎక్క దకు వెళ్తుంటారు . ఎవరితో బాగా దగ్గరగా ఉం టారు.. వంటి ప్రశ్నలను సిట్ అధికారులు సం ధించారు. అన్నిటికీ తనకేమీ తెలియదనే సమా ధానం ఇచ్చినట్లు తెలిసింది. దరిమిలా శుక్రవారం మరోమారు విచారణకు రావాలని సిట్ అధికారులు సూచించడంతో విజయవాడలోనే ఉంటా నంటూ తాను బస చేసే హోటల్ వివరాలు చెప్పి వెళ్లినట్లు సమాచారం.




## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

# నలుగురు హిందూపురం వాసులు దుర్మరణం

**హిందూపురంటౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం యార్గీర్ జిల్లా షాహాపూర్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో హిందూపురం, పరిసర ప్రాంతాలకు చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పరిగి మండలం సిగిపల్లి గ్రామానికి చెందిన మురళి 40, హిందూపురం రూరల్ కెంచనపల్లి గ్రామానికి చెందిన నాగరాజు 35, సోము, నాగభూషణ్ లుగా గుర్తించారు. స్వగ్రామం నుండి కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు లో గొర్రెల సంతలో గొర్రెలు కొనుగోలు చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో షాహాపూర్ వద్ద బొలెరో వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించాగ మరికొందరికి గాయాలయ్యాయి. వాహనం డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో ఇరుక్కుపోగా పోలీసులు అక్కడికి చేరుకుని వారిని వెలికితీశారు. ఘటనపై కర్ణాటక రాష్ట్రంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించడంతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులు కుటుంబాలు కన్నీరుమున్నీరుగా వీలపిస్తున్నారు.

19-4Pg6exHMNWJQE.qxd:19-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:36 AM Page 1



## గురుకుల విద్యాసంస్థలో ప్రవేశానికి 25న పరీక్ష

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2025- 26 విద్యాసంవత్సరం ప్రవేశ పరీక్ష ఈ నెల 25వ తేదిన జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి విఎన్ మస్తానయ్య వెల్లడించారు. హాల్ టిక్కెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5, 6, 7, 8వ తరగతులకు ఎపిఆర్ఎస్ క్యాట్ 2025 పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, కళాశాలలకు ఎపిఆర్‌జెసి, డిసిసెట్2025 పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. హాల్ టిక్కెట్లను ్చజూతీర.్చజూషటరర.ఱఅ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. పోస్టు ద్వారా పంపడం లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు వారి ఐడి, పుట్టిన తేదీ ద్వారా వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్ష కేంద్రానికి గంట ముందుగా అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు.

## ముస్లింలు నల్ల జెండాలతో ప్రదర్శనలు



జామియా మస్‌జిద్‌వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని జామియా మస్‌జిద్ వద్ద శుక్రవారం నమాజు తరువాత వామపక్షాలు,ప్రతిపక్షాల సభ్యుల సారధ్యంలో భారీ ఎత్తున 'వక్ఫ్‌బిల్లుకు'వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈ సందర్భంగా ఇక్కడ జాతీయ జెండాతో పాటు నల్లజెండాలు రెప రెప లాడాయి. మండుటెండలో నమాజులు ఆచరించిన వారు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. మైనారిటి ముస్లిం ఆస్తులకు సంబంధించి ఇబ్బంది కల్గించే వక్ఫ్‌సవరణ బిల్లుపై సర్వత్రా ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. దశల వారిగా ఆందోళనలు చేపడుతున్నారు. ప్రతి మసీదులో 'బిల్లులోని నష్టాలను' పేష్ ఇమాంలు వివరిస్తున్నారు. ఈ బిల్లు ఆచరణకు వస్తే శతాబ్దాల నాటి వక్ఫ్‌ఆస్తులు ప్రభుత్వం పరం కాక తప్పదని వివరిస్తున్నారు. అంతేకాక మన పరిపాలన మన చేతిలో ఉండదని పరాయి పాలనకు పోతుందని వివరిస్తూ మేల్కొనక పోతే నష్టపోతామంటూ చైతన్యవంతుల్ని చేస్తున్నారు. మన వక్ఫ్‌బోర్డులో అన్యమతస్తులకు అవకాశం కల్పించనున్నారని మన ప్రాధాన్యత ఉండదని అధికారుల ఇష్టారాజ్యంగా వ్యవహారించే ప్రమాదం ఉందని విరిస్తున్నారు.

### ప్రతిపక్ష పార్టీల సారధ్యంలో ఆందోళన

నల్లజెండాల రెప రెప..

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంటులో ఆమోదం పొందినప్పటికి ఈ బిల్లుపై మైనారిటి ముస్లింలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బిల్లుకు ముందు ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రయోజనాలంటూ మద్దతు తెలిపారని శుక్రవారం జరిగిన ఆందోళనలో పలువురు వక్తలు వివరించారు. దేశంలోని ఓ వర్గం మైనారిటి వర్గాలను అణచివేయటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా తన అధికార బలంతో ముందుకు సాగుతుందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కొంత దూరం ప్రదర్శన జరిపారు.

వామపక్ష పార్టీ నాయకులు వైకాపాకుచెందిన మాజీ వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మెన్ షేక్ సిరాజ్‌బాషా,శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటి సెల్ వైకాపా నాయకకుడు పఠాన్ ఫరీద్‌ఖాన్,పట్టణ అధ్యక్షులు గోరా,ప్రభుత్వ ఖాజీ మున్నా, సిపిఎం జిల్లానాయకులు ఎన్‌ఎం షరీఫ్,బాలసుబ్రమణ్యం నాయకులు సారధ్యంలో ఆందోళన చేపట్టారు.

# అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### - గ్రీన్‌కో ప్రాజెక్టు పనులను ఆరునెలల్లో పూర్తిచేస్తాం
### - కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ద ఇంధన శాఖమంత్రి ప్రహ్లాద్‌జోషి



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి** అహోబిలలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ద ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి అన్నారు. శుక్రవారం ప్రహ్లాద్‌జోషి అహోబిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా కలెక్టరు రాజకుమారి, ఎస్పి అదిరాజ్‌రాణాసింగ్, గ్రీన్‌కో సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో విశేషపూజలను చేయించారు. స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ సందర భంగా కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ద ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ అహోబిల లక్ష్మీనరసింహస్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహోబిలంలో స్వామి వారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహోబిల ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు వద్ద గల సోలార్ ప్లాంటులో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రీన్‌కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిచేసి రానున్న ఆరునెలల్లో జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో సాగుతున్న పనులను పరిశీలించామని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో సోలర్‌ప్లాంట్‌లో 1700 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ జిల్లా ఎస్పి అధిరాజ్‌రాణాసింగ్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సిబ్బందితో గట్టి పోలీసుబందోబస్తు ఏరా ్పటుచేశారు.

## రాప్తాడు నియోజకవర్గ సమస్యలపై మంత్రులకు వినతి

### మడకశిరలో మంత్రులు గొట్టిపాటి, అనగాని, సవితలను కలిసిన సునీత

**అనంతపురం, ఏప్రిల్ 18, (ప్రభాత వార్త బ్యూరో)** రాప్తాడు నియోజకవర్గంలో పలు సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రహదారులు భవనముల శాఖ విశ్రాంతి భవనంలో శుక్రవారం జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను ఎమ్మెల్యే సునీత కలిశారు. నియోజకవర్గంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు, విధ్యుత్ సిబ్బంది నియామకం వంటి అంశాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విజ్ఞప్తి చేశారు. మండలాల్లోని పలు గ్రామాల్లో 10 హెచ్.వి లైన్ నుంచి 25హెచ్.వి కి మార్చడంతో పాటు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో బీడుగా ఉన్న సుమారు 4 వేల ఎకరాల్లో.. సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిబ్బంది ఖాళీలు, సచివాలయం జెఎల్ఎం గ్రేడ్2 ఖాళీలను భర్తీ చేయడానికి 40 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి నియోజకవర్గంలో ఇంటి పట్టాలు, అందుకు అవసరమైన స్థల సేకరణ గురించి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రాచానపల్లి సర్వే నెం.341 నందు, ఒక ఎకరం భూమి విలువ 22 లక్షల ప్రకారం నిర్ణయించి.. 8మంది రైతుల నుండి 20ఎకరాలు భూ సేకరణ చేసి ఆ 8మంది రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం ఆ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్, వంట గదులు లేకపోవడం వంటి వాటిపై వినతి పత్రం అందజేశారు.


ఎమ్మెల్యే పరిటాల సునీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజు దంపతులు

రామగిరి మండల కేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనం నిర్మించడంతో పాటు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు మంజూరు చేశారని.. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చేసిన విజ్ఞప్తుల మీద ముగ్గురు మంత్రులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## రూ.4965 కోట్ల అంచనా తో వివిధ దశల్లో కొనసాగుతున్న 55 ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుల పనులు

### సమీక్షించిన చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్

**విజయవాడ ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దాదాపు రూ.1095 కోట్ల వ్యయంతో చేపట్టిన 7(400కెవి), 11(220కెవి) ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల పనులను విజయవంతంగా పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ విశాఖపట్నం, కడప జోన్లలో ఏపీ ట్రాన్స్కో ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించేందుకు ఏపీ ట్రాన్స్కో జెఎండీ కీర్తి చేకూరి, డూరెక్టర్ గ్రిడ్ ఏ కె వీ భాస్కర్ సీఈ, ఎస్ఈలతో కె.విజయానంద్ శుక్రవారం నాడు వర్చువల్‌గాసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కే విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థను బలోపేతం చేయడంలో ఏ పీ ట్రాన్స్కో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. మొత్తం రూ.1095 కోట్ల విలువైన 7(400కెవి), 11(220కెవి) ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను తీర్చడంలో , విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచడంలో ఈ విద్యుత్ ట్రాన్మిషన్ ప్రాజెక్టులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.4965 కోట్ల విలువైన 55 ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని ఇవి 400కెవి నుంచి 132కెవి వోల్టేజ్ స్థాయిల మధ్య విస్తరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ పనులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాజెక్టులు రాష్ట్ర గిడ్ రిలీయబిలిటీను, ఆపరేషన్‌ను సామర్థ్యాన్ని మెరుగుపరచే వ్యూహాత్మక విస్తరణగా పేర్కొన్నారు.

## ఎయిమ్స్‌కు 535 పోస్టులు మంజూరు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎయిమ్స్ హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ "ఎక్స్" వైదికగా వెల్లడించారు,మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి సామర్థ్యానికి అనుగుణంగా 534 ఉద్యోగాలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరుతూ ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతి పత్రం అందించినట్లు వివరించారు. 960 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఎయిమ్స్‌కు శాశ్వత ఉద్యోగులులేక అనేక ఇబ్బందులు వస్తున్నాయని కేంద్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రులకు విన్నవించగా వారు సానకూలంగా స్పందించారు. కొత్తగా మంజూరైన పోస్టుల్లో అసోసియేట్ ప్రొఫెసర్‌లు 10, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు 40, సీనియర్ రెసిడెన్స్‌లు 100, జూనియర్ రెసిడెన్స్ 100, డిప్యూటీ నర్సింగ్ సూపరిండెంట్‌లు 3, అసిస్టెంట్ నర్సింగ్ సూపరిండెంట్ 10, నర్సింగ్ ఆఫీసర్స్ – 100 పోస్టులు మంజూరు అయ్యాయని పెమ్మసాని ఒక ప్రకటనలో వివరించారు.

## 28న ఎపిపిఎస్సీ పరీక్ష , వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** అసిస్టెంట్ డైరెక్టర్ (టౌన్ ప్లానింగ్) పరీక్షను ఈ నెల 28, 29వ తేదీల్లో, అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పరీక్షలను ఈ నెల 28వ తేదీన ఏపీపీఎస్సీ నిర్వహించనుంది. వీటికి సంబంధించిన హాల్‌టికెట్లను శుక్రవారం అందుబాటులో ఉంచుతామని తెలిపింది. లైబ్రేరియన్ ఇన్ మెడికల్ హెల్త్ సబార్డినేట్, దివ్యాంగ సంక్షేమశాఖలోని అసిస్టెంట్ డైరెక్టర్ పరీక్షల హాల్‌టికెట్లను ఆన్ లైన్‌లో గురువారం నుంచే అందుబాటులో ఉంచింది. హాల్ టికెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

## గొర్రెలను కడిగేందుకై చెరువుకు వెళ్లి ..

### నీట మునిగిన అవ్వ, మనవడు మృతి ! బిజిగానిపల్లిలో విషాదం !!

**కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** గొ ర్రెలను మేపుకుని సమీపంలో ఉన్న చెరువులో గొర్రెలు కడిగేందుకు వెళ్లిన ఓ అవ్వ, మనవడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం బిజిగానిపల్లిలో ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గుడుపల్లె ఎస్సై శ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలిలా.. బిజిగానిపల్లి గ్రామానికి చెందిన మునెమ్మ (62) అనే వృద్ధురాలు తన మనవడు అయిన జయప్రదీప్ (13)ను గొర్రెలు మేపేందుకు వెళ్లింది. గొర్రెలు మేపిన అనంతరం వాటిని కడిగేందుకని సమీపంలో ఉన్న నాగారబండ చెరువు వద్దకు చేరుకున్నారు. గొర్రెలను కడుగుతుండగా లోతు గుర్తించని మునెమ్మ, జయప్రదీప్‌లు నీట మునిగిపోయారు. అయితే గొర్రెలు ఇంటి వద్దకు చేరుకోగా మునెమ్మ, జయప్రదీప్‌లు రాకపోవడంతో కుటుంబీకులు కంగారుతో చుట్టుపక్కల గాలించారు. నాగారబండ చెరువు వద్ద వారి చెప్పులు ఉండడంతో నీట మునిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. మునెమ్మ, జయప్రదీప్‌లను చెరువునుంచి బయటకు తీయగా అప్పటికే వారు మృతి చెంది ఉన్నారనా న్నరు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి కుటుంబీకులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మునెమ్మ, జయప్రదీప్‌లు అనుకోని సంఘటనతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తిరుమల సమాచారం

## వేదపాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరచండి

### - సిసి కెమెరాలు తప్పనిసరి
### - రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన క్షేత్రంలో ధర్మగిరిలోని వేదపాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, సిసికెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశించింది. వేదపాఠశాలలో ఆహారం, పరిశుభ్రత, రక్షణ విషయంలో నిరంతరం పర్యవేక్షణ ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరుమలలోని ధర్మగిరి ఎస్వీవేదవిజ్ఞాన పీఠంను శుక్రవారం ఉదయం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి, త్రిపర్ణ, బత్తుల పద్మావతి,జంగం రాజేంద్రప్రసాద్ సందర్శించారు. వేదపాటశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు. అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌గా ఆత్మీయంగా మాట్లాడారరు. వేదాధ్యయన, దివ్యప్రబంధన, ఆగమాధ్యాయన, పురోహిత్య అధ్యయన కోర్సుల విధివిధానాలు తెలుసుకున్నారు. 18విభాగాల వరకు అధ్యాపకుల నాణ్యమైన విద్యాబోధన, విద్యార్థులపై ఒత్తిడి చేయొద్దని సూచించారు. ఇక్కడ సమస్యలను తెలుసుకున్నామని, టిటిడి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి నివేదిక రూపంలో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## శ్రీవారి సేవలో 16వ ఫైనాన్స్ కమిషన్



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి::** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని 16వ ఆర్థిక సంఘం కమిషన్ శుక్రవారం ఉదయం దర్శించుకుంది. కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అరవింద్ పనాగ్రియా, రాష్ట్రఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శి రిత్విక్‌పాండే, సంయుక్తకార్యదర్శి కెకె మిశ్ర, సభ్యులు అజయ్‌నారాయణజా, డాక్టర్ మనోజ్‌పాండ, డాక్టర్ సౌమ్యకంటిఘోష్ తదితరులు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న సినీనటి ప్రీతిజింతా



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం సినీనటి ప్రీతిజింతా, దివంగత ఎన్టీఆర్ చిన్నకుమారుడు జైశంకర్‌కృష్ణ, పార్లమెంటరీ ఇండస్ట్రీ కమిటీ కమిషన్ తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సేవాభావంతో విధులు నిర్వహించండి

### - రద్దీ పెరిగితే మినీకల్యాణకట్టలకు భక్తులు
### - తనిఖీల్లో ఛైర్మన్ నాయుడు



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సుదూరప్రాంతాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులు, మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో క్షురకులు సేవాభావంతో విధులు నిర్వహించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. క్షురకులు భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహారించాలన్నారు. పెద్ద కల్యాణకట్టలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే మినీ కల్యాణకట్టలకు భక్తులను పంపాలన్నారు. వేసవికాలలంలో రద్దీ ఎక్కువ సమయాల్లో క్షురకులు సంయమనంతో భక్తులకు సేవలందించాలన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో కల్యాణకట్టలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సభ్యులు శాంతారామ్, నరేష్‌కుమార్‌తో కలసి ఆయన తనిఖీలు చేశారు. భక్తులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సేవలపట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## నాణ్యతా ప్రమాణాల్లో పద్మావతి విశ్వవిద్యాలయం ఆదర్శం

### - ఐఎస్ఒ సర్టిఫికెట్ ప్రదానంలో ఆలపాటి శివయ్య



**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోనే తొలిమహిళ విశ్వవిద్యాలయం తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం విద్యాబోధన, సౌకర్యాలు కల్పన నాణ్యతాప్రమాణాల్లో ఆదర్శమని ఆడిటింగ్ బృందం అభినందించింది. అన్ని విభాగాల్లోనూ మెరుగైన సౌకర్యాలు, విద్యాప్రమాణాలు పాటిస్తున్నందున ఐఎస్ఒ 21001-2018 ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఐఎస్ఒ 50001-2018, ఐఎస్ఒ 14001-205 అవార్డులు లభించాయి. 16,17తేదీల్లో జరిగిన ఆడిట్‌లో విశ్వవిద్యాలయంలో అన్ని అకడమిక్, పరిపాలన శాఖలు నాణ్యతా ప్రమాణాలను అత్యుత్తమంగా పాటిస్తున్నాయని బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ,రిజిస్ట్రార్ ఆచార్య రజినీ ,ఐక్యూఎసి డైరెక్టర్ ఆచార్య త్రిపురసుందరిలకు ఐఎస్ఒ సర్టిఫికెట్‌లను అధికారికంగా అందజేశారు.

## తిరుమలలో కారు దగ్ధం - షార్టుసర్క్యూట్‌తో ప్రమాదం


**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చిన ఒంగోలు భక్తుల కారు శుక్రవారం వేకువజామున తిరుమలలోని కౌస్తుభం పార్కింగ్‌లో అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. కారులోంచి భక్తులు క్రిందకు దిగి వెళ్ళిన తరువాత ఈ సంఘటన జరగడంతో ప్రాణనష్టం సంభవించలేదు. ఒంగోలుకు చెందిన నరేంద్రకుమార్ ఐదుమంది కుటుంబసభ్యులతో శుక్రవారం వేకువజామున తిరుమలకు వచ్చారు. కారులోంచి అందరూ దిగి గదికోసం సిఆర్ఒ కార్యాలయం వద్దకు వెళ్ళారు. అదే సమయంలో కారులో ఇంజిన్‌లో వైర్లు సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. కొద్దిసమయంలోనే మంటలు పెద్దవై కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అర్పివేశారు. అప్పటికే కారులో ఉన్న భక్తుల వస్తువులు, దుస్తులు, నగదు కాలిపోయాయి. ఈ ప్రమాదంతో అక్కడ భక్తులు పరుగులుతీశారు. సమీపంలోనే ఆపివున్న వాహనాలను పక్కకు తీశారు.

19-4Pg5exHMNWJQERKT.qxd:19-4Pg5exHMNWJQERKT.qxd 1/1/02 7:35 AM Page 1



## ఉక్రెయిన్ యుద్ధం ముగించకుంటే..

# మా దారి మేం నిర్ణయించుకుంటాం



### యుఎస్ విదేశాంగ మంత్రి రూబియో

**ప్యారిస్, ఏప్రిల్ 18:** రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి ముగింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా ఇక ఎంతోకాలం వేచిచూడలేదని, తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగమంత్రి మార్కో రూబియో చెప్పారు. యూరోపియన్, ఉక్రెయిన్ నేతలతో సమావేశం తర్వాత ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యున్నత స్థాయిలో యుద్ధానికి ముగింపు పలికేందుకు వారాలు, నెలల తరబడి ప్రయ త్నాలు చేస్తున్నారని, ఇక యుద్ధానికి ముగింపు సాధ్యమా, కాదా అనేది మేము తెల్చుకో వాల్సి న సమయం వచ్చిందని చెప్పారు. 'యుద్ధానికి ముగింపు పలికే విషయంలో మా అధ్యక్షుడు చాలా గట్టిగా ప్రయత్నిస్తున్నారు. చాలా శక్తియుక్తులు ఉపయోగిస్తున్నారు. సంధి కుదిర్చేందుకు ట్రంప్ ఆసక్తిగా ఉన్నా ఆయనకు ప్రపంచంలో ఇతర ప్రాధాన్యతలు కూడా ఉన్నాయి. ప్రస్తుత సంధి ప్రయత్నాల్లో పురోగతి కనిపించకుంటే ఆయన దీనిని వదిలేసి ముం దడుగు వేస్తారు. ఇక నెలలు, వారాల పాటు ప్రయత్నించడం ఉండదు' అని రూబియో చెప్పారు. ఉక్రెయిన్ శాంతి ఒప్పందం త్వరలోనే సాకారం కావచ్చని ట్రంప్ గురువారం కీలకవ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందం కూడా చేసుకోనున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ యుద్ధం ముగించకుంటే చర్చల ప్రయత్నాలు అమెరికా ఆపేసి తన దారి తాను చూసుకుంటుందని రూబియో కీలక వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# రష్యాకు ఆయుధాలు.. జెలెన్‌స్కీ ఆరోపణలు అవాస్తవం

### శాంతి నెలకొనాలని ఆకాంక్ష : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

**బీజింగ్, ఏప్రిల్ 18:** రష్యాకు చైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రి సమకూరుస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలు చేశారు. వీటిని చైనా తోసిపుచ్చింది. యుద్ధం ముగియాలని తాము బలంగా కోరుకుంటున్నామని, త్వరగా శాంతి నెలకొనలాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఉక్రెయిన్‌పై గత మూడేళ్లుగా యుద్ధం జరుగుతున్న వేళ రష్యాతో చైనా ఆర్థికంగా బలమైన సంబంధాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చైనా తీవ్ర ఆరోపణలు చేశారు. మాస్కోకు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని



చైనా సమకూరుస్తోందని నేరుగా ఆరోపించారు. అదే సమయంలో రష్యా భూభాగంలో ఆయుధాలు కూడా తయారుచేస్తోందన్నారు. ఇలా బీజింగ్‌పై జెలెన్‌స్కీ బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. దీనిపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పందిస్తూ ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చైనా వైఖరి స్పష్టంగా ఉందన్నారు. నిరాధార, రాజకీయ ఉద్దేశాలను వ్యతిరేకిస్తున్నామని, రష్యా దిగుమతి చేసుకుంటున్న ఆయుధాల్లో ఎక్కువగా అమెరికా, పాశ్చాత్యదేశాలవేనని ఉక్రెయిన్ బహిరంగంగా చెప్పిందన్నారు. తాము ఎవరికీ మారణాయుధాలను సరఫరా చేయలేదన్నారు. యుద్ధం ముగియాలని కోరుకుంటున్నామని, కాల్పుల విరమణను ప్రోత్సహించడంతోపాటు శాంతి చర్చలకు సహకారం అందించేందుకు చైనా కట్టుబడి ఉందన్నారు.

# ప్రధాని మోడీ ఆరోపణలు అసమంజసం

### తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్

**చెన్నై, ఏప్రిల్ 18:** ఎంత ఇచ్చినా కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం తమిళనాడు ప్రభుత్వం కన్నీళ్లు కారుస్తోందని ఇటీవల ప్రధాని మోడీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం కౌంటర్ ఇచ్చారు. గుజరాత్ సిఎంగా మోడీ ఉన్న సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ఎలా నిధులు అడిగారో గుర్తు చేశారు. ఎంత ఇచ్చినా ఇక్కడ ఉన్నవాళ్లు ఏడుస్తున్నట్లు మోడీ ఆరోపించారని, ఎంత ఇచ్చినా మనం ఏడుస్తున్నామని మోడీ ఆరోపించడం సరికాదు అని స్టాలిన్ పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య తగ్గదని



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హామీ ఇవ్వాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. నీట్ నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయాలని, తమిళనాడులో హిందీ భాష అమలు చేయరాదు అని సిఎం స్టాలిన్ కేంద్రమంత్రి అమిత్‌షాను కోరారు.

నిధుల అంశంపై ఇటీవల రామేశ్వరం వెళ్లిన మోడీ అక్కడ వ్యాఖ్యలు చేశారు. గత దశాబ్ద కాలంలో 2014 కన్నా ముందు కంటే మూడు రెట్లు అధికంగా నిధుల్ని కేంద్రం విడుదల చేసిందని ప్రధాని తెలిపారు. తమిళనాడులో మౌలిక సదుపాయాల్ని పెంచడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇక రైల్వే బడ్జెట్‌లో ఆ రాష్ట్ర కోటాను ఏడు రెట్లు పెంచినట్లు చెప్పారు. ఎంత కేటాయించినా, ఇంకా కావాలన్నట్లు కొందరు ఫిర్యాదు చేస్తున్నారని మోడీ ఆరోపించారు.



## టెస్లా అధినేత మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మోడీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఏ యేడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది' అని మోడీ రాసుకొచ్చారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్‌లోని అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక, షోరూమ్ ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

మరోవైపు, మన దేశంలో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిట్టల్‌కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్‌లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధులు బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల సమావేశమయ్యారు. స్టార్‌లింక్‌కు ప్రస్తుతమున్న భాగస్వామ్యాలు, భారత్‌లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు జరిపారు.

## స్కైరూట్ సంస్థచే రామన్-2 ఇంజన్ హాట్ ఫైర్ టెస్ట్ సక్సెస్



**శ్రీహరికోట (తడ),ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** స్కైరూట్ సంస్థ వారు మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. గతంలో విక్రమ్ పేరుతో ఒక రాకెట్‌ను ఈసంస్థ రూపొందించి శ్రీహరికోట నుంచి ప్రయోగించిఉన్నారు. ఈ రాకెట్ సామర్థ్యాన్ని మరింత పెంచడం కోసం కీలక పరీక్షలు ఇప్పటికే స్కైరూట్ చేపట్టింది. తాజాగా రాకెట్‌లో ఉపయోగించే రామన్-2అనే ఇంజన్ యొక్క హాట్ ఫైర్ టెస్ట్‌ను విజ యవంతంగా పూర్తి చేసింది. 200 సెకన్ల వ్యవ ధిలో ఈ పరీక్ష అనుకున్న విధంగా పూర్తయి నట్లు పేర్కొన్నారు. రామన్-2 అనేది 1.5కెఎన్ 3డి ప్రింటెడ్ ప్రెజర్ ఫెడ్ వాక్యూమ్ ఇంజన్. ఇది విక్రమ్-1 రాకెట్‌లో నాలుగవ దశకు ఉపయోగపడుతుంది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో స్కైరూట్ వారి ప్రయోగం అతి త్వరలోనే చేపట్టే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. శ్రీహరికోట నుంచి ఈ స్కైరూట్‌ను ఇస్రో సహకారంతో ప్రయోగిస్తారు.




### మెక్సికోలో విమానం హైజాక్ యత్నం

## ముగ్గురు ప్రయాణికులకు కత్తిపోట్లు.. హైజాకర్ కాల్చివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మెక్సికో దేశంలోని బెలిజి నగరంలో 14 మంది ప్రయాణీకులతో వెళుతున్న ఓ చిన్న విమానాన్ని అమెరికాకు చెందిన మాజీ సై నికుడు హైజాక్‌కు ప్రయత్నించాడు. విమానంలో ప్రయాణం చేస్తున్న సదరు వ్యక్తి వున్నట్లుండి కత్తితో ముగ్గురు తోటి ప్రయాణీకులపై దాడికి దిగి విమానాన్ని దారి మళ్లించాలని డిమాండ్ చేశాడు. అయితే కత్తిపోట్లకు గురైన ప్రయాణీకుల్లో ఒక వ్యక్తి తన వద్ద వున్న లైసెన్స్ రివాల్వర్‌తో హైజాకర్‌ను కాల్చి చంపాడు. మెక్సికోలోని కో రోజల్ నుంచి 14 మంది ప్రయా ణీకులు, ఇద్దరు సిబ్బందితో కూడిన విమానం గురువారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం ఎనిమిదిన్నర గంటల సమ యంలో శాన్ పెడ్రో అనే పర్యాటక ప్రాంతానికి వెళుతుండగా ఇందులోనే ప్రయాణిస్తున్న అమెరికాకు చెందిన అకిన్యెల టేలర్ (45) అనే మాజీ సైనికుడు వున్నట్లుండి కే కలు వేస్తూ తన వద్ద వున్న కత్తితో ప్రయాణీకులపై దాడికి దిగాడు. అనంతరం విమానాన్ని అమెరికాకు మళ్లించాలని కేకలు వేశాడు. అయితే ఇతని దాడిలో కత్తిపోట్లకు గురైన ముగ్గురు ప్రయాణీకుల్లో ఒకతను తన వద్ద వున్న రివాల్వర్‌తో టేలర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో టేలర్ తీవ్రంగా గాయపడి కిందపడిపోగా ఇతర ప్ర యా ణీకులు అతన్ని కట్టివేసి వెంటనే దీనిపై పోలీసులకు, విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బెలిజి నగరంలో అత్య వసర పరిస్థితిని ప్రకటించారు.

అనంతరం విమానాన్ని పైలట్ సురక్షితంగా బెలిజిలో దించాడు. కాగా ఈ ఘటనలో గాయపడ్డ హైజాకర్ ఆసుపత్రిలో చనిపోగా ఇతని దాడిలో కత్తిపోట్లకు గురైన ముగ్గురిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి. వీరిని ఆసుపత్రిలో చేర్పించారు. కాగా హైజాకర్ విమానాన్ని ఎందుకు హైజాక్ చేయాలనుకున్నాడనే దానిపై బెలిజి నగర పోలీసులు విచారణ చేబట్టారు. దీనిపై అమెరికా ప్రభుత్వానికి వారు సమాచారం అందించారు.

# సీతారామ లిఫ్ట్‌లో లోపాలు ఎన్నెన్నో

## సర్కార్ తొందరపాటే అనర్థాన్ని తెచ్చిపెట్టిందా?

## హెచ్‌డిఎ నివేదికే నిండా ముంచింది !

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్ఠాత్మక 'సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్' నిర్మాణాల విషయంలో నాటి ప్రభుత్వ పెద్దలు.. ఇందులోని ఇంజనీర్లకు ఊపిరి సలపకుండా చేయడం వల్లనే అనర్థం వచ్చిపడుతున్నదనే ఆందోళనకర అంశం బయటపడుతున్నది. 4 ప్యాకేజ్ లోని డ్రెయిన్ క్రాస్ పిల్లరొకటి నిట్టనిలువునా కుప్ప కూలిన నేపథ్యంలో అనేకమంది నిపుణులు దీనిమీదే మధనపడుతున్నట్లు తెలుస్తున్నది. పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఓ సీనియర్ ప్రభాతవార్త వద్ద మనసువిప్పి మాట్లాడారు. ఓపక్క అప్పటి ముఖ్యమంత్రి- మంత్రులు-ప్రతే ్యకాధికారి స్మితాసబర్వాల్-కలెక్టర్లు ఇలా ప్రతీ కీలక విభాగం.,ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న చాలామంది ఇంజనీర్లను పరుగులు పెట్టించినట్లు వెల్లడవుతున్నది. తొందరగా పూర్తయిపోవాలని, ఆగమేఘాలమీద అన్ని పనులూ నిముషాల వ్యవధిలో చేతికందాలని, తీవ్ర వత్తిడి తెచ్చి ఎక్కడా నిద్ర పోనివ్వలేదట. దీనికితోడు అడుగడుగునా రివ్యూ మీటింగ్‌లంటూ ప్రాణం తోడేయడంతో నాణ్యతపై తీవ్ర ప్రబావం పడిందంటూ కొందరు లోలోపల మధన పడిపోతున్నారని సమా చారం. ఇంతపెద్ద స్ట్రక్చర్ పదికాలాల పాటు ప్రజలకు సేవలందించాల్సి న మెగా ప్రాజెక్ట్ పూర్తికావాలంటే., ఈనాడు ఎంత అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నా, ఓ క్రమపద్ధతిలో ఓ నిర్ణీత కాలవ్యవధిలో నిర్మాణాలు జరగాలనే మాట చెప్పడానికి మనం ఇంజ నీర్లం కానక్కరలేదు. నిరక్షరాస్యుల్ని అడిగినా వాళ్ళూ ఇదే అంటారు. గరిష్ఠంగా రూ.13వేల కోట్ల పైచిలుకు ప్రజాధనంతో నిలబెట్టాల్సి న మహా కట్టడాన్ని ఇంత అనాలోచితంగా ఎలా ముందుకు తీసుకు వెళ్లారో, నిజంగా చెప్పుకోవడానికే సిగ్గనిపిస్తున్నది. పాసెజ్ పిల్లర్ ఛిద్రమైన క్రమంలో ఇలాటి లోతైన విషయాలెన్నో బయటికి వస్తున్నాయి. ప్రభుత్వం కంగారు పెట్టే యడం తో మరో గత్యంతరం లేక ఇంజనీర్లే ఈవిధమైన దగాకోర్ కట్టడాలు పూర్తిచేసి సమాజాన్ని నిలువునా ముంచారా అనే ప్రశ్నలు ఉత్పన్నమౌ తున్నాయి. మన సాంకేతిక పరిజ్ఞానం చంద్ర మండలంపై కాలుపెట్టే దాకా చేరినా, ఈ లిఫ్ట్‌లో చోటుచేసుకున్నపనికిమాలిన నిర్ణయాలు తలవం చు కునేలాచేస్తున్నాయి. దీనిపై లోతుగా విశ్లేషిద్దాం.

**'ఎస్‌బిసి' పరీక్షకు ముందే కాంక్రీట్ పనులు చేపట్టారా ?**

ఏదేని కాంక్రీట్ స్ట్రక్చర్ పిల్లర్ పునాదులు వేసేప్పుడు 'సాయల్ బేరింగ్ కెపాసిటి (ఎస్‌బిసి)' పరీక్ష చేయాల్సి ఉంటుంది. నదులు-కాలువల మీద నిర్మాణాలప్పుడు మరింత జాగ్రత్త అవసరం. అలాంటిది మట్టి పరీక్ష చేయకుండానే పిల్లర్లు నిలబెట్టేశారనే ధృవపడని రహస్యం ఒకటి బయటపడింది. కన్‌స్ట్రక్షన్ పూర్తయాక వరంగల్ ఎన్‌ఐటి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి) నిపుణులు వీటిని పరిశీలించిన సదర్భంలో విషయం తెలిసిందనేది ఓ వార్త. ఇక్కడే ఇంజనీర్ల పొరబాట్లు సమర్థించుకోడానిక్కూడా వీల్లేకుండా ఉన్నాయి. ఎందు కంటే పిల్లర్ కిందిభాగంలోని మట్టి నమూనా టెస్ట్‌లో 'హెచ్‌డిఆర్' అంటే 'హార్డ్ డిసిన్టిగ్రేటెడ్ రాక్' అనే ఫలితాన్ని కనిపెట్టారని అంటున్నారు. 'డిసిన్టిగ్రేటెడ్' అంటే 'విఛ్చిన్నకర లక్షణం' అని అర్థం. మరింత విడమరచి చెప్పాలంటే ఈ నిర్మాణాల కిందున్న నేలలో పైకి రాయిమాదిరి కనిపించే భౌతిక స్వరూపం చూడ్డానికి గట్టిగా-పటిష్ఠంగా ఉన్నా.,చివరికి దీని అసలు స్వరూపం మాత్రం విఛ్చిన్నమయ్యేదని ఇంజనీర్లకు తెలిసిపోయింది. ఇక్కడే వీళ్ళు ఇరుక్కుపోయారు. ఎలా అంటే ప్రస్తుత కూలిన ప్రదేశంలో పిల్లర్ల నిర్మాణం జరిగినప్పుడు "హెచ్‌డిఆర్" పరీక్షని ముందుగా చేసి ఉండాలి. ఇలా చేసి ఉంటే ఇక్కడి భూమిలో కనిపించేవి రాళ్ళల్లా ఉన్నా అవి మోసం చేస్తున్నాయని గ్రహించి.,తదనుగుణమైన మరో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చి పబడ్బందీగా నిర్మాణాలు చేపట్టి ఉండేవాళ్ళు. కాబట్టి నిర్మాణానికి ముందు సాయల్‌బేరింగ్ కెపాసిటీని అంచనా వేయలేదని (మట్టి సామర్థ్యం) ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

**పిల్లరే కాదు..శ్లాబూ బీటలు వారింది**

రామవరం-కమలాపురం పంప్‌హౌస్‌ల మధ్యన కూలింది కేవలం డ్రెయిన్ క్రాస్ స్ట్రక్చర్ పిల్లరే కాదు. దాని పైభాగపు శ్లాబు కూడా కదిలింది. పైకెక్కి చూస్తే ఎవరికైనా ఇది కనపడుతుంది. కింద బలమైన ఊతం లేనప్పుడు పైనుండే నిర్మాణం ఎలాగూ బలహీన పడుతుంది. ఇంజనీర్లు ఎంత సమర్థించుకున్నా ఇది సర్వసాధారణం. పిల్లర్‌లేకున్నా పైపోర్షన్‌కి ఇబ్బంది లేదని వీళ్ళు చెప్పగలరా ? ఒకవేళ ఆ మాటఅంటే కనుక అసలు కిందిభాగంలో పిల్లర్ నిర్మాణమే అవసరం లేదు కదా. నిర్మించారంటే అర్థమేంటీ..పై భాగానికి ఇది సపోర్ట్‌గా ఉండాలనే కదా. అంతే కాదు.,ఈ సంఘటనలో ఈ ఇంజనీర్లు చెబుతున్న విషయాలు చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నాయి.

**సైడ్‌లెయింగ్ సర్వనాశనమైంది**

పాసేజ్ పిల్లర్ నిర్మాణంలో ఇంజినీర్లు ఎంత అక్రమానికి పాల్పడ్డారో అక్షర రూపంలో చెబితే అర్థం కాదు. అక్కడికి వెళ్ళి చూస్తే తుగ్లక్ నిర్ణయాలనిపించక మానదు. ఇప్పుడేదైతే కూలిందో ఈ పిల్లర్‌ని "కెనాల్ సైడ్ లెయింగ్" లో కలిపి నిలబెట్టేశారు. కాలువ మధ్యలో ఎలాగూ రెండు పిల్లర్లు బలంగా ఉన్నాయి కదా మళ్ళీ దీనికి కూడా పునాది ఎందుకనుకున్నారో ఏమోగానీ.,నిజంగా తుగ్లక్ పరిజ్ఞానాన్నే వాడారు. లెయింగ్‌లో కలిసి పిల్లర్ నిరి ్మంచేశారు. కనీసం పునాది తీసినట్లుగా అక్కడ ఆనవాళ్ళు లేవు. పైగా ఓ ఇంజనీర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ 4 వప్యాకేజ్ చాలా ప్రమాదకరమైందని, చూడ్డానికి నల్లరాళ్ళల్లా అనిపిస్తాయి గానీ.,తీరా బలమైన రాళ్ళని భ్రమపడి ఆమేరకు కాంక్రీట్ పనులు చేస్తే ఇలానే కుప్పకూలుతాయని చాలా హాస్యాస్పదంగా వ్యాఖ్యానించారు. కంటికి రాళ్ళల్లా కనిపిస్తే అవి రాళ్ళో మట్టో కూడా పరీక్ష చేయకుండానే వీళ్ళు కాంక్రిట్ వర్కు చేసేస్తారా ? మరి అలానే చేస్తున్నారిక్కడ. లెయింగ్‌లో కలిపి ఏదో తూతూమంత్రంగా పిల్లర్ వేయడం వల్ల, పిల్లర్‌తో పాట అటు ఇటూ దీనికి ఆనుకుని ఉన్న లెయింగ్ భాగమంతా ఛిద్రమైంది. ఆ పెచ్చుల్ని పరిశీలించేందుకు సందర్శకులను పంపాలి. ఎంత మందంతో ఉన్నాయో.,ఆ ధ్వంసమైన సిమెంట్ ముక్కల్లో ఎంత నాణ్యత ఉన్నదో తేలిపోతుంది.



## ప్రియుడి కోసం భర్త హత్య

### వీడియో కాల్‌లో దృశ్యాలు చూపిన మహిళ

### మధ్యప్రదేశ్‌లో దారుణం.. నిందితుల అరెస్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్‌లో దారుణం వెలుగు చూసింది. ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తను మరో ఇద్దరి సహకారంతో హత్య చేసిన భార్య ఉదంతం ఇది. భర్తను హత్య చేశాక ఈ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో వీడియో కాల్ ద్వారా ప్రియుడికి చూపింది. ఈ దారుణానికి పాల్పడ్డ మహిళతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. మధ్యప్రదేశ్‌లోని షాహ్‌పూర్ లోని ఇండోర్ ఇచ్ఛాపూర్ జాతీయ రహదారిపై వద్ద గల ఐటిఐ సమీపంలో ఈ నెల 12వ తేదీ రాత్రి రాహుల్ (25) అనే యువకుడి హత్య జరిగింది. రోడ్డు పక్కన తలతో పాటు ఒంటిపై కత్తిపోట్లతో తీవ్రమైన గాయాలు కావడంతో ఇతను చనిపోయాడు.

దీనిపై సమాచారం అ ందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించగా రాహుల్ భార్య ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ప్రియుడి మోజులో భ ర్తను హత్య చేసినట్లు తేలింది. ఈ హత్యలో ఒక మైనర్ బాలుడితో పాటు లలిత్ అనే మరో వ్యక్తి వున్నట్లు తేలింది. పథకం ప్రకారం రాత్రి ఎనిమిది గంటల సమయ ంలో భర్తతో కలిసి బైక్‌పై వచ్చిన సదరు మహిళ ఐటిఐ కాలేజి వద్ద రాగానే స్పీడ్ బ్రేకర్ వుండడంతో బైక్ వేగం తగ్గగానే అంతకు ముందు అక్కడే మాటువేసిన ఇద్దరి చే త దాడి చేయించింది. మొదట వాహనం వేగం తగ్గగానే ఇద్దరు (అందులో ఒకడు మైనర్) రాహుల్‌ను కిందపడవేసి సమీపంలో గల పొదల్లో లాక్కువెళ్లారు.

అనంతరం బీరు బాటిళ్లతో రాహుల్ తలపై కొట్టారు. అనంతరం ఒంటిపై అదే బాటిళ్లతో పాటు కత్తులతో 36 సార్లు పొడిచి హత్య చేశారు. కాగా ఈ దృశ్యాలను రాహుల్ భార్య తన ప్రియుడికి వీడియో కాల్ ద్వారా చూపింది. కాగా ఈ ఘాతుకం అనంతరం హత్యకు పాల్పడ్డ మహిళ తనకు సహకరించిన ఇద్దరితో కలిసి రైలులో ఇటార్సికి అక్క డి నుంచి బస్సు లో ఉజ్జయినికి పారిపోయింది. కాగా దీనిపై లోతుగా విచారించిన పోలీసులు హత్యకు పాల్పడ్డ మహిళతో పాటు ఆమెతో పాటు వున్న ఇద్దరిని అరెస్టు చేశారు. పరారీలో వున్న ప్రియుడి యువరాజ్ కోసం గాలిస్తున్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుంటే బిఆర్ఎస్ నేతలకు కడుపుమంట

### ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుంటే బిఆర్ఎస్ నేతలకు కడుపుమంటగా ఉందని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే నిరుద్యోగులకు సంబంధించి పాత, కొత్త నోటిఫికేషన్లు, వేసి 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగాల కోసం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే యేడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. గతంలో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడుగా పోరాటం చేసి, నోటిఫికేషన్లు వేయాలని పోరాటం చేశామన్నారు. గతంలో గ్రూప్ 1లో జరిగిన అవకతవకలపై న్యాయస్థానం ఆశ్రయిస్తే, భయంతో చేసిన తప్పును బిఆర్ఎస్ ప్రభుత్వం, టిజిపిఎస్‌సి అధికారులు ఒప్పుకున్నారు, పరీక్షలు రద్దు చేశారన్నారు. మొదటి నుంచి గ్రూప్ 1పై బిఆర్ఎస్ నేతలు వరుసగా కేసులు వేస్తూ వస్తుందన్నారు. మొదటి నుంచి నోటిఫికేషన్లు ఆపాలని, ఏదో ప్రయత్నం చేస్తూనే ఉన్నారూ అన్నారు. ఎమ్మెల్సీ కవిత గత పదేళ్లు ఎక్కడ ఉన్నారో తెలియదన్నారు. టిజిపిఎస్‌సి పేపర్లు లీకు అయినప్పుడు, ఇంటర్ పేపర్లు లీకు అయితే, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కవిత కనీసం పరామర్శించిన పాపాన పోలేదు. అప్పుడు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ బిజినెస్‌లో బిజీగా ఉన్నారన్నారు.

బిఆర్ఎస్‌లో కవిత, కెటిఆర్ ఒకరికి ఒకరితో పోటీ పడుతున్నారని, ఆధారాలు ఉంటే కవితను ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్లి మాట్లాడిస్తామన్నారు. తప్పులు జరిగితే ఆధారాలతో నిరూపిస్తే ప్రభుత్వం సరిదిద్దుతుందన్నారు. ఇలాగే మీరు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు రాళ్లతో తరిమికొట్టే పరిస్తితి వస్తుందన్నారు.

## సోనియా గాంధీని విమర్శించే స్థాయి బండి సంజయ్‌కి లేదు

### టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీపై నకిలీ గాంధీ అంటూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తన వాఖ్యలను తక్షణం వెనక్కి తీసుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్టం ఇవ్వడంతోనే బండి కేంద్ర మంత్రి అయ్యాడన్నారు. గాంధీ కుటుంబం ఎప్పుడు పైసలు, అధికారం కోసం ఎప్పుడు ఆశ పడలేదన్నారు. రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ప్రజా ఆదరణను చూసి కుట్ర చేశారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను సీజ్ చేయడం నేరం అన్నారు. చట్టాలను కాల రాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాజకీయ దురుద్దేశంతోనే సోనియా, రాహుల్‌పై ఛార్జీట్ నమోదు చేశారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక 1,68 వేల కోట్లు మాఫీ చేశాడని, సంపన్న వర్గాల కోసం అంబానీకి 48 వేల కోట్లు మాఫీ చేశాడుడన్నారు. బిజెపికి ఇవి చివరి ఎన్నికలుగా మిగిలి పోనున్నాయన్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E-PROCUREMENT SHORT TENDER NOTICE**

Tender invites the following bids which can be downloaded on AP e- Procurement portal as per the scheduled dates stated below.

| S.No | NIT No | Name of the Work |
| --- | --- | --- |
| 1 | 13/PROC/ MAU61-USI0HB(OTH)/123/ 2025-HB/2nd Call, Dated: 18.04.2025 | RFP for "Selection of an Agency for conceptualization, installation, and operation of an Immersive Tech Exhibition (Amaravati Experience Centre) on QCBS tendering basis. |
| 2 | 14/PROC/MAU61-USI0HB(OTH)/121/ 2025-HB/2nd Call, Dt:18.04.2025 | Preparation of 3D model of Amaravati Government Complex (AGC) to display at Hon'ble Prime minister's programme at Amaravati" - Estimate Cost: Rs.88.50 Lakhs. |

The bids can be downloaded on AP e-procurement portal from 19.04.2025 to 22.04.2025 up to 14:00 Hrs. Due date for submission of Bid 22.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 22.04.2025@16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

## విద్యార్థులు భవిష్యత్తు విజయానికి ధృవపత్రాలు ప్రాధాన్యం



మాధవధార, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్తు విజయానికి ధృవపత్రాలు ప్రాధాన్యమని గాయత్రీ విద్యాపరిషత్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రజని అన్నారు.స్థానిక గాజులరేగ పరిధిలో సీతం కళాశాలలో మేనేజ్మెంట్ స్టడీస్ విభా గం ఆధ్వర్యంలో "ధృవపత్రాల ఆధిక్యం, ప్రత్యేకత, పురోగతి, విజయం" అనే అంశంపై విద్యార్థులతో ఇంటరాక్టివ్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా రజని మాట్లాడుతూ నేటి వేగవంతమైన, పోటీతో నిండిన వ్యాపార రంగంలో మేనేజ్మెంట్ విద్యార్థులు విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవడంలో ధృవపత్రాల పాత్ర ఎంత ముఖ్యమన్నారు.నేటి సమాజంలో మారుతున్న కాలంలో కేవలం డిగ్రీలు సరిపోవని, వాస్తవ ప్రపంచంలో పనితీరును చూపగల నైపుణ్యాలకు ధృవపత్రాల రూపంలో గుర్తింపు కావాలని స్పష్టం చేశారు.ధృవపత్రాలు అనేవి సాధారణంగా విద్యార్థులలోని చొరవ, నైపుణ్యము, సవాళ్లను ఎదుర్కొనే సిద్ధతను చాటే సాధనాలు అన్నారు.విద్యార్థులు డిజిటల్ మార్కె టింగ్, ఆర్థిక విశ్లేషణ,ప్రాజెక్టు నిర్వహణ,డేటా విశ్లేషణ వంటి అంశాలను ఎంచుకోవాలన్నారు. సీతం కళా శాల డైరెక్టర్ శశిభూషణరావు మాట్లాడుతూ ఫలితాల ఆధారంగా ముందుకు సాగే ప్రపంచంలో విద్యార్థులు విజయం సాధించాలంటే ధృవపత్రాలు తప్పనిసరన్నారు.ధృవపత్రాలు పరిశ్రమలపై లోతైన అవగాహన కల్పించి, వారి నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. ధృవపత్రాలు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే కాకుండా, విద్యార్థులకు పోటీలో ప్రత్యేక గుర్తింపును కల్పిస్తాయని, రెస్యూమ్ తయారీలో ఉద్యోగ నియా మకాలు, భవిష్యత్తులో పదోన్నతుల సాధనకు ధృవపత్రాలు ఉపయోగపడతాయని సీతం ప్రిన్సిపాల్ రామ మూర్తి అన్నారు. మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి వరూధిని, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయినాడ గ్రామంలో అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న నాలుగు వాహనాలు సీజ్



పద్మనాభం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలో అయినాడ గ్రామంలో ఉన్న చెరువు వద్ద శుక్రవారం అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తున్న నాలుగు వాహనాలను సీజ్ చేసినట్లు పద్మనాభం సి.ఐ.సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. గ్రామస్థులు అందించిన సమాచారం మేరకు ఎస్.ఐ.జామి సురేష,పోలీసులు చెరువు వద్దకు వెళ్లి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న ఒక జెసిబి, రెండు ట్రాక్టరులను, ఒకలారీను పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన అన్నారు. ఈ వాహనాలను తహాశీల్దారు కార్యాలయానికి అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కు



భీమిలి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటఊరట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో జరిగిన బాణాసంచా పేలుడులో మరణించిన భీమిలి మండలం రేఖవానిపాలెంకు చెందిన మేడిసి హేమంత్ కుటుంబాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును వారికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హేమంత్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గాదు వెంకటప్పడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, వై.అనీల్ ప్రసాద్, జనసేన నాయకులు శాఖారి శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**కోటి 33 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం - ఓపెన్ జిమ్, సీసీ రోడ్లు, కాలువలు, కల్వర్టర్ల నిర్మాణం -ఎమ్మెల్యే, చొరవతో దక్షిణ నియోజకవర్గంలో నిరంతరం అభివృద్ధి పనులు -ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూటమితో సాధ్యం -స్థానిక కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి వార్డ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

33వ వార్డులో 1కోటి 33లక్షల అంచనా వ్యయంతో కూడిన అభివృద్ధి కార్యక్రమాల (ఓపెన్ జిమ్, సీసీ రోడ్లు, సీసీ కాలువలు, కల్వర్టు) శంకుస్థాపన కోరకు దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి జికె చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు ఆకుల రాజు, జీవీఎంసీ ఇంజినీర్ డీఈ వేంకటేశ్వర రావు, ఈఈ నర్సింగ్, టూ టౌన్ ఎస్ఐ సింహాచలం, వార్డ్ నాయకులు, వీర మహిళలు, బూత్ ప్రెసిడెంట్లు, స్థానికులు, అర్పిలు పాల్గొన్నారు.



## ప్రత్యేక హెూదా కోసం కూటమి ప్రభుత్వం గట్టిగా కృషి చెయ్యాలి!

### పీసీసీ ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు



మాధవధార, ఏప్రిల్18,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ముగిసిన అద్యాయ మని 16వ ఆర్ధిక సంఘం చైర్మన్ చెప్పడం విచారకర మని పిసిసి ప్రధాన కార్యదర్శి, ఓబిసి డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ మూల వెంకట్రావు ఆవేదన వెలిబుచ్చారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇస్తామని స్వయంగా ప్రదానమంత్రి వాగ్దానం చేశారని, దీనికోసం రాష్ట్ర ప్రజలు గత పది సంవత్సరాలుగా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశలను వమ్ము చేయిదని నమ్ము తున్నట్లు పేర్కొన్నారు. 14వ ఆర్థిక సంఘం చైర్మన్ ఇది తమ పరిధిలోకి రాదని చెప్పగా, 16వ కమిషన్ చైర్మన్ ముగిసిన అద్యాయం అని చెప్పడం విచారకరమన్నారు. ప్రణాళికా సంఘం దద్దయినంత మాత్రాన ప్రభుత్వ విధానం మారదని, ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశము, నీతి అయోగతో నిమిత్తం లేకుండా 16వ ఆర్థిక సంఘం, రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులను పరిగణలోనికి తీసుకుని ప్రత్యేక హెూదా కోసం సిఫారసు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టు బడులకోసం విదేశీ కంపెనీల చుట్టూ తిరిగి నిరాశ పడే కన్నా, వీరు పెట్టే అలవిమాలిన నిబంధనలకు లొంగి మనవనరులు అప్పనంగా అప్పగించడం మాని ప్రత్యేక హెూదా కోసం గట్టిగా ప్రయత్నిస్తే పెట్టుబడులు వాటంతట అవే వస్తాయని మూల వెంకటరావు స్పష్టం చేశారు. హెూదాతో లభించే అవకాశాలను బట్టి పెట్టుబడిదారులు మనచుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. అందువలన రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక హెూదా ప్రాముఖ్యతను గుర్తించాలని, గత పది సంవత్సరాల అనుభవం దీన్ని రుజువు చేసిందని వెల్లడించారు. ప్రత్యేక హెూదా లేని రాష్ట్రానికి నిధులు పరిశ్రమలు పెద్దగా రాకపోవడంతో అప్పులతో కాలాన్ని వెళ్లదీయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, దీనివలన రాష్ట్రం అన్ని విధాల వెనుకబడి పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో సంపన్నులు ఎవరూ కూడా పెట్టుబడి పెట్టడానికి సిద్ధ పడడంలేదని, ఇతర దేశాలకు, రాష్ట్రాలకు వెళ్ళి పోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి దనవంతులు పెట్టుబడులు పెట్టేలా కృషి చేయ్యాలని కోరారు. అలాగే ప్రత్యేక హెూదా, విభజన హామిల అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని, ముఖ్యంగా ప్రధాన మంత్రికి ఈ విషయాన్ని వివరించి చెబితే తప్పకుండా హామీ ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు మూల వెంకటరావు ప్రకటించారు.

## ఘనంగా అన్నసమారాధన



గాజువాక, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

జీవీఎంసీ 71వ వార్డు కుంచుమాంబ కాలనీ కుంచుమాంబ, వినాయక దుర్గా దేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, వీవెర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ పూర్వపు డైరెక్టర్ పప్పు రాజారావు హాజరై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీనవర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం పాటు పడుతున్న మహనీయులు అని అన్నారు. అన్నా క్యాంటీన్లు ద్వారా పేదవాడికి పట్టెడు అన్నము పెట్టడంతో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమములో కాలనీ కమిటీ పెద్దలు బొజ్జా కోటేశ్వరరావు బాబురావు, తాతారావు, మణికంఠ, వానపల్లి జగ్గారావు, సూరిశెట్టి ఋషిబాబు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## గట్కాకు సెలెక్ట్ అయిన వంశీ



విశాఖపట్నం, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

కర్ర సాములో ఒక ప్రత్యేకమైన ఆట గట్కా నేషనల్ ఫైట్‌కు నగరానికి చెందిన నాయిని వంశీ రెడ్డి సెలెక్ట్ అయ్యారు. గత ఏడాది నవంబర్ లో రేణిగుంటలో గల ప్రభుత్వ పాఠశాలలో స్టేట్లో విజయం సాధించడంతో ఆయనకు ఈ అరుదైన అవకాశం దక్కింది. అసేంట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వంశి కళాశాల తరుపున పాల్గొనడంపై కళాశాల యాజమాన్యం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 23వ తారీఖున ఢిల్లీలో జరిగే నేషనల్‌లో ఆయన ఆడేందుకు బయలుదేరి వెళ్తున్నారు. ఈ సందర్భంగా వంశి కర్ర సాము గురువు బి ఎ లక్ష్మణ్ దేవ్ మాట్లాడుతూ కర్ర సాము అనేది ఒక ట్రెడిషనల్ గేమ్ అని ఈతరం యువతకు నేర్పించడం ఎంతో సంతృప్తిగా ఉందని చెప్పారు. గట్కా అనేది పంజాబీ ఫైట్ అని అది ఒక సాంప్రదాయ కర్ర సాము అని చెప్పారు కర్ర సాములో వంశి మంచి ప్రతిభ కనబరిచితున్నారని ఆయన చెప్పారు. స్టేట్‌లో విజయం సాధించి ఇప్పుడు నేషనల్ ఆడడం తనకు సంతోషంగా ఉందని తెలిపారు. వంశీ తప్పక విజయం సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను అందజేసిన ఎంపీ శ్రీ భరత్



మాధవధార, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్డులను ఎంపీ శ్రీ భరత్ చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా 50వ టిడిపి అధ్యక్షులు,విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ కు టిడిపి సభ్యత నమోదు కార్డును ఎంపీ శ్రీ భరత్ మెడలో వేసి అభినం దించారు. పార్టీ కష్ట కాలంలో పార్టీకి అండదండగా ఉంటూ వరప్రసాద్ తన వంతుగా కృషి చేశారని కొనియాడారు. నిరంతరం వార్డులో ప్రజల సంక్షేమం, కార్యకర్తల బాగోగుల కోసం ఎల్లప్పుడూ వరప్రసాద్ కష్టపడే తీరు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రామరాజ్యం, నాగన్న,బంగారయ్య, చక్రి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం



భీమునిపట్నం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం, జీరు పేటగ్రామానికి చెందిన ఓ యువకుడు బుధవారం అదృశ్యమైనట్లు ఫిర్యాదు వచ్చిందనీ భీమిలి పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే భీమునిపట్నం సి.ఐ తిరుమలరావు ఇచ్చిన వివరాలు ప్రకారం జీరుపేట గ్రామానికి చెందిన బైరెడ్ల రామకృష్ణ (32) బి.కాం వరకు చదువుకున్నాడు. గత పన్నెండు సంవత్సరాలు నుంచి మతిస్థిమితం సరిగ్గా లేక ఇంటివద్దనే ఉంటున్నాడు. అయితే బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయి తిరిగి రాకపోవడంతో రామకృష్ణ తండ్రి బైరెడ్ల. నారాయణమూర్తి భీమిలి పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేసుకొని ఆయువకుడికోసం దర్యాప్తు చేస్తున్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం 2025ను రద్దు చేయాలంటూ ముస్లింల శాంతి ర్యాలీ




గాజువాక, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం 2025ను రద్దు చేయాలంటూ కేంద్ర మైనారిటీస్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం వక్ఫ్ (సవరణ) చట్టం, 2025కు వ్యతిరేకంగా శాంతియుతమైన ర్యాలీని నిర్వహించారు. ఈ చట్టం పట్ల ఉన్న తీవ్ర ఆందోళన వ్యతిరేకతను వ్యక్త పరిచారు. ఈ ర్యాలీ న్యూ గాజువాకలోని సయ్యద్ మదీనా షా దర్గా నుండి జగ్గు జంక్షన్,గాజువాక పోలీస్ స్టేషన్ ఎన్హెచ్16 ,పాత గాజువాక సయ్యద్ ఇషాక్ మదినీ షా దర్గా వరకు సాగింది. ఈ సందర్భంగా మైనారిటీ స్ యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధి ఎస్ ఎం డి గౌస్ మాట్లాడుతూ ఈ చట్టం తమ మత స్వాతంత్ర్యం, సాంస్కృతిక వారసత్వం, రాజ్యాంగ హక్కులపై దాడిగా భావిస్తున్నామన్నారు. ఈ చట్టం ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ), ఆర్టికల్ 26 (మతపరమైన వ్యవహారాల నిర్వహణ స్వేచ్ఛ), ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 300%ూ% (ఆస్తి హక్కు) లను ఉల్లంఘిస్తుందని అన్నారు. ప్రభుత్వం కొత్త చట్టాన్ని ఉపసంహరించుకోవాలి, లేకుంటే నిరసనలను మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. వక్ఫ్ ఆస్తులు కేవలం భూమి కాదని,అవి తమ సమాజం యొక్క మత సామాజిక నిర్మాణాలని వక్ఫ్‌ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా, ప్రభుత్వం ముస్లింల గొంతును నొక్కుతోంది అని వక్తలు అన్నారు. గురువారం సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పును ముస్లిం సంఘాలు సామాజిక కార్యకర్తలు ఆహ్వానిస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక పరిసర ప్రాంతాలకు చెందిన 55కు పైగా మసీదుల నుండి కమిటీ సభ్యులు, యువ సంఘాలు సభ్యులు, ప్రముఖ సామాజీక నాయకులు, హిందూ, క్రైస్తవ, సిక్ సోదర సోదరీమణులు న్యాయ నిపుణులు 7వేలకు పైగా వేలాదిగా పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

### క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్థనలు

గాజువాక,ఏప్రిల్ 18,ప్రభాతవార్త



గాజువాక, పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం క్రైస్తవులు భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడ్ను పురస్కరించుకొని పలు ప్రాంతాలలో ఉన్న చర్చ్‌ల వద్ద ప్రార్థనలు, సిలువ యాత్రలు నిర్వహించారు. ముఖ్యంగా గాజువాక, శ్రీనగర్, వడ్లపూడి మొదలగు చర్చిలలో క్రైస్తవులు 40 రోజుల పాటు ఉపవాసాలు ఉండి అనంతరం చర్చ్ ప్రార్థనలు జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులు ఉదయం నుంచే శిలువ చేత పట్టుకొని చర్చ్ ల వద్దకు ప్రార్థనలు చేసుకుంటూ వెళ్లారు. అనంతరం శిలువ ధ్యానం చేశారు. పాస్టర్ గుడ్ ఫ్రైడే వివరాల్ని వివరించారు. ఏసును శిలువ చేసిన రోజును గుర్తు చేశారు. శిలువ వేసే క్రమంలోనే ఏసు పలికిన మాటలను మతపెద్దలు వినిపించారు. రోడ్డు మార్గాన వున్న ఏసుక్రీస్తు విగ్రహాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. కష్టాలు రాకూడదంటూ మొక్కుకున్నారు. అందరికీ క్రైస్తవ మత పెద్దలు ఆశీర్వాదాలు పలికారు. శిలువు యాత్రను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. చర్చిలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఏసు నామాన్ని జపిస్తూ భక్తులు పులకించిపోయారు. క్రీస్తు త్యాగాన్ని కీరిస్తూ, సర్వజన రక్షణ కోరుతూ ప్రార్థనలు చేశారు. ప్రేమ, కరుణ, త్యాగానికి ప్రతీక జీసస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనేక మంది క్రైస్తవులు,మత పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ వార్షికోత్సవం



గాజువాక,ఏప్రిల్18,ప్రభాతవార్త:

పాతకర్నవానిపాలెం రామాలయం నాలుగవ వార్షికోత్సవం పూజలు ఘనంగా ప్రారంభమ య్యాయి. శుక్రవారం జరిగిన మొదటి రోజు పూజలో గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ నాలు గేళ్ల క్రితం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రామాలయంలో మూడు రోజుల పాటు పూజలు, సూర్య నమస్కారాలు, ప్రత్యేక హెూమాలు, మహా రుద్రాభిషేకం, ఆదివారం శ్రీవల్లీదేవసేన శుభ్రమణ్య స్వామి వారి కల్యాణం ఘనంగా జరగనున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలను లోక కల్యాణార్థం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిరసపల్లి అప్పారావు మరిడమ్మ దంపతులు,సాహితి,చిరు,లక్ష్మీ,వెంకటలక్ష్మి,గణేష్ శర్మ,ఆధియ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..

తగరపువలస ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్టివలస సబ్ స్టేషన్ వద్ద బాలాజీనగర్ మరియు యాతపేట గ్రామాలకు చెందిన మహిళలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లా డుతూ జీవీఎంసీ 1, 2 వార్డుల మధ్యలో హైవే రోడ్డుకి ఆనుకొని ఉన్న ఈతపేట గ్రామంలో విద్యుత్ వైర్లు అత్యంత ప్రమాదకరంగా ఇళ్లపై వేలాడుతూ ఉన్నాయని, ఈ సమస్యను వెంటనే పరిష్కరిం చాలని, అనేకసార్లు విద్యుత్ అధికారులకి ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవట్లేదని, గతంలో అనేక ప్రమాదాలు జరిగాయని, ఇటీవల ఇదే గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు విద్యుత్ షాక్కు గురైమరణించాడని, ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఈ గ్రామస్తుల ఇళ్లకు ఆనుకొని ఉన్న వైర్లు తొలగించాలని మహిళలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారనీ, వెంటనే విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కారం చేసి ప్రజలు ప్రాణాలు కాపాడాలని ఆయన అన్నారు. చిట్టివలస సబ్ స్టేషన్ వద్ద ఏఈ కి మెమోరండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు రవ్వ.నర్సింగరావు, ఎస్. అప్పలనాయుడు, సభ్యులు రీసు, నరసింగరావు, రీసు. చెన్నారావు, గీత కార్మిక సంఘం నాయకులు రీసు. రమణ, రీసు. బంగారాజు, స్థానిక మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 19, ఏప్రిల్ 2025


# పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



8లో

ఘన చరిత్ర కలిగిన కేజీహెచ్‌లో ఎలక్ట్రికల్, ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి -సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

# టిడిపి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన విశాఖ ఎంపీ శ్రీ భరత్



8లో

# గంటాను కలిసిన సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్


8లో

# మరికొన్ని గంటల్లోనే అవిశ్వాసం




8లో

వేడెక్కిన జీవీఎంసీ రాజకీయం -జీవీఎంసీ అవిశ్వాస తీర్మానంలో కొత్త ట్విస్ట్ -మలేషియా నుండి వస్తుండగా కూటమి కార్పొరేటర్ భూపతి రాజు సుజాత మిస్సింగ్ -మేయర్‌కు వ్యతిరేకంగా ఓటు వేసేందుకు నిరాకరించినట్లు సమాచారం -విశాఖకు ప్రథమ పౌరులు ఎవరో ?

# కూటమి రాకతోనే అభివృద్ధికి నాంది



8లో

# అనూరాధ .. ఆన్ ఫైర్


8లో


కె కోటపాడు జిల్లా పరిషత్ పాఠశాల నిధుల దుర్వినియోగం -జెడ్పీ సమావేశంలో అధికారులను ప్రశ్నించిన జడ్పీటీసీ ఈర్లె అనురాధ- పొంతన లేని సమాధానాలు ఇచ్చిన అధికారులు

# వైసీపీ హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడింది : ఎంపీ శ్రీభరత్




విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడిందని ఎంపీ శ్రీభరత్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ భరత్ మాట్లాడుతూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు గతంలో వచ్చిన సంస్థలు వైసీపీ ప్రభుత్వంలో వెనక్కి వెళ్లిపోయాయని, విశాఖలో 33 ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని అన్నారు. ఒకరి ఇల్లు కోసం 450 కోట్లు వైసీపీ ప్రభుత్వం ఖర్చుపెట్టిందని, ఈ విషయం అందరికి తెలిసిందేనని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టివిటీ కోసం 400 కోట్లుతో 17 రోడ్లను ప్రతిపాదించామని, టిసిఎస్ విశాఖలో ఏర్పాటు చేయాలని కోరామని, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఐటీ సంస్థలు అడిగిన చిన్న చిన్న విషయాలు కూడా గత ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని, విద్య ప్రమాణాలు పెరగాలి అనేదే మా ఆలోచన అని స్పష్టం చేశారు. విశాఖను ఐటీ హబ్‌గా చేయాలని మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని, ఇది మనందరకు గర్వకారణం అన్నారు. టాటా కోసం మాట్లాడే స్థాయి కి వైసీపీ లేదని, టాటా కు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గత ఐదేళ్లు లో జీడీపీ 5 శాతంగా ఉంటే కూటమి వచ్చి 10 నెలలో దేశంలో రెండవ స్థానంలో ఏపీ ఉందని, గతంలో అవకాశం ఉన్నప్పటికీ బొత్స సత్యనారాయణ విశాఖకు ఓక్స్ వేగన్ తీసుకురాలేదని, కీయాతో అనంతపురం చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విమానాలు రద్దు పై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడామని, ఐటీ సంస్థలకు ఇవాల్సిన ఇంసెంటివ్స్ వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదని, గత ఆరు నెలలుగా కంపెనీలకు 8వ పేజీలో

# పాడేరులో వర్ష 'భీభత్సం'

నేలకూలిన భారీ వృక్షాలు -కూలిన విద్యుత్ స్తంభం -తెగిన విద్యుత్ వైర్లు -స్తంభించిన విద్యుత్ సరఫరా -ద్విచక్ర వాహనంపై కూలిన చెట్టు..వాహనం ధ్వంసం : పాడేరు పట్టణం అతలాకుతలం


10లో

## రోజా కోసం మాట్లాడాలి అంటే సిగ్గు పడుతున్నాం..

మనుషుల్లో మూడు జాతులు ఉంటాయి.. రోజా నాల్గో జాతికి చెందిన వ్యక్తి..



8లో

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గిరిజన బాలునికి చోటు


8లో

గిన్నిస్ రికార్డుతో పాటు ఇంజినియస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 10సంవత్సరాల బాలుడు జాసన్ జోయెల్ -హల్లెల్ మ్యూజిక్ డైరెక్టర్ ఆగస్టిన్ ప్రోత్సాహంతో ఈ విజయం -గడుతుల జోయెల్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించటంతో తల్లిదండ్రులు, జిల్లా వాసుల నుండి అభినందనలు వెల్లువ

## విశాఖ కూటమిలో ప్రొటోకాల్ రచ్చ

అంటరానివారిగా కనిపిస్తున్నామా?.. మాడుగుల ఎమ్మెల్యే బండారు ఫైర్


8లో

# మరికొన్ని గంటల్లోనే ..

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విశాఖ మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా కైవసం చేసుకోవాలని ఒకరు, కాపాడుకోవాలని మరొకరు ఎవరికి వారు పావులు కదుపుతున్నారు. వైసీపీ చేతిలో ఉన్న ఈ మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలని కూటమి ప్రభుత్వం దూకుడుగానే ముందుకు పోతుంది. విశాఖ మహా నగరానికి ప్రథమ పౌరులు కూటమి ప్రభుత్వం ఉండాలని అభిప్రాయం కూడా ఆలోచన చేస్తుంది. అటు వైసిపి కూడా తమ కార్పొరేటర్ ను కాపాడుకునేందుకు ముందు నుండే క్యాంప్ రాజకీయాలకు తెర తీసి తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటుంది. ఇప్పటికే ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రెస్ మీట్ లు పెట్టి తమ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ గుర్తు మీద గెలిచిన కార్పొరేటర్లు తమకే ఓటు వేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నాలుగేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో విశాఖ మేయర్ పీఠాన్ని అప్పటి అధికారంలో ఉన్న వైసీపీ దక్కించుకుంది. జీవీఎంసీ లో 98 వార్డులు ఉండగా వాటిలో 58 స్థానాలు వైసీపీ దక్కించుకుంది. అప్పట్లో ఆ పార్టీలో ఉన్న వంశీకృష్ణ శ్రీనివాస్ సైతం మేయర్ పదవిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ అప్పుడు అధికారంలో ఉన్న వైసిపి ఆలోచన వేరుగా చేసి అదే సామజ వర్గానికి చెందిన మహిళకు ఇవ్వాలని ప్రయత్నించింది. అందులో భాగంగా గొలగాని హరి వెంకట్ కుమారికి మేయర్ పదవి వివరించింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించడంతో కార్పొరేటర్లు అప్పటినుండి మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని పావులు కదిపారు. కార్పొరేషన్‌లో కూడా మరోవైపు వైసీపీ బలం క్షీణిస్తూ వచ్చింది. ఒక్కొక్కరుగా పార్టీని కూటమి రేవతుల్లో చేరడంతో కోటవి కార్పొరేటర్లకు మరింత బలం పెరిగినట్టు అయింది. మరోవైపు నాలుగేళ్ల పూర్తి అయితే గాని అవిశ్వాసా తీర్మానానికి అర్హత ఉన్నందున ఇప్పటివరకు వేచి ఉన్న కూటమి కార్పొరేటర్లు నాలుగేళ్లు పూర్తి కావడంతో అవిశ్వాసానికి అడుగులు వేశారు. దీంతో జీవీఎంసీ కమిషనర్ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు అవిశ్వాసం పై ఒక లేఖను సమర్పించారు. సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఈనెల 19న అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు సంసిద్ధం కావాలని సమాచారాన్ని అందించారు. దీంతో క్యాంప్ రాజకీయాలకు వైసిపి, టిడిపి తీశాయి. ముందు క్యాంప రాజకీయాలకు దూరమంటున్న జనసేన పార్టీ కూడా తర్వాత క్యాంపుకు సై అంటూ బయలుదేరారు. వైకాపా కార్పొరేటర్ లను కర్ణాటక, కేరళ, శ్రీలంక తరలించగా టిడిపి కార్పొరేటర్లు కౌలంపూర్ కు తరలించారు. అప్పటినుండి జీవీఎంసీ కేంద్రంగా రాజకీయాలు మరింత వేడెక్కాయి. జీవీఎంసీ మేయర్ హరి వెంకట కుమారి పై అవిశ్వాసం నేపథ్యంలో శుక్రవారం రాత్రి టిడిపి కార్పొరేటర్లు నగరానికి చేరుకున్నారు. అయితే ఇక్కడ మరో ట్విస్ట్ కూటమి కార్పొరేటర్ హరి వెంకట కుమారికి వ్యతిరేకంగా ఓటు వేసేందుకు సుముకుము గా లేనట్లు తెలుస్తుంది. మలేషియా నుండి నగరానికి వచ్చిన విమానంలో ఆమె రాకపోవడం ఆమె ఏమయ్యారంటూ చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మిగతా వారిని అందర్నీ హొటల్ దస్పల్లాలో ఈ రాత్రి ఉంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం అవిశ్వాస తీర్మానానికి వీరిని రెండు బస్సుల్లో దగ్గరుండి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకుంటామని టిడిపి నేతలు ఆశాభానాన్ని వ్యక్తం చేసి గా గత నాలుగేళ్లలో మేయర్ పై ఎటువంటి అవినీతి ఆరోహణలు లేవని అటువంటి మేయర్ ను కార్పొరేటర్లే వదులుకోరని ఆవిడకి వ్యతిరేకంగా ఓటు వేయరని వైసీపీ నేతలు ఆశాభవాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ శనివారం అవిశ్వాస తీర్మానం ఏమవుతుందో అని వేచి చూడాల్సిందే..

### పోలీసుల వలయంలో జీవీఎంసీ..

జీవీఎంసీ అన్ని గేట్లు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం జరగనున్న అవిశ్వాస తీర్మానంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందునుండే చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ బస్సు చెప్తున్నారను..

# రోజా కోసం మాట్లాడాలి అంటే ..

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

రోజా గురించి మాట్లాడాలంటే సిగ్గుగా ఉందని, మనుషుల్లో మూడు జాతులు ఉంటాయని, రోజా నాల్గవ జాతి అని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య విమర్శించారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ వైసిపి నేత రోజా సినిమా టికెట్ అమ్మినట్టు, టిటిడి టికెట్లు అమ్ముకున్నారని ఆరోపణలు ఉన్నాయని, రోజా మంత్రి గా ఉండి ఒక్క మంచి పని చేయలేదని అన్నారు. ఇపుడు టిటిడి టిక్కెట్లు వ్యాపారం లేక, డబ్బులు లేక ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కరుణాకర రెడ్డి ఆగమ శాస్త్ర నిబంధనలు విరుద్ధంగా ప్రవర్తించారని, రోజా తీరు సభ్య సమాజం సిగ్గుతో తలా దించుకునేలా ప్రవర్తించారని అన్నారు. జనసేన నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ ఒంటి మెట్ట ఆలయంలో కల్యాణ ఉత్సవాలు జరుగుతుంటే, వైసిపి మూకలు టిటిడి గోశాల విషయాంలో రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ లో రోజా అడుగు పెట్ట గానే వైఎస్ మృతి చెందారని, దీంతో ఐరన్ లెగ్ రోజా అనే ప్రచారం జరగడం అందరికీ తెలిసిందేనని అన్నారు. వైసిపి హయాంలో టిటిడిలో అన్యమత ప్రచారం చేశారని, ఆడుదాం ఆంధ్రాలో రోజా కోట్లు దోచుకున్నారని అన్నారు. గతంలో టీడీపీ ఎమ్మెల్యే బండారు చేసిన వ్యాఖ్యలు వాస్తవమా? కాదా? అన్న విషయం రోజా చెప్పాలని డిమాండ్ చేశారు. రోజాకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ం విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. విశాఖ వాళ్ళు అంటే అంత చులకనా, బీసీ నాయకుడు పల్లా శ్రీనివాసరావు వైజాగోడు అని అవమానపరుస్తున్నారా ? విశాఖ అంటే లోకువా ? ఇదే విశాఖను రాష్ట్ర రాజధాని అని పేరు చెప్పి దోచేశారని అన్నారు. విశాఖ,ఉత్తరాంధ్ర వాసుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా రోజా మాట్లాడారని, మాజీ మంత్రి రోజా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వారం రోజుల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే ఇదే విశాఖ ఎయిర్ పోర్ట్ లో అడుగు పెట్ట నివ్వమని అన్నారు. విశాఖలో రోజా అడుగు పెడితే విశాఖ ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ..

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు పంచాయతీ, మొంజాపుట్టు గ్రామానికి చెందిన గడుతుల కామేశ్వరరావు, పుష్పకళ దంపతుల కుమారుడు గడుతుల జాసన్ జోయేల్ గిన్నిస్ గడ్డపై కీబోర్డ్ ప్లేలో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. దీంతో పాటు ఇంజీనియస్ వరల్డ్ రికార్డ్ సాధించి సత్తా చాటి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరును లిఖించుకున్నాడు. గడుతుల జోయల్ తండ్రి ఉద్యోగ రీత్యా ఉపాధ్యాయునిగా అనకాపల్లి జిల్లా చోడవరంలో ఉంటున్నారు. వారి కుమారుడు గడుతుల జాసన్ జోయెల్ చోడవరంలోని చలపతి పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. జోయెల్ కు చిన్నప్పటి నుండి మ్యూజికల్ కీబోర్డ్ ప్లే చేయడం అంటే చాలా ఆసక్తి. ఈ విషయాని గుర్తించిన తల్లి దండ్రులు హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్, చైర్మన్ పాస్టర్ అగస్టిన్ దండింగిని సంప్రదించి శిక్షణ ఇప్పించారు. ఈ క్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా దాదాపు 18దేశాల నుండి సుమారుగా 1100 మంది ఆన్లైన్ లో కీ బోర్డ్ ప్లే చేసి గత ఏడాది డిసెంబర్ 1న ఇన్స్టాగ్రాం ద్వారా గిన్నీస్ బుక్ ప్రతినిధులకు వీడియోస్ అప్లోడ్ చేశారు. దీనిని పరిశీలించిన గిన్నీస్ బుక్ ప్రతినిధులు ఉత్తమ ప్రతభ కనబరిచిన 1046మందికి గిన్నీస్ రికార్డు ప్రకటించారు. ప్రపంచంలో 18 దేశాల సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ పేరు లిఖించుకున్నారు. 2024 డిసెంబర్ 1వ ఈవెంట్ జరగగా ఈనెల 14వ తేదీన హైదరాబాదులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో ఆగస్టెన్ చేతుల మీదుగా జోయల్ కు మెడల్ తో పాటు ప్రశంస పత్రం అందించారు. గిన్నీస్ రికార్డు సాధించిన జాసన్ జోయెల్ ను కుటుంబ సభ్యులతో పాటు మండల, జిల్లా వాసుల నుండి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. తమ కుమారుడు కీ బోర్డ్ ప్లేలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించడంపై తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# గంటాను కలిసిన సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ప్రముఖ సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ శుక్రవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పోర్టు స్టేడియంలో శనివారం రాత్రి జరగనున్న సంగీత విభావరి కోసం దేవీశ్రీ ప్రసాద్ విశాఖ వచ్చారు. సినీ సంగీత కార్యక్రమాలను నగర ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని, ఈ విభావరి కూడా విజయవంతం కావాలని గంటా ఆకాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవార్డుకు అందుకున్న దేవీశ్రీ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తాను చేపడుతున్న కొత్త ప్రాజెక్టుల గురించి దేవీశ్రీ ప్రసాద్ ముచ్చటించారు.

# అనూరాధ .. ఆన్ ఫైర్

అనకాపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి జడ్పీటీసీ సమావేశంలో కె కోటపాడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం చుట్టూ గోడ వుంటుండగా నిధులను దుర్వినియోగం చేస్తూ మరొక గోడను నిర్మించడంపై కె కోటపాడు మండలం జడ్పీటీసీ ఈర్లే అనురాధ జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రశ్నించారు.దీనికి జిల్లా విద్యాశాఖాధికారి స్పందిస్తూ కిచెన్ గార్డెన్ కోసమని,పార్కింగ్ కోసమని పొంతన లేని సమాధానాలు ఇచ్చారు. ఇక్కడ మరొక గోడ నిర్మిం చాల్సిన అవసరం లేదని ఆ నిధులను పాఠశాలకు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు ఖర్చు చేసి వుంటే బావుం దేది అని తెలిపారు. పాఠశాల ఆవరణను తగ్గించి షాపింగ్ కాంప్లెక్స్ కట్టేందుకు సదరు స్థలాన్ని కబ్జా చేసేం దుకు యత్నిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి స్పందిస్తూ పాఠశాల చుట్టూ గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం వుండడంతో మరొక గోడను నిర్మించడానికి నిధులు కేటా యించారని తెలిపారు. జడ్పీటీసీ అనురాధ స్పందిస్తూ ఇలాంటి ఘటనలు జరిగితే పాఠశాల చుట్టూ వున్న దుకాణాలను తొలగించాలి లేదా పాఠశాల గోడ ఎత్తును పెంచాలి అని మరొక గోడను నిర్మించవలసిన అవ సరం లేదని సమాధానమిచ్చారు. పాఠశాల పరిసరాల్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని సాక్షాత్తు ఎమ్మెల్యే చెబుతున్నారని, శాసనసభ్యుల వద్ద ఉన్న సమాచారం మీవద్ద ఎందుకు లేదని నిలదీశారు. పాఠశాల ఆవరణలో ఎటువంటి ఆక్రమణలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి హామీ ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్ కమిటీ వేసి విచారణకు ఆదేశించారు.

# పేదలకు నాణ్యమైన వైద్యం..

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగ్గట్టుగా వైద్యాధికారులు పనిచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ దువారపు రామారావు లతో కలసి కేజీహెచ్ ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఓపి, హెల్ప్ డెస్క్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. అనంతరం క్యాజువాలిటీ, మందుల పంపిణీ విధానము, రోగులకు మందులు ఇచ్చే స్థలం, మత్తు పదార్థాల విమోచన కేంద్రం (మానసిక వైద్య విభాగం), ఎండోక్రైనాలజీ, గైనకాలజీ విభాగం, భావనగర్ వార్డు, రాజేంద్రప్రసాద్ వార్డు, పిల్లల వార్డులను మంత్రి తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రి ఆవరణలో శానిటేషన్, సెక్యూరిటీ, రోగులతో పాటు సహాయంగా వచ్చే వారికి అందుతున్న అవసరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కెజిహెచ్‌లో అన్ని విభాగాలు పరిశీలించి రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, ఇతర సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్న అనంతరం వైద్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి వార్డులో ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ చాలా ముఖ్యమన్నారు. ఎమర్జెన్సీ మందులు మరియు ఇంజక్షన్స్ ఎల్లవేళలా రోగులకు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వార్డులో డ్యూటీ డాక్టర్ల పేరుతోపాటు డ్యూటీ రోస్టర్ ఉంచాలన్నారు. వార్డులలో శానిటేషన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శానిటేషన్, సెక్యూరిటీ మరింత సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డులలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గాలి వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ఓపి దగ్గర మహిళలకు ఫీడింగ్ రూమ్, చిల్డ్రన్స్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కేజీహెచ్ సూపరిండెండెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో బర్త్ సర్టిఫికెట్ మంజూరు తో పాటు శిశు ఆధార్ నమోదు వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. విశాఖ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి వైద్యం కోసం నిరుపేదలు, ఆర్థిక స్తోమత లేని వారు వస్తారని, అటువంటి వారి నుంచి ఎవరైనా సిబ్బంది నగదు ఆశించినట్లయితే అటువంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యానికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ఆప్యాయంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఇన్చార్జి మంత్రి తెలిపారు. ఆస్పత్రిలో శిశు మార్పిడిలు జరగకూడదని, అటువంటి సంఘటనలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రి అంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన అదనపు భవనాలు నిర్మిస్తామని, అదేవిధంగా సిబ్బందిని నియమిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని, ఆ సమావేశంలో వైద్యాధికారులు తెలియజేసిన అవసరాలను గుర్తించి వాటిని తీరుస్తున్నామని మంత్రికి వివరించారు. అదేవిధంగా ఓపి టోకెన్ సిస్టం మరియు రోగులకు సంబంధించిన టెస్ట్ రిపోర్టులు ఓపి డాక్టర్ దగ్గరకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని, వార్డులలో గాలి వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపడతామని మంత్రికి వివరించారు. ఆసుపత్రి యూనిట్ హెచ్ఓడీలు తమ యూనిట్ ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్ లో వైద్యం కొరకు చుట్టుపక్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తున్నారని, అంతటి ప్రాముఖ్యత కలిగిన కేజీహెచ్ లో శానిటేషన్ నిర్వహణ పట్ల యూనిట్ హెచ్ఓడీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎటువంటి రోగం కైనా కేజీహెచ్ లో వైద్యం దొరుకుతుందనే ఆశతో రోగులు వస్తారని, రోగులు రెండు చేతులు జోడించి సంతోషంతో నమస్కరించే విధంగా వైద్యులు వైద్యం చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో కెజీహెచ్ సూపరిండెండెంట్ కె.శివానంద, ఏఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యాదేవి, కేజీహెచ్ అన్ని విభాగాల హెచ్ఓడీలు, అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన విశాఖ ఎంపీ శ్రీ భరత్

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

టిడిపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. ప్రతి వార్డులో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరిగే విధంగా దోహదపడాలని చెప్పారు. మీ వార్డులలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం మేరకు కమిటీని ఎన్నుకోవాలని సూచించారు. మీ వార్డు కమిటీ ఎన్నిక ఏకాభిప్రాయంతో సాధ్యం కాకపోతే జిల్లా అధ్యక్షులు బాబ్జి దృష్టికి తీసుకురావాలని అన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం నాయకులు భరత్ కార్పొరేటర్ హనోక్, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి

7వ తరువాయి ..

ఇంసెంటివ్స్ చెల్లిస్తున్నామన్నారు. రైల్వే జోనల్ కార్యాలయం పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, విజయనగరం లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, లోకేష్‌లు ఉత్తరాంధ్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారని, అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుకు కారణమైన వారికి మాట్లాడే హక్కు లేదని, కేంద్ర మంత్రి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, కేంద్రం తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక పరిపుష్టి తెచ్చారని, ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన ఉత్తరాంధ్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళు న్నామన్నారు. రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ వైసిపి కార్యాలయానికి ఎకరానికి రెండు రూపాయలకి ఇచ్చినప్పుడు నోరు మెదపని వారు ఇప్పుడు టాటా వంటి వారు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు. సమావేశంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతాబ్బాయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు .

# కూటమి రాకతోనే అభివృద్ధికి నాంది

అనకాపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మునగపాక మండలం, నారాయణపాలెం గ్రామపంచాయతీ చిన్నోడుపాలెం చెక్ డ్యామ్, మడక పాలెం చెరువు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం పూర్తిగా ఎడారిలా మార్చేశారని, ఎక్కడ కనిపించిన ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా సర్వనాశనం చేశారని అన్నారు. అప్పటి నాయకులు దోచుకోవడం దాచుకోవడం తప్ప గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లు, పంట కాలువలు సంక్షేమంపై దృష్టి సారించి ఏషియన్ పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆర్థిక సహాయంతో చెక్ డ్యాములు చెరువుల అభివృద్ధి చేయడం జరిగిందని ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ ఏజీఎం మౌనిక చటర్జీ, రూపేష్, శ్రీజిత్, అనిల్ కుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, బిజెపి మండల అధ్యక్షులు మల్ల కాశేశ్వరరావు, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ కూటమిలో ప్రొటోకాల్ రచ్చ

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో సీనియర్ నాయకున్ని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినవాన్ని... అటువంటి నాకు అవమానం జరిగింది. అధికారుల కంటికి అంటరానివాడిగా కనిపిస్తున్నానా... మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వ్యక్తం చేసిన ఆగ్రహం, ఆవేదన ఇది. విశాఖ కూటమి లో ప్రొటోకాల్ చిచ్చు రేగింది. ఈనెల 26న జరుగబోవు చందనోత్సవ ఏర్పాట్లకు సంబంధించి జరిగిన సమీక్షా సమావేశం కు ఆహ్వానం లేకపోవడంతో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉమ్మడి జిల్లాలో సీనియర్ నాయకుడినైన తనకు ఆహ్వానం లేకపోవడం బాధ కలిగిందని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన చందనోత్సవం విజయవంతంగా నిర్వహించాలని, ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులను కలుపుకువెళ్లాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలు అమలు కాకపోవడం విచారకరమన్నారు. తన కుటుంబ సభ్యులందరికీ సింహాద్రి అప్పన్న పేరు పెట్టుకున్నామని, మూడుసార్లు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించామని అన్నారు. చందనోత్సవం విజయవంతం కావడానికి సమీక్షా సమావేశం నిర్వహించడం మంచిదేకాని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులను విస్మరించడం సరి కాదని అన్నారు. అందరినీ కలుపుకుపోతే కార్యక్రమం దిగ్విజయం అవుతుందని, కానీ అధికారులు ఎందుకు ఈ విధంగా వ్యవరించారో తెలియడం లేదని అన్నారు. ఏదేమైనప్పటికీ చందనోత్సవ కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# బోట్లు లైసెన్సులు పరిశీలన

నక్కపల్లి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మత్స్యకారుల భరోసా లబ్ధిదారులు ఎంపిక విషయమై శుక్రవారం లైసెన్సులు కలిగిన బోట్లు వారీగా పరిశీలన చేశారు. రాజయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బోయపాడు గ్రామంలో సచివాలయం స్థానిక ఫీల్డ్ ఆఫీసర్ రజని, కూటమి నాయకులు ఆధ్వర్యంలో సముద్రపు తీరాన సీసీ బోట్లు ఎంసి బోట్లు,లైసెన్స్ లు పరిశీలన చేశారు. ఈ నెల 26 తేదిన మత్స్యకారులు అకౌంట్లోకి 20000 రూపాయలు వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్థానిక కూటమి నాయకులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజయ్యపేట ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు. మాజీ ఉపసర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు. సొసైటీ అధ్యక్షులు వాసుపల్లి రాజు, పీక్కి నూకరాజు, బొంది దేవుళ్ళు. బొంది గోవిందు.వాసుపల్లి నూకరాజు, పీక్కి సత్యారావు.పీక్కి అప్పలరాజు, పీక్కి నూకతాత పాల్గొన్నారు.

# అధికారుల బాధ్యతారాహిత్యం విచారకరం..!

## గైర్హాజర్‌పై ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఆవేదన

కొయ్యూరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త



కొన్ని సంవత్సరాలపాటు ఉద్యోగవిధుల్లో నిమగ్నమై, చివరికి ఉద్యోగ విరమణ పొందుతున్న అరుదైన క్షణాలను సహచర ఉద్యోగులు, అధికారులతో పంచుకునే నిమిత్తం ఏర్పాటు చేసుకుం టున్న ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాలకు బాధ్యతాయుతమైన కొంతమంది అధికారులు, సహచర ఉద్యోగులు గైర్హాజరవ్వడం ఎంతో విచారకరమని, ఇలాంటి పరిస్థితి సమాజానికి దుస్సంకేతాలను అందిస్తుందని ఎంపీపీ బడుగు రమేష్ బాబు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు సుజ్ఞానరత్నం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ ఒక ఉద్యోగి చివరి ఘట్టమైన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులైన ఎంఈఓ లు, ఏ టి డబ్ల్యూ ఓ, అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గైరాజరవడంపై ఆయన ఇలా వ్యాఖ్యా నించారు. ఉపాధ్యాయుల మధ్య తారతమ్యాలు ఉండకూడదని, గిరిజన సంక్షేమ, మండల పరిషత్ ఇలా ఏ శాఖ ఉపాధ్యాయుడైనా, సమాజ దృష్టిలో ఉపాధ్యాయుడేనని అన్నారు. ఇక భవిష్యత్తులోనైనా ఇటువంటి అరుదైన కార్యక్రమాలకు గైరహాజరవడం కొంతమంది అధికారులు, ఉద్యోగులు మానుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

పాడేరు,ఏప్రిల్18,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. మండలా ల్లోని అనేక గ్రామాల్లో యేసు మానవాళి పాపాలను కడగడానికి తన ప్రాణాన్ని త్యాగం చేసి శిలువ వేయబడిన రోజు శుభ శుక్రవారం ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా కేంద్రం పాడేరులోని చర్చిల్లో పాస్టర్లు సిహెచ్.దైవకృప, జి.తిమోతి, పి.జాన్ ఫ్రెడ్రిక్, ఎం.బాబురావు, బుచ్చయ్య, వైవై రత్నం, ప్రేమ్ కుమార్, ఎం.డానియల్, జాషువా, వి.మత్స్యరాజు, వి.దేవరాజు, యోబు, ఎస్.అబ్రాహాము, పి.డేవిడ్, లూకా, ఇశ్రాయేలురాజు, పాల్ డేవిడ్, ఎజ్రా, తదితరులు సిలువపై యేసు పలికిన ఏడు మాటలను వివరించారు. క్రీస్తు మరణాన్ని వివరిస్తూ యుసివైఎ సభ్యులు ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, కె.సత్యరావు, ఎస్.సంజీవ్, పి.గ్లోరియస్, రాకేష్, తదితరులు ప్రత్యేక గీతాలు ఆలపించారు.

# బకులూరులో ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు

కొయ్యూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త




శుక్రవారం మండలంలోని మారుమూల బకులూరులో పంచాయతీ సర్పంచ్ పొట్టిక శ్రీను నేతృత్వంలో తాత్కాలిక ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. దీనితో బకులూరు, నెల్లిపూడి తదితర గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చినట్టయింది. ఈ ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని సర్పంచ్ పొట్టిక శ్రీను కోరారు. ఈ కార్యక్రమంలో ఆధార్ కేంద్ర ఆపరేటర్ రాజేష్, తదితర గ్రామ పెద్దలు, వినియోగదారులు పాల్గొన్నారు.

# 23న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 23 తేదీ బుధవారం ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. అన్నిశాఖల మండలస్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో ఉదయం 10.30 ని. ప్రారంభమయ్యే సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ తెలియజేస్తున్నారు.

# పాపుల రక్షకుడు యేసుక్రీస్తు మంణించిన రోజే శుభశుక్రవారం



జగదాంబ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

2025 సంవత్సరాల క్రితం మానవాళిని వారి పాపాల నుండి రక్షించడానికి మానవావతారంలో లోక రక్షకుడు యేసుక్రీస్తు ఈ లోకంలో అవతరించారని భీమిలి రోమన్ కథోలిక్ చర్చి (ఆర్‌సిఎం) చర్చి ఫాదర్ రెవరెండ్ పాస్టర్ వై.ఆల్ఫోన్స్ పేర్కొన్నారు. (గుడ్‌ఫ్రైడే) శుభశుక్రవారం సందర్భంగా చర్చిలో నిర్వహించిన మాట్లాడుతూ సిలువపై యేసుక్రీస్తు ప్రభువు పలికిన ఏడు మాటలను దైవ వాక్య సందేశం ద్వారా క్రైస్తవ భక్తులకు, సంఘుసభ్యులకు వివరించారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన మరకన్యలు,సంఘుస్థులు తదితర ప్రాంతాల నుంచి వచ్చి శిలువమార్గంలో యేసుక్రీస్తు ప్రభువు పొందిన శ్రమలు, పాట్లను పలు ప్రదర్శనల ద్వారా ప్రత్యక్షంగా ప్రజలకు అవగాహన కలిగేందుకు భక్తిశ్రద్దలతో భీమిలి పురవీదులలో ప్రదర్శనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల హర్షం : గొటివాడ సామ్రాట్ కుమార్



సబ్బవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, వైద్య, ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదం పొంది ఆ బిల్లును న్యాయశాఖకు పంపడం పట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏబీసీడీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలకు సంబంధించిన జిల్లా ముఖ్య నాయకులతో [illegible] సబ్బవరంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి అండగా [illegible] ఎస్సీ వర్గీకరణకు చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు [illegible] మాట్లాడుతూ ప్రత్యేకించి ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రిపవన్కళ్యాణ్ కి కృతజ్ఞతలుతెలిపారు. [illegible] ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ [illegible] ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్, నాయకులు [illegible] తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక భద్రతపై సమీక్ష సమావేశం

### ప్రమాదాల నివారణకు కృషి: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అగనంపూడి, ఏప్రిల్ 18,ప్రభాతవార్త





అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతాల్లో, ముఖ్యంగా పరవాడ, అచ్యుతాపురం మరియు రాంబిల్లి లో గల ఫార్మా కంపెనీల్లో జరిగే ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలపై [illegible] సమీక్ష సమావేశం పరవాడ [illegible] హోటల్ లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని 164 ఫార్మా, ఇతర పరిశ్రమలకు చెందిన డైరెక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, [illegible] అధికారులు, భద్రతా అధికారులు, హెచ్.ఆర్.మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నేతృత్వంలో జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్, ఐ.ఏ.ఎస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. [illegible] ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్. నరసింహారావు, ఎస్సైలు కృష్ణారావు రామారావు, మహాలక్ష్మి, పారిశ్రామిక భద్రతా అధికారులు, స్థానిక పోలీసులు, పరిశ్రమల సేఫ్టీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ ఆమోదానికి టిడిపి దళిత నాయకులమంతా కట్టుబడి ఉంటాం

### టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



రాష్ట్రంలోని దళితల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుజువు చేశారని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై విలియం కేరీ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధి విధానాలకు అనుగుణంగా తమ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితులకు సమ న్యాయం చేసే విధంగా సముచిత నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలోని దళితులంతా కట్టుబడి ఉంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేసే డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా దళితులందరికీ రిజర్వేషన్ ఫలాలు అందేవిదంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విలియం కేరీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంపల చినరాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులను ప్రయోజకులను చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమయంలో రాష్ట్రంలోని దళితులంతా ఐకమత్యంతో మెలగి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏడిద సురేష్, పార్టీ సీనియర్ నాయకులు గంపల సుబ్బారావు, సలికే చిన వెంకటరమణ, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఇండుగపల్లి తాతబ్బాయి, సలికే గోవిందరావు, శీకోలు కొండబాబు, ఎమ్మిలి దుర్గ ప్రసాద్, బంగారి లక్ష్మణ్, కూంద్రపు రాజు, కుంచె ప్రసాద్, గంపల రాంబాబు, బొడ్డపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన బుద్ధ



అనకాపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను శుక్రవారం శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ పంపిణీ చేశారు. పీలా వెంకటరెడ్డిని నాయుడు గారి వీధిలో సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్డు ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదంలో చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారికి ఐదు లక్షలు బీమా వర్తించే విధంగా చంద్రబాబు నాయుడు లోకేష్ చర్యలు తీసుకొని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు గత 2014 నుండి బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని, అలాగే కుటుంబ సభ్యులకి విద్య వైద్యం సహాయం కూడా ఈ కార్డు ఉన్నవారికి ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తక్షణమే సహాయం అందిస్తారని నాగ జగదీష్ అన్నారు. దేశంలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని, పెన్షన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా ఏర్పాటు చేసి బడుగు బలహీన హరిజన గిరిజన వర్గాలకు చేయూతను అందించారని బీసీలకు రక్షణ చట్టాన్ని త్వరలో కూటమి ప్రభుత్వం తీసుకురాబోతుందని, మరో ఐదు రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతుందని, వయోపరిమితిని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు కల్పించి నిరుద్యోగులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడంతో వేలాది మందికి ప్రవేశ పరీక్షలో అర్హత సంపాదించారని నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేశారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సదరం శివ అప్పారావు పెంటకోట శివరాం బొడ్డేడ ఈశ్వర్ అయ్యప్ప కొణతాల బాబురావు కొణతాల గణేష్ కాండ్రేగుల శ్రావణ్ తదితరులకు, మహిళా సంఘ సభ్యులకు ట్యాగ్ తో కూడిన ఐడెంటి కార్డులను నాగ జగదీశ్ చేతుల మీదుగా అందించారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి : సిపిఎం



గొలుగొండ ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సాపిరెడ్డి నారాయణమూర్తి అన్నారు. మండల కార్యవర్గ సమావేశం గొలుగొండలో నిర్వహిం చారు. ఈ సమావేశంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త దోపిడీకి తెరలైపోయాయని విమర్శించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన ప్రభుత్వం నేడు అవే మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ విధమైన విధానాలతో ప్రజల నెత్తిన ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ఈ విధానాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునర్ ఆలోచన చేయాలని లేని పక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అలా కాని పక్షంలో స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టాలని పిలుపు ను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో శివ,లక్ష్మణ్,జోగిరాజు,బెన్నేష్,బూషణం పాల్గొన్నారు.

## హేమంత్ చరపాకకు గౌరవ డాక్టరేట్




అనకాపల్లి/కశింకోట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం గ్రామానికి చెందిన ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అనకాపల్లి జిల్లా చైర్మన్, ఫార్మసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రైసింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సంస్థ అనకాపల్లి జిల్లా అధ్యకులు హేమంత్ చరపాకకి ఏషియ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ యూఎస్ఏ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. గురువారం హైదరాబాద్ లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్, డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి చేతుల మీదగా హెల్త్ కేర్ సర్వీసెస్ ఇన్ ఫార్మసీ లో గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ చరపాక మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు డాక్టరేట్ ప్రధానం చేసిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గౌరవ డాక్టరేట్ ద్వారా తనకి మరింత బాధ్యత పెరిగిందని, తనకి కార్యక్రమాల్లో అన్ని వేళల సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు ఫార్మసీ రంగంలో చేపడతానని తెలియజేశారు. ఈ సందర్భంగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్, ఫార్మసీ సంక్షేమ సంఘం చైర్మన్ మద్దెల సురేష్ బాబు, ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లమల్లి ఆదిరెడ్డి మరియు ఫార్మసీ సంక్షేమ సంఘం నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పెట్రోల్ బంక్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

సబ్బవరం ఏప్రిల్ 18 ప్రభాతవార్త



అగ్ని మాపక వారోత్సవాలులో భాగంగా శుక్రవారం నాడు స్థానిక అగ్ని మాపక అధికారి, సబ్బవరం లో జి.వి సత్య రాజు సబ్బవరం మండలంలో గల శ్రీ సత్య సాయి ఎంటర్ప్రైజెస్ బి పి సి ఎల్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్, ఇరువాడ నందు పెట్రోల్ బంక్‌లలో జరుగు అగ్ని ప్రమాదముల గురించి మరియు జరిగినపుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు బంక్‌లో పనిచేస్తున్న సిబ్బందికి, వాహన చోదకులలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ సిబ్బంది వాహన చోదకులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఒడిస్సా మద్యం స్వాధీనం



అనకాపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఉత్తర్వుల ప్రకారం నిన్న రాత్రి వాహనాలు తనిఖీల్లో భాగంగా మునగపాక జంక్షన్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుమారు 105 టీన్ బీర్లు లభ్యమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసి కాకినాడకు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందని, అక్రమ మద్యం తరలిస్తున్న ఈ కేసులో కారును కూడా సీజ్ చేసామని ఎస్.ఐ. ప్రసాదరావు తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన 108 మంది రక్తదాతలు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



కాకినాడ జిల్లా, తొండంగి మండలం, వేమవరం గ్రామంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమానికి అనేక మంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (యన్.ఎస్. ఆర్) మండుటి ఎండను సైతం లెక్క చేయకుండా 108 మంది రక్తదాతలు వచ్చి రక్తదానం చేసి ప్రాణదానం చేసిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సప్తగిరి హేచరీస్ అధినేత పెదబాబు, కొయ్య శ్రీనిబాబు, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు సతీష్ విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, ఇతర హేచరీల ఓనర్స్, ఫౌండేషనకు ఇప్పటి వరకు ఆర్థిక సహకారం అందించిన చేతులు మీదగా రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు మెమెంటో, సర్టిఫికెట్, శాలువతో చిరు సత్కరం చేయడం జరిగింది. అనంతరం తుని పరిసర ప్రాంతాలలో నిస్వార్థంగా సర్వీస్ చేస్తున్నా సేవకులకు కూడా మెమెంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, వేమవరం గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల 14వ మహాసభలు



గొలుగొండ ఏప్రిల్ 18, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల 14వ మహాసభలు గొలుగొండ మండలం చీడిగుమ్మల లో నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు సొల్ల శ్రీరామ్ మూర్తి పతక ఆవిష్కరణతో ప్రారంభమైన మహాసభల్లో సిపిఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి జీవి సత్యనారాయణమూర్తి పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా అమలు జరగాల్సిన విధి విధానాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ దేశాన్ని కట్ట పెడుతుందని విమర్శించారు. మరోపక్క మతోన్మాద దాడులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అదాని, అంబానీ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా చేసుకోవడానికి బిజెపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహకారం చేస్తూ దేశ రాష్ట్ర సంపాదన దోచిపెడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ప్రజల పన్నుల , రాష్ట్ర సంపద అప్పులతో తాకట్టుపెట్టి అధిక రేట్లు పెంచుకుంటూ ప్రజలపై మరింత భారం పెడుతున్నారు. రాష్ట్రం లో రాజకీయ వేదికగా ఒకరి మీద ఒకరు కేసులు పెట్టుకుంటూ మధ్యలో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. నూతన సిపిఐ మండల సమితి 23 సభ్యులు కార్యవర్గం 8 సభ్యులతో మండల ప్రధాన కార్యదర్శి గుడాల రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ, సహాయ కార్యదర్శిలు మాకిరెడ్డి రామునాయుడు, రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి గురుబాబు, సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ, శివలంక కొండలరావు, మేకా భాస్కరరావు, కిల్లాడ అప్పలనాయుడు, మర్రి అప్పలనాయుడు, కార్యవర్గ సమితి సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అసభ్యకరంగా డ్యాన్సులు వేస్తే కేసులు పెట్టరా

నర్సీపట్నం,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:



సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ నాయకులను అవమానించాలనుకుంటే అది తిరిగి మీ అరెస్టులకు దారితీస్తుందని టీడీపీ నాయకుడు ధనిమిరెడ్డి మధు హెచ్చరించారు.ఇటీవల జరిగిన పండుగల సందర్భంగా చామంతిపురం, గురందొరపాలెం సర్పంచులు అసభ్యకరంగా డాన్సులు చేశారని, కేసులు నమోదు చేయడం వెనుక స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గణేష్ చేసిన ఆరోపణలను టీడీపీ నేతలు ఖండించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు మాట్లాడుతూ మీరు అసభ్యంగా డాన్సులు చేస్తే చూసి కేసులు పెట్టేంత తీరిక స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి లేదన్నారు. ఈ వీడియోలను వైసీపీ మద్దతుదారుడు చిటికిల దుర్గాప్రసాద్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేసి టీడీపీ నాయకులు చేశారని తప్పుడు క్యాప్షన్ పెట్టాడని తెలిపారు. దాన్ని చూసిన పోలీసు ఉన్నతాధికారులు అసభ్యంగా డ్యాన్సులు చేసిన వారిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ఇక పోలీసులు అనుమతిచ్చి కేసులు ఎలా పెడతారంటూ గణేష్ ప్రశ్నించడం, ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. అసభ్యంగా డాన్సులు చేస్తానని చెప్పిన వాడికి అనుమతులు ఇవ్వరని, ఇలాంటి వ్యక్తి నర్సీపట్నం ఎమ్మెల్యేగా ఉన్నదే ప్రజల దురదృష్టమన్నారు. టీడీపీ నాయకులను అవమానించాలనుకుంటే, అది తిరిగి మీకే బూమరాంగ్ అవుతుందని మధు హెచ్చరించారు. ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయకుండా, ఖాళీగా లేకుంగా ఏదైనా మంచి పనిలో మునిగిపోయేలా గణేష్ కు మధు సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ పార్టీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 60 కేజీల గంజాయి పట్టివేత

నర్సీపట్నం,ఏప్రిల్ 18,ప్రభాతవార్త



ఏజెన్సీ నుంచి అక్రమంగా టీవీ బాక్సులో తరలిస్తున్న 60 కేజీల గంజాయిని పట్టుకున్నామని నర్సీపట్నం డీఎస్పీ పీ. శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం డీఎస్పీ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సీపట్నం మండలం గబ్బాడ ప్రాంతంలో రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ. ఎస్సై రాజారావు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారన్నారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి దూరంగా ఆగిపోయారన్నారు. కోయంబత్తూరుకు నుంచి వచ్చిన ఐదుగురు గంజాయిని తీసుకుంటుండగా దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఆరు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీ టీడీపీ శ్రేణులకు సభ్యత్వ కార్డుల పంపిణీ



నర్సీపట్నం,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:

ఇటీవల సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సభ్యత్వ కార్డులను కౌన్సిలర్ చింతకాయల రాజేష్ శుక్రవారం పంపిణీ చేశారు. మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వ కార్డులే అసలైన గుర్తింపు అని, అధికారంతో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మున్సిపాలిటీ వార్డు నేతలు, బూత్ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ కార్డులు పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే నర్సీపట్నం రూరల్ మండలాలకు కూడా త్వరలో సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడుపమ్మ తల్లి గుడి ఆవరణలో స్వచ్ఛభారత్

నక్కపల్లి, ఏప్రిల్ 18,ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నక్కపల్లి మండలం రేబాక గ్రామంలో శ్రీ గూడుపమ్మ తల్లి ద్వాదశ అమ్మవార్ల శక్తిపీఠం గుడి ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల పైవివరించారు. గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజల సమస్యలపై చర్చించారు. గ్రామ ప్రజలు ముఖ్యంగా వీధి రోడ్లు కాలువలు డ్రైనేజ్



అవసరమని వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని బిజెపి నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ బిజెపి అధ్యక్షులు సేనాపతి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ, పూర్వ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఈగల వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గట్టెం నానాజీ, మండల షెడ్యూల్ కులాల అధ్యక్షులు బంగారు శివ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలకు,ఐక్యతకు నిలయాలు పండుగలు

మాకవరపాలెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం లో శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం రాత్రి వరకు సాగిన అమ్మవారి జాతర చివర రోజు అత్యంత వైభవేపేతంగా జరిగింది. గ్రామ సర్పంచ్, (రుత్తల సన్నిప్రసాద్) తనయుడురుత్తల నందకిషోర్ ఆధ్వర్యంలో అమ్మవారి జాతర వారం రోజులుగా నిర్విరామంగా ఉత్సవాలు నిర్వహించారు. ఆఖరి రోజు గురువారం తెల్లవారు నుంచే అమ్మవారి ఆలయాన్ని పూలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు . ఉదయం 7 గంటల నుంచి అమ్మవారి ఆలయానికి భక్తులు దర్శనాలు చేసుకునేందుకు బారుడు చేరడంతో భక్తుల సౌకర్యార్థం నిర్వహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా మహిళలచే నిర్వహించిన కోలాటాలు(చిరతలు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, అమ్మవారి ఉత్సవాల్లో నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల రాజేష్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలలో కౌన్సిలర్ రాజేష్ ను, సర్పంచ్ నందకిషోర్ గ్రామ పెద్దలు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు కళా వేదికపై వేదికపై సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా భీమబోయినపాలెంలో సర్పంచ్ గా కొనసాగుతూ ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న నందకిషోర్ ను చింతకాయల రాజేష్ తో పాటు గ్రామ పెద్దలు ఇదే వేదికపై సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తున్న నందకిషోర్ కు కుటుంబ సభ్యులు సహకారం ఎంతో ఉందన్నారు. తనకున్న సమయాన్ని పూర్తిగా ప్రజా సేవకే అంకితం చేసిన నందకిషోర్ పలువురు ప్రశంసలు అందుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శెట్టుపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ సర్పంచి పదవికి వన్నెతెచ్చిన నందకిషోర్ పలువురు ప్రజాప్రతితులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు, ప్రజలకు ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాలుగా పూర్తి స్థాయి,సహాయ సహకారాలు అందిస్తున్న నందకిషోర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రజలు ఆశీస్సులతో భగవంతుడు ఆశీర్వాదంతో కిషోర్ కి ఆయురారోగ్యాలు ప్రసాదిస్తూ మరిన్ని సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ నందకిషోర్ కుటుంబ సభ్యులతో కూడిన ప్రత్యేక చిత్రపటాన్ని గ్రామ పెద్దలు కిషోర్ యువసేన సభ్యులు రాజేష్ చేతుల మీదుగా సర్పంచ్ కుటుంబానికి బహుకరించారు. కార్యక్రమంలో భీమవరంపాలెం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ పండగ సందర్భంగా భారీ స్థాయిలో విద్యుత్ దీపాలంకరణ అత్యంత వైభవపాతంగా నిర్మించారు. పండగ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక మందు గుండు సామగ్రి, బాణాసంచా పేల్చే విధానం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఉపాధి కూలీలకు బకాయిలు వెంటనే చెల్లించాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం డిమాండ్

నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న నాలుగు కోట్లు రూపాయలు, జిల్లా లో ఉన్న ఎనబై కోట్లు రూపాయలు ఉన్న బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నక్కపల్లి మండలం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్‌లతో కలిసి డి ఎల్ పురం, తమ్మాయిపేటలో జరుగుతున్న



ఉపాధి పనులు వద్ద కు వెళ్లి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కె.లోకనాథం మాట్లాడుతూ వారాలు తరబడి కూలీలకు బకాయిలు చెల్లించకపోతే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. ఒకవైపు పెరిగిన ధరలు,మరో వైపు కూలీ సకాలంలో చెల్లించకపోతే మట్టి మనుషులు కూలీలు ఎలా బ్రతకాలి, ప్రభుత్వానికి కనీసం జాలి,దయ కాని కారం కూడా లేకుండా ఉన్నారు నెలల తరబడి బకాయిలు పెట్టి కూలీల కుటుంబాలను పస్తులతో ఉంచుతున్నారు, చేసిన పనికి పదిహేను రోజుల్లో గా వేతనాలు చెల్లించాలని చట్టం ఉన్నా దాన్ని అమలు చేయకుండా చట్టాన్ని ఉల్లంఘించి కూలీలకడుపు మాడ్సుతున్నారు, ఎమ్మెల్యేలకు, ఐఏఎస్, ఐపిఎస్,ఇతర అధికారులకు నెల మొదటి రోజే వేతనాలు పొందుతున్నారని అన్నారు. కూలీలు మనుషులు కాదా, వారికి కుటుంబాలు ఉండవ వారు బ్రతకాల్సిన అవశరం లేదా అని ప్రశ్నించారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించకపోతే ఎం పి డి ఓ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిల్లాడ రామకృష్ణ బొబ్బిలి, దేవుడు, రమణ, బాబ్జీ, చిరంజీవి, తాతాజీ పాల్గొన్నారు.

## గిరిజనులకు తప్పని డోలిమోత

వి.మాడుగుల, ఏప్రిల్18, ప్రభాతవార్త



రాష్ట్రాల అభివృద్ధి చెందుతున్న గిరిజనులకు మాత్రం డోలి మోత చెప్పడం లేదని గిరిజన నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని హౌరవాడ పంచాయతీ సామలమ్మ కొండ శిఖర పశువుల బంధ ఆదివాసి గిరిజన గ్రామంలో ఏడి గిరిజన కుటుంబాలు జీవిస్తూ జీవనం సాగిస్తున్నాయి. సేదరి కొండలరావు (7) గత రెండు వారాల నుండి జ్వరంతో బాధపడుతున్నారని,. కొత్తకోట వచ్చి ప్రైవేటు మందులు తీసుకువెళ్లి వాడడం జరిగిందని అయినా జ్వరం తగ్గలేదని తెలిపారు. ఈ గ్రామానికి ఆశా కార్యకర్తలు లేకపోవడంతో, జ్వరం తో బాధపడుతున్న రోగిని తెల్లవారి ఎనిమిది గంటల సమయంలో పశువులు బంద గ్రామం నుండి రావికమతం మండలం తాని నిమానుచెట్టు వరకు 6 కిలోమీటర్లు కాలినడకన డోలిలో తీసుకొని వచ్చి అక్కడినుండి ద్విచక్ర వాహనంపై కొత్తకోట ప్రాథమిక వైద్యశాలలో వైద్యం చేపించడం జరిగిందని తెలిపారు. ఒకవేళ మండలంలోని పి హెచ్ సి కి వెళ్లాలంటే కింతలి 10 కిలోమీటర్ల డోలు కట్టుకోవాల్సిన దుస్థితి మా గ్రామానికి ఉన్నదని దయచేసి ఆదివాసి గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు కే.గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే




డుంబ్రిగుడ, రూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త

మండలంలోని వివిధ చర్చిల్లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులందరూ కలిసి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ఎంతో ఘనంగా ఈ వేడుకలను నిర్వహించుకున్నారు. గుడ్ ఫ్రైడే ర్యాలీ నిర్వహించి క్రైస్తవ సోదరులకు అందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుతూ క్రైస్తవ సోదరులు అందరు ఘనంగా నిర్వహిస్తుకుంటూ ఆనందంగా గడిపారు. డుంబ్రిగూడ మండల కేంద్రంలో సీయోను చర్చి వద్ద పాస్టర్ మానిసయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ ను కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ పంచిపెట్టారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన దారా పల్లి ఎం.పీ.పీ పాఠశాల విద్యార్థులు



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కించాయి పుట్టు పంచాయితీ దారాపల్లి ఎంపీపీ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ 6 వ తరగతి ప్రవేశ పరీక్షలో సత్తా చాటారు. పాఠశాల నుండి 5వ తరగతి విద్యను అభ్యసిస్తున్న ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ 6 వ తరగతి ప్రవేశ పరీక్ష రాస్తే 7 విద్యార్థిని విద్యార్థులు అర్హత సాధించారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వంతాల. అంభిక, సీసా. వైష్ణవి, కొర్రా దేవి, కొర్రా చాందిని, జోర్లోయ్. జై వర్ధన్, మఠం ఆదిత్య వర్ధన్ పడాల్, పడనైకి. దేవేంద్ర హరిప్రసాద్‌లను విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పరీక్షల్లో సత్తా చాటి నట్టు బోధన చేసిన ఉపాధ్యాయులు వెచ్చంగి. హరిష్ చంద్ర, చెట్టి. అనంతరావు, రొయ్యల. రామ ప్రబాలను కించాయి పుట్టు సర్పంచ్ సుభాష్ చంద్ర, ఎంపీటీసీ సత్యనారాయణ, దారాపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు నిరంతరం ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్షకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి తీర్చిదిద్దడం వలన తమ వాదనవలనే తాము ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించామని విద్యార్థులు తెలిపారు.

## పాడేరులో వర్ష'భీభత్సం'

### నేలకూలిన భారీ వృక్షాలు -కూలిన విద్యుత్ స్తంభం -తెగిన విద్యుత్ వైర్లు -స్తంభించిన విద్యుత్ సరఫరా -ద్విచక్ర వాహనంపై కూలిన చెట్టు.. వాహనం ధ్వంసం -పాడేరు పట్టణం అతలాకుతలం




పాడేరు,ఏప్రిల్18,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.సుమారు 20 నిమిషాలు పాటు భయంకరంగా ఈ వర్షం కురిసింది.పాడేరు పట్టణాన్ని చినుకు చినుకు కు గ్యాప్ లేకుండా ఈదురు గాలులు మధ్య కుండ పోతగా వర్షం కురిసింది.దీంతో ఒక్క సారిగా పట్టణంలో పలు చోట్ల భారీ వృక్షాలు,విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. పట్టణంలో ఉన్న జి సి సి కార్యాలయం సమీపంలో ఉన్న సిల్వర్ చెట్టు రోడ్డుపై పడిపోవడంతో విద్యుత్ స్తంభం,వైర్లు తెగిపడ్డాయి.అలాగే మైదానం ప్రాంతం నుంచి వ్యాపారం నిమిత్తం పాడేరు వారపు సంతకు వచ్చి రోడ్డు ప్రక్కన పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనంపై చెట్టు పడటంతో వాహనం పూర్తిగా ధ్వంసం అయింది.ఎదురు గాలులతో ప్లెక్సీ బో గాలికి కొట్టుకు పోయాయి. రోడ్డు పై చెట్టు కూలడంతో వాహనాలు రాకపోకలు స్తంభించాయి. అలాగే తలారిసింగి వద్ద భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోయి వాహనాలు రాకపోకలు స్తంభించాయి పోయాయి.అలాగే పాడేరు నుంచి జి.మాడుగుల వెళ్లే మార్గ మధ్యలో డీ.గొండూరు రహదారిపై భారీ వృక్షం కూలిపోవడంతో ఆ రహదారిపై వాహన రాకపోకలు స్తంభించుకు పోయాయి.పాడేరు ఫారెస్ట్ కాలనీ ప్రాంతంలో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అలాగే గుత్తులపుట్టు నుంచి 132 కెవి నుంచి ప్రధానంగా విద్యుత్ సరఫరా అయ్యే లైన్ ల్లో నాలుగు విద్యుత్ స్తంభాలు భారీ వర్షం కారణంగా నష్టం కావడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షాలను తొలగించే పనుల్లో విద్యుత్ శాఖ,రెవెన్యూ,అర్ అండ్ బి అధికారులు,సిబ్బంది నిమగ్నమై ఉన్నారు.భారీ వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని,తెగిపడిన విద్యుత్ వై ర్ల ను తొలగించి స్తంభాన్ని తీస్తూ వైర్లను సారి చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించే పనుల్లో విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది నిమగ్నమై ఉన్నారు.యుద్ధ ప్రాతిపదికన ఫిద్యుత్ సరఫరా పునరుద్దరణకు విద్యుత్ సిబ్బంది శ్రమిస్తున్నారు. రోడ్డుపై కూలిన భారీ వృక్షాలను తొలగించి వాహన రాకపోకలు పునరుద్దరణకు అన్ని చర్యలు సంబంధిత అధికారులు సిబ్బంది నిమగ్నమయ్యారు.ఈ భారీ వర్షానికి పాడేరు పట్టణం అంతా విద్యుత్ సరఫరా లేక అంధకారంలో ఉంది. శుక్రవారం పాడేరు వారపు సంత కావడంతో ఈ భారీ వర్షానికి వారపు సంత అతలాకుతలం మారింది. రోడ్డుకు ఇరువైపులా వేసిన కాయగూరలు దుకాణాలు ఈదురు గాలులకు వర్షానికి చెల్లా చెదురుగా పడిపోయాయి. పాతపాడేరు గ్రామంలో వారపు సంతకు సంబంధించిన నిత్యావసర సరుకులు స్టోర్ చేసే ఇంట్లోకి వర్షం నీరు వెళ్లడంతో సుమారు రెండులక్షల రూపాయలు విలువ గల నిత్యావసర సామాగ్రి తడిచి ముద్దయ్యాయి.పాడేరు ప్రాంతంలో ఎన్నడూలేని విధంగా సుమారు 20 నిమిషాలు పాటు పడిన ఈదురు గాలులు తో కూడిన భారీ వర్షంతో పట్టణంలో వర్ష'భీభత్సం సృష్టించగా ఇదే వర్షం ఒక గంటపాటు పడితే పాడేరు లో హుదూద్ లా అన్ని చెట్లు,విద్యుత్ స్తంభాలు కూలీ అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉండేదని ప్రజలు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి భయాందోళనకు గురయ్యారు.

## గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధనలు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



యేసుక్రీస్తు శిలువ వేయబడిన రోజుకు గుర్తుగా గుడ్ ఫ్రైడే కార్యక్రమం అన్ని ప్రాంతాల్లో చర్చి ల్లో ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. జడ్డంగి గ్రామంలో వందేళ్ల చరిత్ర గల సేయింట్ పీటర్ లూథరన్ చర్చి లో పాస్టర్ ఎన్. ప్రవీణ్ కుమార్ క్రీస్తు సందేశాన్ని తెలిపారు. ఏడు మాటలను వివరించారు. త్యాగం, క్షమాపణ, ప్రేమ, మోక్షంకు గుడ్ ఫ్రై డే ఒక పవిత్రమైన దైవ కార్యక్రమమని ప్రవీణ్ కుమార్ అన్నారు

## నేడు వికలాంగుల సహాయక పరికరాలు పంపిణీ

### చింతపల్లి జికే వీధి కొయ్యూరు మండలాల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి -ఎంపీపీ కోరాబు అనుషా దేవి, ఎంపీడీవో యు ఎస్ వి.శ్రీనివాసరావు



చింతపల్లి, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

చింతపల్లి జికె వీధి, కొయ్యూరు మండలాల పరిధిలోని అర్హులైన వికలాంగులకు అవసరమైన వివిధ సహాయక పరికరాలు గుర్తింపు కోసం అంచనా శిబిరం ఈరోజు 19 తేదీ ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల ప్రజా పరిషత్ చింతపల్లి నందు నిర్వహించబడును. వికలాంగులకు ఉచితంగా అందించే సహాయ పరికరాలు గుర్తింపు అంచనా శిబిరము నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎంపీపీ కోరాబుఅనూష దేవి ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు ఈ శిబిరంలో అర్హులైన వికలాంగులకు అవసరమైన సహాయక పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. చెవిటి వారికి వినికిడి మిషిన్లు, అవయవ లోపం ఉన్నవారికి కృత్రిమ అవయవాలు, వీల్ చైర్లు ( 80% పైబడి అంగవైకల్యం కలిగిన వారికి ఎలక్ట్రిక్ వీల్ చైర్లు), మొదలగునవి వికలాంగులకు అందజేయ డం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి హాజరగు వికలాంగులు తమతోపాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డులను రిజిస్ట్రేషన్ కొరకు తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని మూడు మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## లకే కుటుంబం ధైర్యంగా ఉండాలి..

### కుటుంబాన్ని ఓదార్చిన రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఏప్రిల్18,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లగిశపల్లి గ్రామంలో లకే సింహాచలం పాత్రుడు వారి తల్లి మరణం చాలా హృదయ కన్నీటి తెప్పించే బాధాకరమైన విషయమని మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. పెద్దకర్మ సందర్భంగా లకే సింహాచలం పాత్రుడు స్వగృహానికి చేరుకొని లకే సింహాచలం పాత్రుడు, వారి తల్లికి నివాళులర్పించిన అనంతరం కుటుంబం ధైర్యంగా ఉండాలని లకే కుటుంబానికి మేము ఎప్పుడు అండగా ఉంటామని సింహాచలం పాత్రుడు తల్లి మరణం చాలా బాధాకరమైన సంఘటన అని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని ప్రగాఢ సంతప సానుభూతి తెలుపుతూ కుటుంబాన్ని ధైర్యం ఉండే విధంగా భగవంతుడు చూడాలని ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు హుకుంపేట మాజీ జడ్పిటిసి సుబ్బారావు, దారేల సర్పంచ్ పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ నాయుడు, మహేష్, రాజు, అప్పలరాజు, కామేష్, అరకు మాజీ సూపర్ జెడ్పిటిసి రమేష్ ,ఎంపీటీసీ వరలక్ష్మి, మాజీ సర్పంచ్ పొంగి సత్తిబాబు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ సర్టిఫికేట్ పొందాలి : జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు

పాడేరు,ఏప్రిల్18,ప్రభాతవార్త

పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఆంధ్ర ప్రదేశ్ వారి ఉత్తర్వులు ప్రకారం పూర్వపు తూర్పు గోదావరి జిల్లా మరియు పూర్వపు విశాఖపట్నం జిల్లా పరిధిలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషర్, మునిసిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఉపాధ్యాయులు బదిలీ నియంత్రణ చట్టం -2005 ప్రకారం మెడికల్ సర్టిఫికేట్ ద్వారా ప్రిఫరెన్షియల్ కేటగిరీ మరియు స్పెషల్ పాయింట్స్ పొందుటకు అర్హత ఉన్న పూర్వపు తూర్పుగోదావరి జిల్లా వారు ప్రభుత్వ హాస్పిటల్ కాకినాడ నందు, పూర్వపు విశాఖపట్నం జిల్లా వారు విశాఖపట్నం కెజిహెచ్ నందు తేదీ 24.04.2025 నుండి 26.04.2025 (3 రోజులు) మీ అనారోగ్య సంబందిత సర్టిఫికేట్‌లను చూపించి నూతన మెడికల్ సర్టిఫికేట్ పొందవలెనని జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్ నందు ప్రదానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయల యొక్క మెడికల్ చెకప్ చేయుంచుకొని సంబందిత డాక్టర్ నుండి మెడికల్ సర్టిఫికేట్ తీసుకున్నది మాత్రమే ప్రిఫరెన్సీయల్ కేటగిరి నందు సమర్పించవలెనని జిల్లా విద్యాశాఖాధికారి వివరించారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల హర్షం.. సంబరాలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఎస్సి వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం రాజపత్రం విడుదల చేయడం పట్ల శుక్రవారం రాజవొమ్మంగిలో జిల్లా యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు ఆధ్వరంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ను బుజ్జిబాబు కట్ చేసి పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి చిత్రపటాలకు పాలాభిషేకాలను చేశారు. ఈసందర్బంగా బుజ్జిబాబు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కు పోరాటం చేసిన ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ్ భాస్కర్ లకు యం. ఆర్. పి. ఎస్ తరుపున బుజ్జిబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ అమలు కోసం జైలు జీవితాన్ని గడిపిన మంద కృష్ణ మాదిగను మాజాతి ఉన్నంతకాలం స్మరించుకొంటామని బుజ్జి అన్నారు. ఈకార్యక్రమంలో బోడపాటి కామరాజు గుండెపల్లి జీవరత్నం, కాకాడ రాజేశ్వరి, మోర్త అరుణ, అయినవిల్లి ఏసురత్నం గోరంట్ల విజయ, ఖండేల నరసమ్మ, బొండాద ప్రేమకుమారి,చిన్నారులు, మహిళలు, యువకులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల రహదారులు సమస్యలు తీరేదెప్పుడో..

రాజవొమ్మంగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



దశాబ్దాలు గడుస్తున్నా ప్రభుత్వాలు మారుతున్నా గిరిజన గ్రామాలకు రహదారులు సమస్యలు తీరడం లేదు. జడ్డంగి.. కరుదేవ పాలెం రహదారి నిర్మాణానికి గత ప్రభుత్వంలో పంచాయితీరాజ్ ప్రాజెక్టు ద్వారా పనులు మొదలు పెట్టు మెటల్ వేసిన తరువాత ఆగిపోయింది. ఈరహదారి పూర్తి అయితే చికిలింత, అమినాబాద్, వంచంగి, మారేడుబాక గ్రామ పంచాయితీల పరిధిలో గల 25 గిరిజన గ్రామాల ప్రజలు సకాలంలో ప్రధాన రహదారికి చేరుకోవచ్చు. ఈగ్రామాల వారు జడ్డంగి పి. హెచ్. సి కి రావాలంటే 10 కి. మీ అద నంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంది. అత్యవసర వైద్య పరిస్థితులుల్లో ప్రభుత్వ వైద్యశాలకు రాకుండా ఏలేశ్వరం వెళ్లి ప్రవేటు వైద్యులను ఆశ్రయించి అప్పులు చేసి బిల్లులు చెల్లిస్తున్నారు. విద్య, వైద్యం, నిత్యవసరాలు, మండల కేంద్రానికి వెళ్ళాలన్నా ఈరహదారి అవసరం. కొండలింగంపర్తి.. జి. కొత్తపల్లి రహదారి రాళ్లు లేచి నడక దారికి కూడా కష్టంగా ఉందని సర్పంచ్ కొర్రాబు పద్మావతి అన్నారు. ప్రతీ వర్షాకాలంలో రహదారి మధ్యలో కాలువ పొంగి రెండు రోజులు బయట ప్రపంచానికి దూరంగా ఉంటున్నారు. చికిలింత.. పెదగర్రంగి గ్రామాల మధ్య రహదారి కూడా అంబులెన్సు వెళ్లలేని స్థితి ఉంది. చికిలింత.. పెదరెల్లంగిపాడు, దుర్గానగర్.. మద్దిబందల మీదుగా వణకరాయి గ్రామాలను కలిపే రహదారులు కూడా నడకదారులు మారాయి. మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు, కోసూరివారివీధి, జి. శరభవరం గ్రామాలవారు వంచంగి సచివాలయానికి రావాలంటే 30 కి.మీ ఒక వైపు ప్రయాణం చేయాల్సి ఉంది. జి.శరభవరం నుండి మారేడుబాక పంచాయతీ కేంద్రానికి వెళ్ళడానికి 6 కి. మీ అటవీ మార్గం గుండా రహదారి ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. తంటికొండ.. గింజర్తి రహదారి మధ్యలో కాలువపై వంతెన నిర్మించి రహదారి వేయాలి. ప్రతీ వర్షాకాలంలో ఎర్రంపాడు వద్ద కాలువ పొంగితే గింజర్తి, ఎర్రంపాడు గ్రామాలవారు ప్రధాన రహదారికి రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. రహదారులు సమస్యలు ఎప్పుడు తీరుతాయో అని గిరిజనులు ఎదురు చూస్తున్నారు.

## ఆదిమ తెగలు పూజించే దేవతలకు రిజిస్ట్రేషన్ కల్పించాలి: ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

చింతూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

చింతూరు మండలం రత్నాపురం గ్రామములో ఆదివాసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడి మురళి మాట్లాడుతూ 5వ షెడ్యూలు ప్రాంతాంలో ఆదివాసుల భూములకు ప్రభుత్వాలు ఏ విధంగా రెవెన్యూ పట్టాలు,రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు కల్పించారో, అదే విధంగా గొప్ప సంస్కృతి కలిగిన ఆదిమ తెగల పూజా విధానములో గ్రామ దేవతలు,ఇంటి పేరు మీద దేవతలు వివిధ సంస్కృతి, సాంప్రదాయాలు, భాషలకు రక్షణ కల్పించేందుకు ఆదిమ తెగల పూజారులకు పది వేల రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలని,వివిధ జిల్లాలలో ఆదిమ జాతుల వారి ఆచారాలు సంస్కృతి సాంప్రదాయాలు బయట ప్రపంచానికి తెలియజేసే అవకాశం కల్పించాలని కోరారు. పూజించే దేవతలను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసినట్లయితే ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించిన 342 ఆర్టికల్, 29 ఆర్టికల్ కు గుర్తింపు లభించినట్లు అవుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వాలు హిందువులకు, క్రిస్టియన్లకు ,ముస్లింలకు మతవ్యవస్థలకు కల్పించిన హోదాలను ఆర్థిక సహకారాలు 5వ షెడ్యూల్ ప్రాంతాలలో ట్రైబల్ వెల్ఫేర్ కమిషన్ శాఖ ద్వారా ఆదిమ తెగల పూజారులకు, వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్థిక సహకారం ఇచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీస్తున్న డీఎస్సీ 2025లో జీవో నెంబర్ 3ని అమలు చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏజన్సీ ఏరియాలో డిఈడి, బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు చాలామంది నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని కావున ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేకమైన జీవో ద్వారా డీఎస్సీ ని నిర్వహించాలని, పోలవరం నిర్వాసితులకు అమరావతి రాజధాని, భూములు కోల్పోయిన రైతులకు కల్పించిన రాయితీలే పోలవరం నిర్వాసితులకు కల్పిస్తే బాగుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండలం సంక్షేమ పరిషత్ ప్రచార కార్యదర్శి పోడియం లక్ష్మణరావు, వంజం రామారావు, వంజం సుబ్బా రావు మడకు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బోధనలో ఆమె ఒక ' సుజ్ఞాన రత్నం '

### ఉద్యోగ విరమణ పొందిన హెచ్‌ఎంకు ఘన సన్మానం



కొయ్యూరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త

విద్యార్థులకు విద్యా బోధన అందించడంలోనూ, అలాగే వ్యక్తిగతంగా తన కుటుంబాన్ని ఉన్నత స్థితిలో నడిపించడంలోనూ ఆమె ఒక ' సుజ్ఞాన రత్నం ' అంటూ ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, గిరిజన ఉద్యోగుల సంఘం నేతలు, పలువురు హెచ్‌ఎంలు కొనియాడారు. మండలంలోని రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం సాహసం సుజ్ఞానరత్నం ఉద్యోగ విరమణ పొందనుండడంతో శుక్రవారం పాఠశాలలో హెచ్‌ఎం గోపాల్, సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి సన్మాన గ్రహీత సాసుం సుజ్ఞానరత్నం, సీదరి సన్యాసి రావు దంపతులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, హెచ్‌ఎంలు, పలువురు ఉపాధ్యాయులు, హెచ్‌డబ్ల్యుఓలు సన్మాన గ్రహీత సుజ్ఞానరత్నం విధి నిర్వహణలో అవలంబించిన సక్రమ తీరును, కుటుంబ పోషణలో భాగంగా తన పిల్లలను ఉన్నత స్థానాలను అధిరోహించేలా పెంచిన తీరును కొనియాడారు. అలాగే సన్మాన గ్రహీత సుజ్ఞాన రత్నం భర్త సిదరి సన్యాసిరావు ఆదివాసీ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. అటుపై దుస్సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు సుజ్ఞానరత్నం, సన్యాసిరావు దంపతులు మాట్లాడుతూ-తమను ఈ స్థితికి తీసుకువచ్చిన గిరిజన సంక్షేమ శాఖను, ఆదివాసీ సమాజాన్ని ఎన్నడూ మరవలేమని అన్నారు. రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, హెచ్‌ఎంలు ఎస్ బి వి మూర్తి, దేవేశ్వరరావు, దట్టెం మురళి తదితర హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, హెచ్ డబ్ల్యుఓలు, ఇతర శాఖల సిబ్బంది, సుజ్ఞానరత్నం సన్యాసిరావు దంపతుల కుటుంబీకులు, స్థానికులు పాల్గొన్నారు.

## వైభవంగా ముత్యాలమ్మ ఉత్సవ రాట ప్రతిష్ట



చింతపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ముత్యాలమ్మ ఆలయంలో భక్తులు వైభవంగా ఉత్సవ రాటను ప్రతిష్టించారు. గంధామవాస్యకు ముందు ఈనెల 24 నుంచి 27 తేదీ వరకు అమ్మవారి జాతర నిర్వాహణకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తున్న విషయం పాఠకు లకు తెలిసిందే. జాతర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు సన్నాయిమేల తాళాలతో ఉత్సవ రాటను ప్రతిష్టించారు. ఆనంతరం జాతర నిర్వాహణపై ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో చర్చించి ప్రణాళికను సిద్ధం చేశారు. జాతర నాలుగు రోజులు అమ్మవారి ఆలయం వద్దకు దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండగా తాత్కాలిక మండపాలు, క్యూలైన్లు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ప్రతి రోజు ప్రత్యేక పూజలతోపాటూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనుషదేవి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పసుపు లేటి వినాయకరావు. ఉత్సవ కమిటీ కార్యదర్శి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు. వర్తకసంఘం ఆధ్యక్షుడు జోగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రమణ, కమిటీ నాయకులు తాడి రమణ, ఆర్చకుడు జగన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లోయలోకి దూసుకుపోయిన పర్యాటకుల కారు..

### తృటిలో తప్పిన ఘోర ప్రమాదం.. స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డ పర్యాటకులు..



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో బూసి పుట్టు పంచాయితీ తుడుము రాయి గ్రామ సమీపంలో శుక్రవారం పర్యాటకుల కారు అదుపుతప్పి లోయలోకి దూసుకుపోయింది. అయితే ఈ ప్రమాదంలో ముగ్గురు పర్యాటకులు స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విశాఖలోని గాజువాక ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు పెదబయలు మండలం తారాబు జలపాతం చూసేందుకు శుక్రవారం ఉదయం ఎపి39ఆర్ టి 2689 నెంబర్ గల కారులో విశాఖ గాజువాక నుండి తారాబు జలపాతం వైపు బయలుదేరారు. తుడుమురాయి గ్రామ సమీపంలోకి వచ్చేసరికి ఒక్కసారిగా కారు అదుపుతప్పి లోయలోకి పల్టీలు కొట్టుకుంటూ దూసుకుపోయి బోల్తా పడింది. సంఘటనను చూసిన స్థానికులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన కారులో గాయాలతో ఉన్న ముగ్గురు ప్రయాణికులను బయటకు తీశారు. దీంతో ముగ్గురు యువకులు స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. అనంతరం ఆ ముగ్గురు యువకులు భయంతో సంఘటన స్థలం నుండి పరారయ్యారు. కారు మాత్రమే సంఘటన స్థలంలో ఉందని అతివేగమే ప్రమాదానికి కారణమై ఉంటుందని స్థానికులు అంటున్నారు.

## మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

### ప్రతి క్రైస్తవ మందిరంలో యేసు పలికిన ఏడు మాటలు -ఉద్వేగ భరితమైన క్రైస్తవ సహోదరీ సహోదరులు

చింతపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

చింతపల్లి మండలంలో ఉన్న వివిధ చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. క్రైస్తవ మందిరాలలో సహోదరీ సహోదరులు ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు.కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామంలో ఉన్న బియర్ షబా చర్చ్ మందిరంలో పాస్టర్, మర్రి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్, ఏసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహోదరి, సహోదరులకు దైవ సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు విశ్వాసులు, అధిక సంఖ్యలో పాల్గొని గుడ్ ఫ్రైడే, అంటే క్రైస్తవులు అత్యంత పర్వదినంగా చేసుకునే పండగల్లో గుడ్ ఫ్రైడే ఒకటి అని వారన్నారు. ఈ పండుగ సందర్భంగా విశ్వాసులు ప్రార్ధన మందిరంలో ప్రభువును స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు కల్వరి సిలువలో తన రక్తం చిందించడం వల్ల సర్వమానవాలికి విమోచనం కలిగిందని కడశిల్ప మందిర ప్రసంగికుడు (పాస్టర్) మర్రి ఆనంద్. అన్నారు. ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు రక్తం ద్వారా నే పాప విమోచన కలుగుతుందని, మానవాళి చేసిన పాపాల కోసమే ఆయన సిలువను మూసి సిలువలో మరణించాడని బోధించారు. యెహోవా శమ్మ, లే మెన్స్ ఇవాంజెలికల్ చర్చ్, చర్చ్ ఆఫ్ క్రైస్ట్, యుసి ఐ ఎం చర్చిలలో అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.



## ప్రమాదవశాత్తు ఆర్టికల్చర్ అసిస్టెంట్ మృతి



మాకవరపాలెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం జి వెంకటాపురం సచివాలయ పరిధిలోని ఆర్టికల్చర్ అసిస్టెంట్ పనిచేస్తున్న, రాజేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని అందించిన వివరాల ప్రకారం కోటఉరట్ల మండలం అన్నవరం గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదంలో రాజేష్ మృతి చెందినట్లు తెలిపారు. గ్రామంలో తాడిచెట్టు దగ్గర జరిగిన ప్రమాదంలో అదుపుతప్పి పడిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మండలంలో జి వెంకటాపురం సచివాలయ పరిధిలో పనిచేస్తున్న ఆర్టికల్చర్ అసిస్టెంట్ ( ఉద్యానవన) ఉద్యోగి అకస్మాత్తుగా ప్రమాదవ సాతు మృతి చెందడం పట్ల మండలంలోని సచివాలయ పరిధిలోని ఉద్యోగులందరూ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. యువకుడు ఉత్సాహవంతుడు అతి చిన్న వయసులోనే ఇటువంటి ప్రమాదం జరిగి మృతి చెందడం పట్ల తోటి ఉద్యోగులు జీర్ణించుకో లేకపోతున్నారు.

## రాజయ్య పేటలో బోట్లు లైసెన్సులు పరిశీలన.!






నక్కపల్లి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మత్స్యకారుల భరోసా రాజయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి రాజయ్యపేట సచివాలయం స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ త్రినాథ్, నాగమణి కూటమి నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం సముద్రపు తీరాన సీసీ బోట్లు ఎంసి బోట్లు, లైసెన్స్‌లు పరిశీల న చేశారు. ఈ నెల 26 తేదిన మత్స్యకారులు అకౌంట్లోకి 20000 రూపాయలు వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు స్థానిక కూటమి నాయకులు, మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు,టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, వాసుపల్లి శివ, వాసుపల్లి రాము, మైలపల్లి ప్రసాద్, సత్యారావు, చోడిపల్లి రాంబాబు, జనసేన పార్టీ నాయకులు బొంది గుర్రన్న, పిక్కి చిన్నారి, పిక్కి కిరణ్, గోసల అంజి, పిక్కి కోటి, అప్పలరాజు, మైలపల్లి నల్ల, కాశి, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర మంత్రి వర్గం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి





నక్కపల్లి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం, డిఎల్ పురం ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి ఈనెల మూడవ తేదీన రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిన విషయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన డిఎల్ పురం ప్రాంతంలో పోర్ట్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని మొత్తం పరిశీలించారు. అనంతరం డి ఎల్ పురం మత్స్యకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కె.లోకనాథం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గం ఏకపక్షంగా మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు డిఎల్ పురం ప్రాంతంలో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం పూర్తిగా చట్టవ్యతిరేకంగానే అవుతుందన్నారు. ఈ ప్రాంతంలో మత్స్యకారుల యొక్క అభిప్రాయం, జీవనోపాధిని, మనోభావాలను దృష్టిలో పెట్టుకోకుండా ఈ రకంగా కార్పొరేట్ కంపెనీకి 2. 9 కిలోమీటర్లు సముద్ర తీరాన్ని అప్పగించి పోర్టు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. బంగారయ్యపేట, డి.ఎల్.పురం, అమలాపురం, బోయపాడు, రాజయ్యపేట గ్రామాలలో ఉన్న వేలాది మంది మత్స్యకారులు మిట్టల్ క్యాప్టివ్ పోర్టు వల్ల మత్స్య వేట చేయడానికి అవకాశం లేక తీవ్రంగా నష్టపోతారు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డెక్కన్, హెటిరో రసాయన మందులు కంపెనీల వలన ఆ మందులు కంపెనీలు విడుదల చేస్తున్న వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో కలిసి మత్స్య సంపద నశించిపోయి వేట సాగక ఈ గ్రామాల ప్రజలు వలసలు పోతుంటే ఇప్పుడు శాశ్వతంగా వాళ్లకు వేట లేకుండా చేసి సముద్ర తీరాన్ని దూరం చేసి జీవన ఉపాధిని దెబ్బతీయడం కోసం ప్రభుత్వం ఈ క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది అనేది బహిర్గతం అని చెప్పారు. అభివృద్ధి, పరిశ్రమలు, పోర్టులు పేరుతో పేదల భూములు, సముద్ర తీరాన్ని కార్పొరేట్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం ధారాదత్తం చేస్తుందని, ఈ విధంగా చేయడం వలన రాష్ట్ర ప్రయోజనాలకు, దేశ రక్షణకు తీవ్రంగా విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మత్స్యకారుల యొక్క జీవనోపాధిని వారి యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని డిఎల్ పురం ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు పోర్ట్ ఏర్పాటు కొరకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరారు. మత్స్యకారుల జీవన ఉపాధి కొరకు డిఎల్ పురం, బోయపాడు ప్రాంతాలలో ఫిషింగ్ జెట్టీలు, ఫిష్ లాండింగ్ సెంటర్లో ఏర్పాటు చేయాలని, అర్హత కలిగినటు వంటి మత్స్యకారులందరకు రెండు సంవత్సరాల మత్స్యకార భరోసా 40,000 వెంటనే చెల్లించాలని కూటమి ప్రభుత్వం తమ హామీని, నిజాయితీని నిరూపించుకోవాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం రాజేష్ ,డిఎల్ పురం సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ, బొబ్బిలి,దేవుళ్ళు, చిరంజీవి, తాతాజీ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు శంకుస్థాపన



నక్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు వడ్డీ మెట్ట ప్రాంతం లో ఫీడర్ ఛానల్ కోసం మంజూరైన ఉపాధి హామీ పథకం పనులను మాజీ ఎంపీపీ, పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. నాలుగు లక్షల 93 వేల 224 రూపాయలతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందని సత్యనారాయణ చెప్పారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తుందని అన్నారు. పైలా విఘ్నేశ్వరుడు, అప్పలస్వామి, పైలా బుల్లబ్బాయి, సత్యనారాయణ, ఎల్లా చిరంజీవి, కొరిమి సూర్య గణేష్, సత్యనారాయణ ,పైల గణేష్, పెట్ల రమేష్ ,కృష్ణవేణి ,దుర్గా లక్ష్మీ, పార్వతి, పద్మ, లగుడు శైలజ, సత్యనారాయణమ్మ, నాగసూరి దొరబాబు, సఖి రెడ్డి రాము, నాగసూరి తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో శుభ శుక్రవారం

నక్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండలంలోని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో శుభ శుక్రవారం ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించారు ఉదయం 9 గంటల నుంచి అన్ని చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభించారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆయా చర్చిల్లో దైవ సేవకులు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు ఒక్కసారి గుర్తుకు చేసుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని జి.జగన్నాథపురం మొదలుకొని వేంపాడు, నెల్లిపూడి, సీతంపాలెం, నక్కపల్లి, కాగిత, జానకయ్యపేట, ఉపమాక, రాజయ్యపేట తదితర ప్రాంతాల్లో ఉన్న చర్చల్లో ఈ గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి క్రీస్తు సిలువ వేయబడిన పరిస్థితులను వివరించారు. మాసరాజు, స్టీవెన్ పాల్, ఐజాక్, వి.పరంజ్యోతితోపాటు పలువురు సేవకులు పాల్గొన్నారు.

## అరకులోయలో కుండపోత వర్షం



అరకులోయ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అరకులోయలో శుక్రవారం కొండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గంటకు పైగా భారీ వర్షం కురిసింది. దీంతో ఉక్క పోత వాతావరణం నుండి గిరిజనులు ఉపశమనం పొందారు. గత కొద్దిరోజులుగా అరకలోయలో మైదాన ప్రాంతాన్ని తలపించే విధంగా ఎండలు కాస్తుండడంతో వృద్ధులు, పిల్లలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ తరుణంలో కురిసిన కుండ పోత వర్షం తో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కాగా భారీ వర్షం కారణంగా మారుమూల ప్రాంతాల నుండి మండల కేంద్రానికి పలు పనుల నిమిత్తం విచ్చేసిన గిరిజనులు తిరిగి ప్రయాణంలో ఇబ్బందులు పడ్డారు. వర్షం వలన చెత్తాచెదారాలు రోడ్డు మీదకు వచ్చాయి. నేలబావులు నీటితో నిండుకున్నాయి.

## బెతెస్తా ఆధ్వర్యంలో ఘనంగా శుభ శుక్రవారం




హుకుంపేట, ఎప్రిల్ 18, ప్రభాతవార్త

శుభ శుక్రవారాన్ని మండల కేంద్రంలో క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వ హించారు. ఈ పండగాను. పురష్క రించుకుని మండల కేంద్రంలో బెతే స్థా ప్రార్ధన మందిరంలో క్రైష్ణవులు శుక్రవారం ఉదయం నుంచి ఉపవా సలు ఉంటూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కామయ్యపేట జంక్షన్ వద్ద బెతేస్థా చర్చి పాస్టర్ సాల్మన్రాజ్ ఆధ్వర్యంలో విశాఖప ట్నం సియోను మందిరం పాస్టర్ శివశంకర్ లాజరస్ (యాసిడ్ శివ) వారి సంఘం కలసి హుకుంపేటలో క్రీస్తు సలువతో భారీ ర్యాలీ చేపట్టా రు. శుక్రవారం ఉదయం నుంచి మండల కేంద్రంలో పలు వీదుల్లో తిరుగుతూ యేసు పిలువ. మరణం గురించి, సిలువలో యేసు ప్రభు పలికిన ఏడు బంగారు మాటల గురించి క్రైస్తవులకు వివరించారు. ఆనంతరం ప్రార్థనలకు వచ్చిన సూమారు 200 మందికి క్రైస్తవు లకు ప్రత్యేక ఆహారం ఏర్పాటు చేశారు. మరి కొన్ని చర్చల్లో 410 రోజుల పాటు ఉపవాసలు ఉంటూ ప్రతి రోజు ప్రార్థనలు నిర్వహించా రు. ఏపాపం చేయాని యేసు ప్రభు పాపుల కోసం సిలువలో మరణం పొంది ప్రజల కోసం కార్చిన రక్తం' గురించి సూర్తను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బెతేస్థా ప్రార్ధన మందిరం పాస్టర్ అమ్మ ఎస్తేరురా ణి, సంఘ సభ్యులు ఇస్తారు, చార్లె స్, మోహన్ రాజారావు, ఫిలిప్పు తదితరులు పాల్గొన్నారు.

## మొరాయించిన బూదరాళ్ళ ఆర్టీసీ బస్సు




కొయ్యూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

శుక్రవారం నర్సీపట్నం ఆర్టీసీ డిపోకు చెందిన నర్సీపట్నం- బూదరాళ్ల బస్సు తిరుగు ప్రయాణంలో దొడ్డవరం వద్ద సాంకేతిక లోపంతో ఆగిపోయింది. దీనితో ప్రయాణికులు ప్రత్యమ్నాయ మార్గాలను వెతుక్కో వలసి వచ్చింది. ఒకే బస్ సర్వీస్ గల మారుమూల రూట్ లకు డొక్కు బస్సులు నడపడం ఆర్టీసీ అధికారులు మానుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం వాహన రాకపోకలు ఉండే రూట్ లలో పాత బస్‌లు నడిపినా పర్వాలేదని, అంతే తప్ప, రోజుకు రెండు ట్రిప్పులు మాత్రమే సర్వీసులు గల మారుమూల రూట్లో నూతన బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఒకటో తరగతి ప్రవేశాలకు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి

### డీఈఓ అప్పారావు నాయుడు



అనకాపల్లి, ఏప్రిల్ 18, ప్రభాత వార్త

విద్యా హక్కు చట్టం ప్రకారం అనకాపల్లి జిల్లాలో అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటో తరగతిలో ప్రవేశాలకు గాను ఈనెల 19 నుంచి 26వ తేదీలోగా ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలని, ఏప్రిల్ 28 నుండి మే 15 వరకు ప్రవేశాలు జరుగుతాయని కమీషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్ సైట్ తో పాటు గ్రామ, వార్డు సచివాలయాలు, మండల వనరుల కేంద్రాల ద్వారా కుడా ఆన్లైన్ నమోదు చేసుకోవచ్చని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి, అనకాపల్లి గిడ్డి అప్పారావు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 18004258599, 9550787454 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## ఏకలవ్యలో ప్రవేశాలకు ఏప్రిల్ 30 ఆఖరి తేదీ

చింతూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

చింతూరు మండలం లక్కవరంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు ఈనెల 30వ తేదీ ఆఖరి తేదీ అని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్యలో ఆరో తరగతి ప్రవేశాల కోసం పరీక్షలు రాసి, అర్హతపొందిన అభ్యర్థుల వివరాలను ఇప్పటికే వెల్లడించారు. పాఠశాలలో విద్యార్థులు ఈనెల 21 నుంచి 30వ తేదీలోపు ప్రవేశం పొందవచ్చు అని తెలిపారు.

## మే 14 నుండి శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జ్ఞానాపురంలోని శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలను మే 14 నుండి 18వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.వి.ఎస్. సురేష్ బాబా తెలియజేశారు గతంలో మే నెల మూడో శని ఆదివారాల్లో రెండురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేవారమని ఈ ఏడాది నుండి భక్తుల సౌకర్యార్థం ఐదు రోజులపాటు వేడుకలు జరపదలిచామని తెలిపారు. మే 14న రాటోత్సవం, చాటింపు, 15,16తేదీల్లో సాంస్కృతికోత్సవాలు, 17తొలేళ్లు 18న వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయని పేర్కొన్నారు జాతరోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని ఆలయాన్ని అధునతన విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరిస్తామని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఉత్సవాలకు సంబంధించి కావలసిన సామాను కోసం టెండర్లు పిలిచామని చెప్పారు. సేవగరిడి, భక్తిగీతాలాపన, రేలరేలా జానపథం, ఇతరములకు శనివారం, మహా అన్నదానం, వంట సామాను సప్లయర్స్ కోసం 24వ తేదీ, ప్రేములతో బ్యానర్లకు మే 1వ తేదీ ఉదయం ఉదయం 9నుండి 11 గంటల్లోగా షీల్డ్ టెండర్లు ప్రథమ ధరావత్తుతో సమర్పించాలని చెప్పారు.ఉత్సవాలు విజయవంతం కోసం అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ డీవీఎస్ సురేష్ బాబా తెలిపారు.

## స్కూటీని ఢీకొన్న బొలెరో : ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



ఆనంతగిరి, ఏప్రిల్ 18, ప్రభాతార్త

మండలంలోని వెంకయ్యపాలెం-చిలకలగెడ్డ మధ్యలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఘటనస్థలంలోనే ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయ పడ్డాడు.. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. ఎన్ఆర్ పురం పంచాయితీలో వీఆర్ఏగా పనిచేస్తున్న జన్ని మచ్చయ్య (45), కె.లచ్చయ్యతో కలసి స్కూటీపై శృంగవరపుకోట వెళ్లి, తిరిగి స్వగ్రామానికి బయలుదేరగా.. వెంకయ్య పాలెం-చిలకలగెడ్డ గ్రామానికి మధ్యలోని అరకు వైపు నుంచి వస్తున్న బొలెరో వాహనం స్కూటీని బలంగా ఢీకొంది.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మచ్చయ్య ఘటన స్థలంలోనే మృతిచెందగా.. కె.లచ్చయ్య తీవ్రంగా గాయపడ్డాడు.. స్థానికులు సాయంతో క్షతగాత్రుడిని శృంగవరపుకోట ఆస్పత్రికి తరలించి, మెరుగైన వైద్య సేవలు నిమిత్తం విజయనగరం మీదుగా విశాఖ కింగ్జార్జ్ ఆస్పత్రికి తరలించారు.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు... జరిమానాలు




రాజవొమ్మంగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

శుక్రవారం సాయంత్రం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా చెక్ పోస్టు వద్ద జాతీయ రహదారిపై ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలను వేసినట్లు ఎస్.ఐ చిన్నబాబు వెల్లడించారు. ప్రతీ వాహనదారుడు వేగనియంత్రణ పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించారు. అపరిచితులకు వాహనాలను ఇవ్వవద్దని ఎస్. ఐ వాహనదారులకు సూచించారు. ఆటోలు, మేజిక్ లల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొరాదని అన్నారు. ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, ట్రైనీ ఎస్. ఐలు భాగ్యశ్రీ, బషీర్, కానిస్టేబుల్ అన్నపూర్ణ, ఏ.పి.ఎస్.పి. సిబ్బంది విధులను నిర్వహించారు.

## బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగధిపతిగా డా.ఎల్.మధు కుమార్

పాడేరు,ఏప్రిల్18,ప్రభాతవార్త



ఆదికవి నన్నయ యూనివర్సిటీ, కాకినాడ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి విభాగధిపతిగా డా. ఎల్. మధు కుమార్ నియమితులయ్యారు ఈ మేరకు సంబందించిన ఉత్తర్వులు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ప్రసన్న శ్రీ అందజేస్తూ విద్యార్థుల అభివృద్ధికి, యూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు విశ్వవిద్యాలయ ఉపకులపతి కి, రిజిస్ట్రార్ మధు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం నిష్ఠతో పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వాహనదారులపై స్పెషల్ డ్రైవ్

కసింకోట ఏప్రిల్ 18, ప్రభాతవార్త

వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ టు హింసినాహ గురువారం రాత్రి మండలంలోని అచ్చర్ల రోడ్డులో, నర్సింగపల్లి జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఈ నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మద్యం అక్రమ రవణాలకు పాల్పడితే జైలుకెళ్ళవలసి వస్తదని వాహనదారులను హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్లు, స్వీట్ బెల్టులు ధరించి వాహనాలను నడపలన్నారు. తనిఖీలలో భాగంగా మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 11 మందిపై కేసు నమోదు చేశామని కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐ అల్లు స్వామినాయుడు, ఎస్సై పి. మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

గరుగుబిల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండలంలోని శిబాబు గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు విధులు సరిగా నిర్వహించగా సకాలంలోకి గ్రామ సచివాల యంకి హాజరు కాక, సమస్యల కొరకు ఏ ఫిర్యాదు ఇచ్చిన స్పందించలేదని తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు బొంగు నారాయణ స్వామి, పళ్ళ సింహాచలం నాయుడు తెలిపారు. కొన్ని సమస్యలపై గురువారం పార్వతీపురం కార్యాలయంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారి కొండలరావుకు ఫిర్యాదు చేశారు. ఇతనిపై వచ్చిన అభియోగాలకు విచారణ చేపట్టనున్నట్లు డిపిఓ తెలియజేశారని తెలుగుదేశం పార్టీ ప్రతిని తెలిపారు.

## కురుస్తున్న అకాల వర్షాలు నవధాన్యాలు చల్లుకోవాలి

పాచిపెంట, ఏప్రిల్ 18.ప్రభాతవార్త



వేసవి కాలంలో అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలుకు రైతులు దుక్కులు దున్ని నవధాన్యాలు చల్లుకుంటే నేల సారవంతమవుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవధాన్య విత్తనాలు సాధారణ పచ్చిరొట్ట విత్తనాల కంటే మెరుగ్గా నేల లోపల మరియు నేల బయట జీవ వైవిధ్యాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడుతూనే నేలను సారవంతం చేస్తుందని కాబట్టి రైతులందరూ నవధాన్యాలను తప్పకుండా చల్లుకోవాలని సూచించారు. ఎల్ టు విజయ్ ఐ సి ఆర్ పి సుమలత మరియు ప్రకృతి సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తి నిర్మూలనలో డ్రైడే ఉత్తమ పద్ధతి

పార్వతీపురం,ఏప్రిల్18, ప్రభాతవార్త



దోమల వ్యాప్తి నిర్మూలించడానికి డ్రైడే అందరికీ అనువైన, సులభమైన, ఉత్తమమైన పద్ధతి అని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. వెంకంపేట గ్రామంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పర్యవేక్షణ చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉన్న ప్రదేశాలు, పాడైన, నిరుపయోగంగా ఉన్న కుండీలు, టైర్లు, రుబ్బురోళ్ళు, ప్లాస్టిక్ కప్పులు లలో నీటి నిల్వలు గుర్తించి పారబోయించారు. దోమల లార్వా పెరగడానికి అనువుగా ఉన్న ప్రదేశాలను గ్రామంలో గుర్తించి వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో వైద్య సిబ్బంది మొబైల్ ఫోన్ ద్వారా అప్లోడ్ చేయడం జరిగింది. పంచాయతీ సిబ్బందితో కలిసి తదుపరి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, వైస్ ఎంపిపి ఎస్. జగన్నాథం, సూపర్వైజర్ జయగౌడ్,ఏఎన్ఎం జిఎం రత్నం,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## -డిప్లాయ్మెంట్ రద్దు చేయాలి
### రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర ఎన్.జి.ఓ. ఉపాధ్యక్షులు డి.వి.రమణ

కొత్తవలస, ఏప్రిల్18, ప్రభాతవార్త



మండలంలో కొత్తవలస తాలూకా యూనిట్ సర్వ సభ్య సమావేశంలో తాలూకా అధ్యక్షులు జె.వి. ప్రసాద్. అధ్యక్షతన జరిగిన మీటింగ్‌లో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఎన్.జి.ఓ. ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. రమణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వివిధ కేటగిరి ఉద్యోగులు రీ డెప్లాయ్ మెంట్ రద్దు చేయాలనీ., ఇప్పుడు పని చేస్తున్న సీనియర్ ఎ. ఎన్. ఏమ్కి కౌన్సిలింగ్ నిర్వహించి ఖాళీ లను భర్తీ చేసి, సచివాలయం హెల్త్ సెక్రటరీ లు గ్రేడ్ -11 ఏ. ఎన్ ఏమ్స్. గా ప్రొమోషన్స్ లిస్ట్ జిల్లాలు వారీగా తయారు చేయాలనీ డిమాండ్ చేసారు. తాలూకా సెక్రటరీ శ్రీను, ట్రేసురెర్ కృష్ణరావు. భాగ్యలక్ష్మి, స్వర్ణ లత, ఈశ్వరరావు, కళావతి, సూర్యారావు, సత్యారావు వెంకట రమణ శంకరరావు లు పాల్గొన్నారు.

## ఒకే సారి మూడు ఉద్యోగాలు సాధించిన జరజాపుపేట యువకుడు

నెల్లిమర్ల, ఏప్రిల్ 18, ప్రజాతవార్త



నేటి పోటీ ప్రపంచంలో ఒక ఉద్యోగం సాదించడమే గొప్ప అనుకుంటున్న పరిస్థితిల్లో నెల్లిమర్ల నగర పంచాయితీ జరజావుపేట గ్రామానికి చెందిన తాలాడ గోపాలకృష్ణ(గోపి) ఒకే సారి మూడు బ్యాంకు ఉద్యోగాలు సాదించి మిగిలిన యువకులకు స్ఫూర్తిగా నిలిచాడు. గోపాలకృష్ణ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో లోకల్ బ్యాంకు ఆఫీసర్ (ఆంధ్రప్రదేశ్)గా ఉద్యోగం సాదించడంతో పాటు తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో క్లర్క్ ఉద్యోగం, అలాగే కర్ణాటకలో కెనరా బ్యాంకు క్లర్క్‌గా కూడా ఉద్యోగాలు సాదించాడు. గోపాలకృష్ణ చింతలవలన ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి గత కొంత కాలంగా బ్యాంకు ఉద్యోగాల సాదనకు తర్ఫీదు పొందాడు. ఈయన తండ్రి తాలాడ శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా చిన్నాన్న, ఉపాధ్యాయుడు తాలాడ మహేష్ సంరక్షణలో ఉన్నాడు. తల్లి లక్ష్మి గృహిణి. మూడు బ్యాంకు ఉద్యోగాలు సాదించి యువతకు స్ఫూర్తిగా నిలిచిన గోపాలకృష్ణను గ్రామానికి చెందిన నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు పలువురు కౌన్సిలర్లు గ్రామ, పెద్దలు ఉపాధ్యాయులు అభినందించారు.

## నేషనల్ హెరాల్డ్ అంశం: సోనియా, రాహుల్ దిష్టిబొమ్మ దహనం

పార్వతీపురం, ఏప్రిల్18, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నేషనల్ హెరాల్డ్ కుంభకోణంపై భారతీయ జనతా పార్టీ యువ మోర్చా విభాగం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. శుక్రవారం బైపాస్ రోడ్ లోని బిజెపి కార్యాలయం వద్ద నేషనల్ హెరాల్డ్ కుంభ కోణానికి నిరసన తెలుపుతూ సోనియాగాంధీ రాజీవ్ గాంధీల దిష్టిబొమ్మలను దహనం చేస్తూ తమ నీరసన్ని తెలిపారు. యువ మోర్చా మన్యం జిల్లా అధ్యక్షలు సిరియాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులు ఈడి చార్జి సీటు దాఖలు చేసిందని అన్నారు. అందులో ఏ వన్ సోనియాగాంధీ ఎటుగా రాహుల్ గాంధీ లను పేర్కొన్నారని అన్నారు. ఇప్పటికైనా సోనియా రాహుల్ తన మొండి వైఖరి తప్పులను ఒప్పుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ తిరుపతి, పల్లెం కనకారావు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులను కలిసిన కమీషనర్ తారకనాధ్

నెల్లిమర్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీ నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎ.తారకనాధ్ శుక్రవారం నగర పంచాయితీ చైర్పర్సన్ బంగారు సరోజినిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణలను మర్యాద పూర్వకంగా వారి ఇళ్లకు వెళ్లి కలిశారు. నగర పంచాయతీ బౌగోళిక, ఆర్థిక పరిస్థితులను గురించి కొద్ది సేపు చర్చించారు. నగర పంచాయతీ అబివృద్ధికి సహకరించాలని కోరారు. వైస్ చైర్మన్ రామారావు తదితరులు కమీషనర్ తారకానాద్ను దుశ్శాలువతో సత్కరించారు. వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## అంగన్వాడీ కేంద్రంలో మందుబాబుల హల్‌చల్..

శృంగవరపుకోట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని కొట్టాం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఒక అంగన్వాడీ కేంద్రంలో బెల్టు షాపును ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు జోరుగా సాగిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే ఆపక్కనే మరోకటి నిర్మాణంలో ఉన్న సచివా లయంలో మందుబాబులు మద్యం సేవిస్తున్నట్లు సమా చారం. ఇటు బెల్టు షాపు వద్ద మద్యంను కొనుగోలు చేసి సచివాలయంలో మందుబాబులు మద్యం సేవిస్తు న్నారు. ఇక రాత్రి వేళ అయితే సచివాలయం వద్ద మందుబాబులు మద్యం సేవించి పెద్ద పెద్ద అరుపులుతో హల్ చల్ చేస్తున్నట్లు తెలుస్తోంది.అంగన్వాడీ,సచివాలయం పరిధిలో చాలా కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక మందుబాబులు వీరంగంతో చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నట్లు తెలుస్తుంది. సంభందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మన్నా చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

నెల్లిమర్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండలంలోని సీతారామునిపేట మన్నా చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ చర్చి పాస్టర్ స్టీఫెన్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు ముఖ్య అతిదిగా పాల్గొని శాంతి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ శాంతి యుత సమాజం కోసం ఏసుక్రీస్తు తన రక్తాన్ని చిందించి శిలువనెక్కారని వివరించారు. ఏసు క్రీస్తు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రేమతో జీవించాలని అన్నారు. పేదలకు సహకరించాలని సూచించారు.

## కేంద్ర మంత్రికి అభినందనలు...



శృంగవరపుకోట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

టీడీపీ పార్టీ యువ నాయకులు కేంద్ర పౌరవిమానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి 2025 గాను యంగ్ గ్లోబల్ లీడర్ గా గుర్తింపు పొందారు. ఈమేరకు ఎస్.కోట టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్.నాయుడు శ్రీకాకుళంలో ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు వ్యక్తి అయిన యువ నాయకుడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఇలాంటి ఘనత సాధించడం గర్వకారణమని ఆయన ఈసందర్భంగా కొనియాడారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దడమే లక్ష్యం

బొబ్బిలి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



పేద విద్యార్థులను నిలుపుల తీర్చిదిద్దరమే సత్య సాయి జూనియర్ కళాశాల ప్రధాన ఉద్దేశం అని కళా శాల వ్యవస్థాపక అధ్యక్షులు చింత అప్పారావు అన్నారు. శుక్రవారం ఇటీవల విలువ ఇంటర్ ఫలితాల్లో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందన సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ దీటుగా కళాశాలలో ఇంటర్ విద్యను అందిస్తున్నామని చెప్పారు బైపిసి విభాగంలో తనుజ 980 మార్కులు సాధించి పట్టణానికే టాపర్గా నిలిచిందని తెలిపారు అలాగే బైపిసి మొదటి సంవత్సరం ఫలితాల్లో తనుజ 432 మార్కులు ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో పూజిత నాలుగు 64 సింధుజ నాలుగు 62 గీత మాధురి 4 60 అక్షయ 4 6 మార్కులు సాధించడంతో వారిని అభినందించారు వచ్చే ఏడాది కూడా ఏ స్థాయిలో ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీ నియమించుకొని విద్యార్థులకు అన్ని రకాలుగా తరఫుదిస్తున్నామని చెప్పారు ప్రిన్సిపాల్ బి వంశీ డిం చిన్నం నాయుడుతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కురుపాంలో గుడ్ ఫ్రైడే వేడుకలు



కురుపాం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కురుపాం రావాడ రోడ్డు జంక్షన్ కూడలిలో ఉన్న గుడ్ సమారిటన్ లూథరన్ చర్చి, దొనక వీధిలో ఉన్న ఇమ్మానీయేలు లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ డి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రై డే కార్యక్రమం జరిగింది. ఏసుక్రీస్తు మానవుల రక్షణార్థం సిలువలో పలికిన ఏడు మాటలు ప్రాముఖ్యతను ఒక్కొక్క మాటను సంఘ పెద్దలు, సభ్యులు వివరించారు. అధిక సంఖ్యలో క్రైస్తవ సహోదరుని, సహోదరులు చర్చికి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు డి. ప్రదీప్,డి. రాజరత్నం, డి.జాన్, డి. జయ కుమార్, కోట సుందర్ సుదర్శన్, రత్నమ్మ, సుధా, ఈశ్వరరావు, మజ్జిబాబు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా శ్యామలాంబ సంకల్ప ధ్యాన దీక్షలు

సాలూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



పదేళ్లుగా ఎదురుచూస్తున్న శ్రీ శ్యామలాంబ పండగ ఉత్సవాలు ఎటువంటి ఆటంకం కలగకుండా దిగ్విజ యంగా జరగాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్యాన అప్పారావు, బాలత్రివేణి దంపతులు ఆధ్వర్యంలో అ మ్మవారి సంకల్ప ధ్యాన దీక్షలు చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలో ఉన్న గొట్టాపు వీధిలో రేగు నీలకంఠేశ్వరరావు పద్మావతి నివాసంలో అమ్మవారి 174వ సంకల్ప ధ్యాన దీక్ష ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పిఎస్ఎస్ఎం బ్రహ్మర్షి భగవాన్ పత్రీజీ ఆశీస్సులతో శ్యామలంబ అమ్మవారి సంకల్ప ధ్యాన దీక్షలు దిగ్విజంగా జరుగుతున్నాయని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పార్టీ నియమ నిబంధనలకు లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు
### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు



కురుపాం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల విషయంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కమిటీ ఆదేశానుసారం పార్టీ యొక్క నియమ నిబంధనలకు లోబడి గ్రామ కమిటీల నుండి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, పార్లమెంట్, రాష్ట్ర స్థాయి కమిటీల నిర్మాణం పార్టీ ఎన్నికల నియమావళికి లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించడం జరుగుతుందని కురుపాం నియోజకవర్గ పరిశీలకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు తెలియజేశారు. శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలియజేసారు.

## మానాపురం చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

దత్తిరాజేరు,ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం ఆర్ సీఎం చర్చి నందు గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఆ చర్చి పాస్టర్ సల్వాటోరియన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు మరణం సమస్త మానవాళికి పాప పరిహా రార్థమని సమాజం కోసం ఏసుక్రీస్తు తన రక్తాన్ని చిందించి సిలువనిక్కారని వివరించారు అనంతరం ఏసుక్రీస్తు పురవీధుల్లో సిలువను ఊరేగించారు. చుట్టుప్రక్కల అనేకమంది ఏసుక్రీస్తు భక్తులు ఇందులో పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

మక్కువ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

గుడ్ ఫ్రైడేను మండల కేంద్రంలో గల ఆర్సిఎం చర్చి లో ఘనంగా నిర్వహించారు. సంఘస్తులు క్రీస్తుప్రభు 41 రోజులు ఉపవాసంతో ఉండి ప్రార్థన చేస్తూ శ్రమలను భవిస్తూ పవిత్ర శుక్రవారం సిలువపై భూమికి, ఆకాశానికి మధ్య వేలాడుతూ నిట్ట మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తన ప్రాణాన్ని విడిచిపెట్టియున్నారు. విచారణ గురువు ఫాదర్ వి.మరియదాసు ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుకలను నిర్వహించారు.

## భూ సమస్యలపై సోమవారం ధర్నాలో పాల్గొనాలి

మక్కువ ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శుక్రవారం మక్కువ మండలం సంబరలో గిరిజన సంఘం మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలపై ఏప్రిల్ 21వ తేదీ సోమవారము కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమం లో భూ సమస్యలు ఉన్న గిరిజనులు పేదలు, దళితులు అందరూ పాల్గొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంగు నాయుడు మాట్లాడు తూ జిల్లాలో రెవెన్యూ అధికారులు భూ సమస్యల సక్రమంగా పరిష్కారం చేయడం లేదని జిల్లాలో భూ సమస్యలు పరిష్కారం కాకపోవడం వలన గిరిజనులు దళితులు పేదలు నష్టపోతున్నారని ఆయన అన్నారు.

## 516 జాతీయ రహదారి బైపాస్‌లో భూములు కోల్పోతున్న రైతులు
### 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

లక్కవరపుకోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పెందుర్తి నుంచి ఎస్ కోట వరకు 516.బి. జాతీయ రహదారికి సంబంధించి రోడ్డు పనుల్లో భూములు కోల్పోతున్న కొత్తవలస ఎస్.కోట రైతన్నలు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శృంగవరపు కోట నియోజకవర్గం శాసన సభ్యులు కోళ్ల లలిత కుమారి అలాగే రికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజుకి శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధ రాజ్ రాంబాబు బైపాస్ భూభాదితపోరాట కమిటీ కన్వీనర్ మద్దిల రమణ పోరాట కమిటీ కో కన్వీనర్ గొంపా కృష్ణమూర్తి మాట్లాడుతూ బైపాస్ రోడ్డు ఆవశ్యకత శృంగవరపుకోటకైతే అవసరం తేలేదు అయినప్పటికీ కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం అలాగే కేంద్ర మంత్రుల భూముల పక్క నుంచి బైపాస్ రోడ్డు తీసుకెళ్లి వాళ్ళ యొక్క భూమికి రేటు పెంచడం కోసం పేద రైతుల పొట్ట కొట్టడం సరికాదు ప్రస్తుతం విశాఖ టు అరకువెళ్లే రోడ్డు ఏదైతే ఉందో ఆ రోడ్డు వెడల్పు చేస్తే సరిపోతుంది భూమి కూడాప్రభుత్వంకొనవలసిన అవసరం లేదు సిహెచ్ ముత్యాలు ఎన్ స్వామి నాయుడు కే సూర్జం కె నాయుడు వి జైబాబు పి రమణ పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త



## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

గరివిడి ఏప్రిల్,18 ప్రభాతవార్త

స్థానిక బాప్టిస్ట్ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే ని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.క్రీస్తు మరణాన్ని జ్ఞాపకం చేసుకొని ఆయన శిలువ పై మరణించే ముందు పలికిన ఏడు పలుకులు ముఖ్య ప్రసంగీకులు ఫాస్టర్ జాన్ బాబు వివరించారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ రెవరెండ్ దాసుబాబు కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోర్ అల్లాయిస్ పరిశ్రమలో అగ్నిప్రమాదాలపై అవగాహన

గరివిడి ఏప్రిల్,18 ప్రభాతవార్త



మండలంలోని దువ్వాము పంచాయతీ పరిధిలో గల మోర్ అల్లాయిస్ పరిశ్రమలో శుక్రవారం అగ్నిప్రమాదాలపై చీపురుపల్లి అగ్నిమాపక శాఖ అధికారి డి.హేమ సుందర్ కార్మికులు, ఉద్యోగు లకు అవగాహన కల్పించారు. 40 శాతం కార్మికులు ఫైర్ డిపార్ట్మెంట్ నుండి మూడు రోజులు శిక్షణ తీసుకోవాలని ఆయన కార్మికుల కు సూచించారు. ప్రధానంగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ఫైర్,మెటల్ ఫైర్స్, ఓవర్ హీటింగ్ ఫైర్స్ వంటి వాటిపై యాజమాన్యంకి పలు సూచనలుచేశారు. మాక్ డ్రిల్ ప్రతీమూడు నెలలకు ఒకసారి చేయాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది, మోర్ అల్లాయిస్ పరిశ్రమ కార్మిక,ఉద్యోగులు, యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా. శివ నాగజ్యోతి

పార్వతీపురం, ఏప్రిల్18, ప్రభాతవార్త



జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా.శివ నాగజ్యోతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అలాగే మీరు కూడా ప్రజలకు అందు బాటులో ఉండి మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందించాలని అన్నారు.

## పెట్రోల్ బంక్ వద్ద అగ్నిప్రమాదాల నివారణ: మాక్ డ్రిల్

సాలూరు, ఏప్రిల్18, ప్రభాతవార్త



అగ్ని మాపక వారోత్సవాలు భాగంగా పట్టణంలో ఉన్న ఆరిశెట్టి గున్నయ్య గుప్తా పెట్రోల్ బంక్ వద్ద అగ్ని మా పక అధికారి కె రాజారావు ఆధ్వర్యంలో ఫైర్ ఏక్సడెంట్లు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ప్రకాష్, సీతారాం,రమేష్, సింహచలం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి..

గజపతినగరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిప్పాడ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు... ప్రైవేటు పాఠ శాలలు వద్దు అనే నినాదంతో బడిబాట ప్రచార రథం ద్వారా భారీ ర్యాలీ గజపతినగరం, పలు గ్రామాల్లో చేపట్టారు. ఈ ర్యాలీని మండల విద్యాశాఖ అధికారి యస్. విమలమ్మ ప్రారంభించారు. ఆమె కూడా ర్యాలీలో పాల్గొని ఇంటింటికి ఉపాధ్యాయులతో కలిసి వెళ్లి ప్రభుత్వ బడిలో మీ పిల్లల్ని చేర్పించాలంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ లెంక స్వామి నాయుడు, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రామ సూర్యారావు

రామభద్రపురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాడంగి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఈ.రామసూర్యా రావు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక పెట్రోల్ బంకు వద్ద మాక్డ్రిల్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అగ్నికి ఆహుతవుతున్న గ్యాస్ సిలెండర్ను ఎలా ఆపాలో చేసి చూపించారు. అలాగే ఈ అగ్ని ప్రమాదాలపై వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే వ ఎహిళలు గ్యాస్పొయ్యి వంటచేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎల్పీజీ గ్యాస్ వాడకం అయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయాలని, మండుతున్న స్టవ్లో కిరోసిన్ వేయరాదని, వంటగదిలో డీజిల్, పెట్రోల్ అదనపు సిలెండర్లు ఉంచరాదని తెలిపారు. ఇంటి నిర్మాణాల్లో ఐఎస్ఐ మార్కు కలిగిన ఎలక్ట్రికల్ వైరింగ్ మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగితే ఎల్లప్పుడు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణలో తీస ఏకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఎల్ఎఫ్వ సీహెచ్కి.రమణ, డీవోపీ అప్పలరాజు, ఫైర్మేన్లు సిద్దాబత్తుల రవికుమార్, రామారావు, బి. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల మృతిని రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని
### వైసీపీ పార్టీ ప్రయత్నించడం సిగ్గుచేటు: ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



తిరుమలలో ఆవుల మృతిని రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని ప్రయత్నించిన నీచపు పార్టీ వైసీపీ అని శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం లక్కవరపుకోటలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..వైసీపీ రోజు రోజుకి సమాజంలో కరోనా వైరస్ మాదిరిగా మారిపోయిందని, ప్రతి రోజు ఏదో అసత్య ప్రచారాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నదని కోళ్ల లలిత కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో ఈవో జవహర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి మధ్య జరిగిన ఆధిపత్య పోరుతో గోశాల నిర్వహణను గాలికొది లేశారని ఎమ్మెల్యే విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలిగించాలని ప్రయత్నిం చిన వారెవరైనా, దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానాలని లేదంటే ప్రజలు చెప్పులతో కొడతారని హెచ్చరించారు అధికారం లో వున్నప్పుడు ఏమి చేయక పోవడం వలన జరుగుతున్నా అనర్థాలను టీడీపీ పార్టీకి ఆపాదించి వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవాలని వైసీపీ నేతలు ఇలాంటి దిగజారుడు ప్రచారలకు తెగపడటం దుర్మార్గంగా ఆమె పేర్కొన్నారు.

## ఎస్.కోట టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బారు నిర్వహించిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



లక్కవరపుకోట మండల కేంద్రంలోగల టీడీపీ కార్యా లయంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, హౌసింగ్, పింఛన్లు, రోడ్లు, కాలువలు, వంటి పలు అంశాలపై ప్రజల నుండి వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి, వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించడం జరిగింది.

## సంక్షేమ విద్యా సహాయకులకు పదోన్నతి కల్పించాలి

కవిటి/కంచిలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర వెల్ఫేర్ ఐక్యవేదిక కార్యాచరణలో భాగంగా సంక్షేమ మరియు విద్యా ఉద్యోగులు సంఘం 161/2024 ఆధ్వర్యంలో సంక్షేమ విద్యా సహాయకులు (వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు) పదోన్నతులు కల్పించాలని కోరుతూ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. సచివాలయంలో మిగిలిన ఎంప్లాయిస్ మాదిరిగా తమకు కూడా సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్‌తో ప్రమోషన్ కల్పించమని నియోజకవర్గంలో కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట వెల్ఫేర్లు విన్నవించుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతామని తెలియజేశారు. రమేష్, రంగారావు, వాసు, వెంకటరావు, యాదవరావు, రమేష్, కర్ణరావు, నూకరాజు, రవిప్రకాష్ పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీల్లో హాసినికి ప్రథమస్థానం

కంచిలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త




శ్రీకాకుళంలో జరిగిన డ్రాయింగ్ పోటీల్లో హాసిని ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఉపాధ్యాయ సిబ్బంది పేర్కొన్నారు. శ్రీకాకుళం బాయ్స్ హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీల్లో కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన హాసిని తాబేళ్లను ఎలా రక్షించాలో డ్రాయింగ్ చేయడంతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## తెనాలి డబుల్ హార్స్‌కు అవార్డ్

టెక్కలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

తెనాలి డబుల్ హార్స్ గ్రూప్‌నకు మరో గౌరవించదగిన గుర్తింపు లభించింది. యూఆర్ఎస్ మీడియా మరియు ఆసియా వన్ మ్యాగజైన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 25వ ఆసియన్ బిజినెస్ అండ్ సోషల్ ఫోరమ్ కార్యక్రమంలో సంస్థకు ఇండియన్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ బ్రాండ్స్ అండ్ లీడర్స్ 2024-25 అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మునగాల మోహన్‌శ్యాం ప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా మునగాల మోహన్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఈ గౌరవం తెనాలి డబుల్‌హార్స్ కుటుంబానికి మాత్రమే కాక, మాతో కలిసిన ప్రతి వినియోగదారుడు, డిస్ట్రిబ్యూటర్, భాగస్వామి నమ్మకానికి అద్దం పడుతోందన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా గుడ్‌ఫ్రైడే

సీతంపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



సీతంపేట విచారణలోని కతోలిక క్రైస్తవ విశ్వాసులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు శిలువ మీద పడిన శ్రమలను అప్పటి కాలానికి తగినట్లుగా వేషధారణలతో ప్రదర్శించారు. కంబగూడ లొయోలా సెంటర్ నుంచి గొయిది ఫాతిమా మాత దేవాలయం వరకు 5 కిలోమీటర్లు పాదయాత్ర చేసుకుంటూ వెళ్లారు. పాపుల కొరకు తన రక్తం ధారబోసి శిలువతో యేసుక్రీస్తు మరణం పొందారని విచారణ ఫాదర్లు విద్యాసాగర్, శౌరిలు అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ ఝాన్సీ, సుదీప్త, పెద్దసంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## అవధానుల చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలి



ఆముదాలవలస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం,పాలవలస గ్రామాల మధ్య ఉన్న అవధానుల చెరువు నుంచి మట్టి తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీకాకుళం మండలం పొన్నాం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ మట్టి దందాను నడుపుతున్నట్లు చెబుతున్నారు. చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని తగిన పన్నులు చెల్లించి పనులు జరపాలి. అలా కాకుండా పగలు, రాత్రి అనే తేడాలు లేకుండా ఇష్టారాజ్యంగా జేసీబీలతో తవ్వకాలు చేపట్టి పొలాలను సర్వనాశనం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మట్టి, గ్రావెల్, కంకర, మెటల్ వంటివి రవాణా చేయాలంటే ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నెలకొల్పిన ఏజెన్సీకి తగిన పన్నులు చెల్లించి రవాణా చేయాలి. అలా కాకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తే తగిన అపరాధ రుసుం విధిస్తారు. ఈ నిబంధనలను పట్టించుకోని మట్టి దందాదారులు తనదైన శైలిలో కొత్త దందాకు తెర లేపారు. పాలవలస నుంచి లారీల ద్వారా మట్టిని తరలిస్తున్న క్రమంలో ఆముదాలవలస మండల మునగవలస జంక్షన్ వద్ద విశ్వసముద్రం ఏజెన్సీకి చెందిన సిబ్బంది లారీలు నిలుపుదల చేసి పన్నులు విధించి రశీదులు ఇస్తున్నారు. ఈ పన్ను నుంచి తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ఏజెన్సీ సిబ్బందికి కొంత మొత్తం అడ్డదారిలో సమర్పించి రాత్రి వేళ మట్టిని యధేచ్ఛగా తరలిస్తున్నారు. రాత్రి సమయాల్లో రెవెన్యూ, పోలీస్ శాఖలు, రైతుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకుని అర్ధరాత్రి తమ దందాను కొనసాగిస్తున్నారు. చెరువు మట్టిని ఇటుక బట్టీల కోసం వాడుతున్నందున మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని అక్రమ మార్గంలో మట్టిని రాత్రి సమయాల్లో తరలించుకుపోయి అక్కడ వ్యాపారులకు అధిక లాభార్జనకు అమ్ముతున్నారు. ఈ దందా గత మూడు నెలల నుంచి జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడంతో రైతులు మండిపడుతున్నారు. అంతే కాకుండా అధికారులకు అందరికీ మామూళ్లు ఇస్తున్నామని అందుకే మాకు ఎవరు ఏమి చేయరని మట్టి తరలిస్తున్న దందాదారులు బహిరంగంగా అంటున్నారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇక్కడ జరుగుతున్న మట్టి దందాపై పలు పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై పరిసర ప్రాంత గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఇక్కడ జరుగుతున్న మట్టి దందాపై జిల్లా కలెక్టర్ స్పందించి ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

## మత్స్యకార భరోసా లబ్ధిదారులు ఎంపిక కోసం సర్వే



సంతబొమ్మాళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

చేపలు వేట నిషేదం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం అందించే భరోసా కోసం లబ్ధిదారులు ఎంపికపై శుక్రవారం తీరప్రాంత గ్రామాల్లో అధికారులు సర్వే చేపట్టారు. ఇటీవల రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వేట నిషేదం సమయంలో ప్రతి మత్స్యకారుడుకు రూ.20వేలు భరోసా అందిస్తామని ప్రకటించిన విషయం తెల్సిందే. ఈ మేరకు ఫిషరీస్ డీడీ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఫిషరీస్ అసిస్టెంట్‌లు ఎం.సున్నాపల్లి, డి.మరువాడ, పాత మేఘవరం గ్రామాలలో లబ్ధిదారులు ఎంపిక చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ అసిస్టెంట్‌లు పాల వెంకటేష్, పి.సురేష్, సాగర్‌మిత్రలు నవీన, గాయత్రిదేవి, మత్స్యకారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ నర్తు రామారావు శుక్రవారం కవిటి మండలం గోవిందపుట్టుగ గ్రామంలో జరిగిన శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభాతవార్త-కవిటి

## వైభవంగా బెల్లుపడ యజ్ఞంజలయాత్ర

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



బెల్లుపడలో నిర్వహించనున్న శ్రీరామతారక మహా మంత్ర సహిత పంచకుండాత్మక యజ్ఞం జలయాత్ర వైభవంగా సాగింది. గ్రామస్తులు హరేరామ హరేకృష్ణ నామసంకీర్తనతో బాహుదానది నుంచి పవిత్ర జలాలను శోభాయాత్రగా తీసుకు వచ్చారు. బెల్లుపడ, ఉప్పాడవీధి, కార్జివీధి, డైలీమార్కెట్ రోడ్డు, మెయిన్‌రోడ్డు మీదుగా బాహుదానది వరకు శోభాయాత్ర నిర్వహించారు. కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ఊరేగింపు జరిగింది. కలశాలతో పవిత్ర జలాలను తీసుకు వచ్చి ఇంటి ముందు కుంభస్థాపన చేపట్టారు. శనివారం ఉదయం విశ్వక్షేణపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, మండప ఆవాహనంతో అగ్నిప్రతిష్ట కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ జలయాత్రలో ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




ఇచ్ఛాపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పెట్రోల్ బంకుల్లో అగ్నిప్రమాదాలు సంభవించిన ప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎఎస్‌పేట ఫైర్ స్టేషన్ అగ్నిమాపక అధికారి కె.ప్రశాంత్‌కుమార్ కోరారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈదుపురం నయార యుటిరెడ్డి పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదాలు,నివారణ చర్యలు గురించి డెమో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రావాడ సూర్యారావు, ఎస్.నీలాచలం, కామరాజు, ప్రసాద్, కాశీనాథ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేక అడ్డుకుంటున్నారు..

### సర్పంచ్ కుమారి కాళీవరప్రసాద్



కవిటి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

లండారుపుట్టుగ పంచాయతీలో ఇటీవల జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక గత ప్రజాప్రతినిధులు నేటి అభివృద్ధిని అడ్డుకుంటు న్నారని లండారిపుట్టుగ పంచాయతీ సర్పంచ్ కుమారి కాళివరప్రసాద్ ధ్వజమెత్తారు. బుధ వారం లండారిపుట్టుగ పంచాయతీల్లో సర్పంచ్ స్వగ్రామం నందు విలేకర్ల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ లండారిపుట్టుగ పంచాయతీలో 30 ఏళ్లుగా పాలించిన పాలకులు ఎటువంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. ఉపాధిహామీలలో నిధులను దారి మళ్లించిన నాయకులే, నేడు మేము చేసిన అభివృద్ధికి అడ్డు పడుతున్నారని అన్నారు. బటన్ నొక్కిన ప్రభుత్వ మాదిరి కాదని అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతుంది కూటమి ప్రభుత్వం అని అన్నారు. పంచాయతీలో ఉపాధిహామీ పనులను ఇవ్వక కూలీల పొట్ట కొడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో అధికార యంత్రాంగాన్ని తమ అధికార బలంతో ఆటంకపరిస్తున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా అభివృద్ధి ధ్యేంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేత లక్ష్మితో పాటు వందలాది మంది పంచాయతీ ప్రజలు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలో నవ్య ప్రతిభ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ఆలివ్‌రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహనకై జిల్లాస్థాయిలో విద్యాశాఖ శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని నందిగాం నవ్య ద్వితీయ బహుమతి పొందింది. బారువ బీచ్‌లో శనివారం జరగనున్న ఆలివ్ రిడ్లే తాబేళ్ల పండుగ కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, తదితరుల చేతుల మీదుగా నవ్య బహుమతి అందుకోనుంది. ఈ సందర్భంగా విద్యార్థిని నవ్యకు అలాగే ఆమెకు తర్ఫీదు ఇచ్చిన చిత్రలేఖనం ఉపాధ్యాయుడు జి.పాపారావుకు మండల విద్యాశాఖ అధికారులు సి.హెచ్.గోవింద, ఎల్.వి.ప్రతాప్, పాఠశాల హెచ్ఎం డి.గోవిందరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## స్మార్ట్ ట్రేడర్ ప్లాన్ లాంచ్

ఎచ్చెర్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న డిస్కౌంట్ బ్రోకరేజీ ప్లాట్‌ఫాం స్టాక్కార్ట్ తన స్మార్ట్రేజీని ప్లాన్‌ను అధికారికంగా ప్రకటించింది. ఇది స్మార్ట్‌గా మరియు మరింత చౌకగా వ్యాపారం చేయాలనుకునే చురుకైన ట్రేడర్ల కోసం రూపొందించిన అద్భుతమైన జీరో-బ్రోకరేజ్ సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ఆఫర్ మూడు దశాబ్దాలకు పైగా భారతీయ స్టాక్ బ్రోకింగ్ పరిశ్రమలో నమ్మకమైన పేరు అయిన ఎస్ఎంసి గ్లోబల్ సెక్యూరిటీస్ యొక్క ఆర్థిక నైపుణ్యంపై నిర్మించబడింది. నేటి డైనమిక్ మార్కెట్‌లో ట్రేడర్లుకు సామర్థ్యం అంటే ఏమిటో స్టాక్కార్ట్ పునర్నిర్వచిస్తోంది.

## ఏప్రిల్ 24 నుంచి ఆముదాలవలసలో టీ20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

*ఆముదాలవలస, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టి20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎంఎల్ఎ కప్ నిర్వహిస్తున్నట్లు సీఎంసిసి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి) తెలియజేశారు. శుక్రవారం మైదానంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ టోర్నమెంట్‌ను ఈ ఏప్రిల్ 24వ తేదీ నుంచి మే నెలల 25వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 22వ తేదీన బహిరంగంగా పాల్గొన్న టీమ్‌లను లాటరీ తీయబడునని వివరించారు. 22వ తేదీ మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ఆసక్తిగల టీములు వారి ఎంట్రీని నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు 15 టీంలు వచ్చాయని తెలిపారు. టోర్నమెంట్ నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చురుగ్గా నిర్వహిస్తున్నారు. పోటీలు నిర్వహణ ఉదయం 9 నుంచి మ్యాచ్ పూర్తయ్యేంత వరకు జరుగుతాయని తెలియజేశారు. టి20 నాకౌట్ మ్యాచ్‌లుగా పాల్గొన్న టీంలు గుర్తించాలని తెలిపారు. ఆంధ్ర క్రికెట్ ఆధ్వర్యంలో జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ఎంపైర్లు ఇక్కడ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని వివరించారు. క్రీడాకారులు ఆడుకునేందుకు వీలుగా మైదానాన్ని, పిచ్‌ను చదును చేసినట్లు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలను ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ ఏడాది జిల్లాస్థాయిలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎన్.ఈశ్వరరావు, గంధం గిరి, బలివాడ శ్రీను, ఎస్.సురేష్, ఎస్ఎంఎస్, మెట్ట నాగు, కాత్రసుధా, బి.రమేష్ అసోసియేషన్ తెలియజేసింది.



# శ్రీకాకుళం వార్త



## ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి పూర్తి బాధ్యత వైకాపాదే

### శ్రీకాకుళం పార్లమెంటరీ తెదేపా జిల్లా అధ్యక్షులు కలమట

కొత్తూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర వెనుకబాటుతానానికి గత ప్రభుత్వం వైకాపాదే పూర్తిబాధ్యత అని శ్రీకాకుళం పార్లమెంటరీ తెదేపా జిల్లా అధ్యక్షులు మరియు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలం తన స్వగ్రామం మాతలలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని కూడా లేని విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అహోరాత్రులు కష్టపడి వేసిన అభివృద్ధిని దుర్మార్గపు వైకాపా ప్రభుత్వం తన మూర్ఖపు విధానాలతో వెనక్కి పంపించిందని కలమట తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్రకి పరిశ్రమలు తీసుకుని రాకపోగా వచ్చిన పరిశ్రమలను కూడా వెనక్కి పారిపోయేలా చేసిన ఘనత వైకాపాకే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రఖ్యాత లాలు గ్రూప్ సంస్థ పారిపోయేలా చేసి ఉత్తరాంధ్ర యువత పొట్ట కొట్టిన పాపం వైకాపాదేనన్నారు. విశాఖ రుషికొండ ఐటి సెజ్ నుంచి 14 కంపెనీలు పారిపోయేలా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా కాకుండా ఫ్రాంక్లిన్ టెంపుల్టెన్, హెచ్‌సీఎల్, ఐభీమ్, ఫింటెక్, హెచ్ఎస్‌బిసి, షుగర్ ఫ్యాక్టరీలు ఇలా ఎన్నో పరిశ్రమలు వైకాపా చేసిన దౌష్టికాలను భరించలేక రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయాయని కలమట ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఐటి, తయారీ, టెక్స్‌టైల్స్, ఫార్మ వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు ప్రత్యేక కార్యాచరణలు అమలు చేస్తూ కొత్త సంస్థలకు ఆహ్వానం పలుకుతుందన్నారు. ఇప్పటకే విశాఖపట్నంలో టిసిఎస్ వంటి ప్రఖ్యాత సంస్థలను ఆకర్షించడంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇప్పటికే విజయం సాధించిందని ప్రభుత్వ తీరును కొనియాడారు. టిసిఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడితో 12వేలు ఉద్యోగాల కల్పనతో యువతకు తోడుగా నిలుస్తుందన్నారు. మంత్రి నారా లోకేష్ కృషితో నూతన సంస్థలన్నీ రాష్ట్రంలో మరలా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధం అవుతున్నాయన్నారు. అనకాపల్లిలో అర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ సుమారు 1,35,964 కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టబోతుందన్నారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి శిక్షన కోసం ప్రముఖ సంస్థ సిస్కోతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం జరిగిందన్న విషయాన్ని ఈ సందర్భంగా కలమట గుర్తు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని లోకేష్ చేసిన అమెరికా పర్యటన జైత్రయాత్రలా సాగి మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుకు వైకాపా కారణమైతే నేడు ఉత్తరాంధ్రను అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ముందుకు సాగుతోందన్న సంగతి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో ఘనంగా ఐఐటి అవగాహన సదస్సు




నరసన్నపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

స్థానిక శ్రీజ్ఞానజ్యోతి స్కూల్‌లో శుక్రవారం ఐఐటి అవేర్నెస్ కార్యక్రమం ఐఐటి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెం టార్స్ అకాడమీ ఐఐటి ఫౌండర్ మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థుల పట్ల, వారి ఐఐటి మార్కుల పరంగా హర్షం వ్యక్తం చేశారు. విశిష్ట అతిథిగా బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులైన పాగోటి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు రానున్న కాలంలో ఐఐటి యొక్క ఆవశ్యకతను వివరించి వారి యొక్క భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ వెలమల భాస్కరరావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిరుద్యోగ గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు : ఎమ్మెల్యే కూన

*ఆముదాలవలస, ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



నిరుద్యోగ గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించడబడిందని ఎమ్మెల్యే మరియు పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 18 నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ మారియు ఉద్యోగ అవకాశాలు కల్పించబడినవని తెలిపారు. కోర్సు శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, యూనిఫామ్ మరియు కోర్సు మెటీరియల్ ఇవ్వబడుననని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



గుడ్‌ఫ్రైడే సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. అన్ని చర్చిలలో క్రైస్తవ విశ్వాసుకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈదుపురం ఒడియా బాపిస్ట్ చర్చిలో ఫాస్టర్ బిమ్మోబెహరా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గొల్లవీధి ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో నిర్మలమ్మ, శివరావు, చుక్కా ఢిల్లీరావు, ప్రత్తి విజయ్ కుమార్ గువ్వాడ దిలీప్, ప్రత్తి అమిత్, ఫాస్టర్ జాన్సన్‌లు యేసుక్రీస్తు పలికిన ఏడు మాటలను వివరించారు. ఈ కార్యక్రమంలో తాతాజీ, వజ్రపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. హోలి బాపిస్ట్ చర్చిలో ఫాస్టర్ అల్ఫ్రేడ్ సుధాకర్, లీలాగ్రేస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండపల్లి ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో ఫాస్టర్ ప్రకాశరావు ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు జరిగాయి. సోంపేట ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ పాల్గొన్నారు. ఫాస్టర్ అబ్రహం, వరదాన్, లీలా నాగరత్నం, నవీన్‌కుమార్, జోగారావు, చిరంజీవరావు, జనార్ధనరావులు పాల్గొన్నారు. యేసుక్రిస్తు శిలువ విజయోతవ్సవ కార్యక్రమం జరిగింది.

19 -4pg9Chelif.qxd:19 -4pg9Chelif.qxd 1/1/02 7:26 AM Page 1



# ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లతో జాగ్రత్త!

ప్రస్తుతం ప్రతి వస్తువు ఆన్‌లైన్‌లో కొనటం అలవాటయిపోయింది. జుట్టుకు పెట్టుకునే హెయిర్ ఆయిల్ నుండి కాలికి వేసుకునే చెప్పులవరకు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని తెప్పించుకుంటున్నారు. కొన్ని యాప్స్‌ల పట్ల జాగ్రత్త వహించాలి. అదే విషయం వివరంగా ఇక్కడ ప్రస్తావించారు. యాప్స్ కొనే ప్రతి వస్తువునూ విశ్లేషిస్తాయి. దాని ఆధారంగానే ప్రకటనలు చూపిస్తాయి. అందుకు నిజంగా కావాల్సిన మోడల్స్ ఆఫర్‌లో ఉన్నాయా? అని ముందుగా చెక్ చేసుకోవాలి. నిజంగా కావాల్సిన వస్తువు, డ్రెస్ వుంటే తక్షణమే ఇతర కామర్స్ కంపెనీలతో పోల్చి చూడాలి. ఒరిజనల్ రిటైలర్స్ మెయిల్స్‌కు పంపించే నోటిఫికేషన్స్ ఆన్ చేసుకున్నట్లయితే సదరు బ్రాండ్‌కు సంబంధించినదో కాదో తెలుస్తుంది. అలాగే కచ్చితమైన రేటు అర్థమవుతుంది. ఆయా బ్రాండ్స్‌ను సోషల్ మీడియాలో ఫాలో అవ్వాలి. అప్పుడే సేల్స్ విషయాలు అర్థమవుతాయి.



అవసరం లేకున్నా డిస్కౌంట్స్, కూపన్స్ ఉన్నాయని కొనవద్దు. దానివల్ల తెలియకుండా నష్టపోతారు. క్రెడిట్ కార్డు షాపింగ్ ఆధారంగానో.. రిటైల్ షాప్‌లో ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆధారంగానో నోటిఫికేషన్స్ వస్తుంటాయి. పైగా యాప్స్ ద్వారా ఉండే లొకేషన్, క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డుతో ఫలానా బ్రాండ్స్ కొంటున్నారనే సమాచారం ఆ కంపెనీలకు తెలుస్తుంది. కాబట్టి ఫోన్ నెంబర్స్‌ను షాపింగ్ మాల్స్‌లో ఇవ్వొద్దు. నిజంగా తరచూ షాపింగ్ చేస్తున్నట్లయితే మెంబర్‌షిప్స్‌తో కచ్చితంగా లాభపడతారు. ఉచితంగానే ఆయా సంస్థల ఇతర సర్వీసులనూ పొందుతారు. అయితే ఫ్రీ మ్యూజిక్, సినిమాలను ఎన్నిసార్లు చూస్తారనే విషయాన్ని అనాలసిస్ చేసుకోవాలి. ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. మెంబర్‌షిప్ చెల్లించాక ఆయా సర్వీసులను ఉపయోగించుకోకపోతే డబ్బు వృధా అయినట్లు. ఫలానా ప్యాంట్ అద్భుతంగా ఉంది. ఈ షూ తొడిగితే భలే కంఫర్ట్. ఇలాంటి ఫేక్ రివ్యూలను నమ్మవద్దు. ఫలానా కంపెనీ వస్తువు బావుంటుందో లేదా అన్న అనుభవం ఉండాలి. లేదా స్నేహితులు వాడితే దాని గురించి తెలుసుకొని ఉండాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ రోజుల్లో ఫేక్ రివ్యూలు ఇచ్చే సంస్థలు పుట్టగొడుగుల్లా వచ్చాయి. అనే విషయం గుర్తుంచుకోవాలి. చెకప్ ఇన్‌స్టాలో పెయిడ్ ప్రమోషన్స్ చేస్తుంటారు. వాటికి దూరంగా ఉంటేనే మేలు. తక్కువ ధరకు వస్తున్నాయంటే దాని మాన్యు ఫాక్చరింగ్ తేది చెక్ చేయాలి. అలాగే ఫిఫ్టీపర్సంట్ డిస్కౌంట్ అంటే చాలా సార్లు ఫ్లాట్ కాదని గుర్తుంచుకోవాలి. ఒక వేళ ఫిఫ్టీ సెవెంటీ పర్సెంట్ డిస్కౌంట్ అని చూసినా.. ఇంతకు ముందు దాని ధర తెలుసుండాలి. లేదా ఇతర పోర్టల్స్‌లో చూసుకోవాలి. ఫైనల్ సేల్ అనే మార్కు ఉందా లేదా చెక్ చేయాలి. రిటర్న్ బ్యాక్ పాలసీ చూడాలి. అలాగైతే నష్టపోతారు.

లేజీ పే లేటర్ ఏది చేసినా ఆ క్షణానికి డబ్బులు కట్టలేదు కదా అనిపిస్తుంది. అయితే ఆ తర్వాత బ్యాంక్ బ్యాలెన్స్ లేనప్పుడు మరీ ఇబ్బందవుతుంది. అందుకే ఆటోమేటిక్‌గా చేసుకోవాలి. ఇలా కుదరకుంటే వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది. పే లేటర్‌కు ఆన్‌టైమ్‌లో బిల్లు కట్టకపోతే సిబిల్ స్కోర్ ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. వారంటీలకు ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తారు. కొన్ని రిపేర్లు వీటి పరిధిలోకి రాకపోవచ్చు. □

## ఆధ్యాత్మికం

# ఏనుగు బలం



ఏనుగు సహజంగా బలమైన జంతువు. మావటి వాడు చాలా నేర్పుతో దానితో మసలుకుంటాడు. ఏనుగు తిరగబడితే ఎవరిని, దేనిని లెక్కచేయదు. అది ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో మావటికే ఎరుక. ఒక్క ఏనుగు తన దంతాలతో కుమ్మేయగలదు. చరిత్రలో, పురాణాలలో ఏనుగుది ప్రత్యేక పాత్ర. ఏనుగు రణరంగంలో ఉంటే, దాని నెక్కి యుద్ధం చేసేవారు మంచి ధైర్యసాహసాలు కలిగి ఉండాలి. ఇంద్రుడు తన శ్వేత ఐరావతం నెక్కి దానవులపై యుద్ధం చేశాడు. మహాభారతంలో, రామాయణంలో, భాగవతంలో ఏనుగుది కీలకపాత్ర. ప్రహ్లాదుడిని ఏనుగులతో తొక్కించమని హిరణ్యకశపుని ఆజ్ఞ. అవి తొండంతో ఆశీర్వదించి వెనకడుగు వేయడం ఆశ్చర్యం. మనం ఏదయినా కార్యం చేయదలచి వచ్చినపుడు వెయ్యి ఏనుగుల బలం ఉంది నాకు అంటూ ఉంటాం. నిజానికి అంత బలం మనకు ఉండదు. వాడుకలో ఆ మాట అంటాం. బలవంతుడు అంటే కండలు తిరిగినవాడు కాదు. బక్క పలుచగా ఉన్న వాళ్లు అత్యంత బలవంతులు. దృతరాష్ట్రుడు అటువంటి కోవకు చెందుతాడు. యుద్ధంలో కౌరవులు నాశనమైన తరువాత ఆ గుడ్డి రాజు ఆలోచనలో విపరీత మార్పు వచ్చింది. యుద్ధంలో ఆసాంతం భీముడే ప్రధాన పాత్ర వహించాడని తెలుసుకున్నాడు. పగ, ప్రతీకారంతో రగిలిపోయాడు. ఆశీర్వాదం కోసం ధృతరాష్ట్రుడి చెంతకు పాండవులు వచ్చినపుడు భీముని సంహరించాలని దుష్ట ఆలోచనతో ఉన్నాడు. పాండవుల అలికిడి విని 'నాయనా భీమా' అంటూ లోలోపల పళ్లు కొరుకుతూ ఆలింగనం చేసుకుంటూ ఉంటే శ్రీకృష్ణుడు వారించి మాయ కంచు విగ్రహం సృష్టించాడు. తనివి తీరా ఆ విగ్రహాన్ని తన కౌగిలిలో తుత్తునియలు చేశాడు. ఆశ్చర్యపోవడం పాండవుల వంతయింది. చూడటానికి అంధ రాజు బక్క పలుచగా ఉన్నా, వెయ్యి ఏనుగుల బలం అతనిది. కండలు పెంచిన వాడికి అటువంటి బలం ఉంటుంది అనుకోవడం భ్రమ.

- కనుమ ఎల్లారెడ్డి

## ఆరోగ్య భాగ్యం

# పల్మోనరీ టి.బి



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

టిబి మానవాళికి తెలిసిన మొదటి వ్యాధి అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇది మూడు మిలియన్ సంవత్సరాల క్రితం తూర్పు ఆఫ్రికాలో మొదట వచ్చింది. అప్పటి నుండ ప్రపంచవ్యాప్తంగా 10 మిలియన్ల మంది టిబితో బాధపడుతున్నారు. అందులో అయిదు మిలియన్ల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారు. ఇది ఆగమగ తేడా లేకుండా వస్తుంది. ఇది 40 ఏళ్ల తర్వాత స్త్రీల కన్న పురుషుల్లో ఎక్కువగా కనిపించడంతో దీన్ని యువకుల దోపిడీ వ్యాధి అని పిలిచేవారు. 19వ శతాబ్దంలో టి.బితో అనేక మంది మరణించేవారు. దాంతో దీన్ని మృత్యువ్యాధులన్నింటికి కెప్టెన్ అని పిలిచేవారు. దీన్ని శృంగార వ్యాధిగా కూడా పరిగణించేవారు. గత 50,60 సంవత్సరాలలో టిబి రోగుల సంఖ్య తగ్గినా వ్యాధి తీవ్రతలో, అది రూపాంతరం చెందడంలో పెద్దగా తేడా లేకపోవడంతో దీన్ని వైట్‌డెత్, వైట్‌ప్లేగు, నల్ల ఊపిరితిత్తుల వ్యాధి, పల్మోనాలిస్ అని వివిధ పేర్లతో వ్యవహరించడమైనది. ఇది 46శాతం దక్షిణ ఆసియాలో ఎక్కువగా వస్తుంది. ఇది చైనా, దక్షిణ ఆఫ్రికా, పాకిస్తాన్, ఇండోనేషియా, నైజీరియా, ఇండియాలో ఎక్కువగా కనిపిస్తోంది. జర్మన్ వైద్యుడు మైక్రోబయాలజిస్ట్ డా.రాబర్ట్‌కోచ్ కనుగొనడంతో దీన్ని కోచ్ డిసీజ్ అని అంటారు. డాక్టర్ రాబర్ట్ కోచ్‌ని ఆధునిక క్షయశాస్త్ర పితామహుడు అని అంటారు. టి.బి అనేది లాటిన్ పదం. ఇది ట్యూబర్క్యులమ్ అనే పదం నుండి వచ్చింది. దీని అర్థం చిన్న వాపు, గడ్డ లేదా నోడ్యూల్. దీన్నే పిథిసిస్ అని అంటారు. ఇది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే రాడ్ ఆకారం బాక్టీరియా వల్ల వస్తుంది. ఇది రెండు రకాలుగా వస్తుంది. 1.బోవిన్ టైప్: ఇది జునోసిస్ వ్యాధి. ఇది పశువుల్లో, కనిపించే వ్యాధి. ఇది సోకితే జబ్బుపడరు. వ్యాధి లక్షణాలు టి.బి లక్షణాల్ని పోలి ఉంటాయి. 2.హ్యూమన్ టైప్: ఇది మనుషుల్లో కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. ఇది టి.బి ఉన్నవారు దగ్గినప్పుడు, తుమ్మినపుడు, ఉమ్మివేసినప్పుడు, మాట్లాడినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా గాలి ద్వారా వ్యాపిస్తుంది. ఇది రెండు రకాలుగా ఉంటుంది. 1. అక్యూట్ రకం: ఇది తరుణ వ్యాధిగా ఉండి ఎఫెక్టివ్‌గా ఒకరి నుంచి ఇతరులకి సులభంగా వ్యాపిస్తుంది. వ్యాధి లక్షణాల్ని బట్టి వ్యాధిని గుర్తించవచ్చు. బి.సి.జి వ్యాక్సిన్ ద్వారా, మందుల ద్వారా వ్యాధిని నయం చేయవచ్చు. 2.క్రానిక్ రకం: ఇది దీర్ఘకాలిక వ్యాధి కాబట్టి శరీరంలోని ఇతర అవయవాలకి వ్యాపిస్తుంది. ఇది మొండి వ్యాధిగా ఉండి అనేక కాంప్లికేషన్స్‌ని కలిగిస్తుంది. ఇది రకాలుగా వ్యాప్తి చెందుతుంది. 1. పల్మోనరీ ట్యూబర్క్యులోసిస్: ఇది ప్రధానంగా ఊపిరితిత్తుల్ని ప్రభావితం చేస్తుంది. ఇందులో మూడువంతుల కేసులు పల్మోనరీ టి.బికి చెందినవే. అంటే నూటికి 87 కేసులు వివిధ దశల్లో వ్యాధిని సంక్రమింపచేస్తాయి. దీన్నే టి.బి సంక్రమణం అంటారు. దీనిలో మొదటి దశను ప్రైమరీ ఇన్ఫెక్షన్ లేదా ప్రాథమిక సంక్రమణ అంటారు. వీరిలో క్లినికల్ లక్షణాలుండవు. కొందరిలో అలసట, దగ్గు, లోజ్వరం వంటి లక్షణాలుంటాయి. □



# మిక్స్‌డ్ వెజిటబుల్ చట్నీ

కావాల్సిన పదార్థాలు :
ఉల్లిపాయలు ముక్కలు పావు కప్పు, తరిగిన పచ్చిమిర్చి- రెండు చెంచాలు, తరిగిన అల్లం-అరచెంచా, వెల్లుల్లి రెబ్బలు- నాలుగు, పసుపు- అరచెంచా, టమోటా ముక్కలు- ఒకకప్పు కేరేట్- అరకప్పు, తరిగి కొత్తిమీర,-రెండు చెంచాలు, చింతపండు రసం -రెండు చెంచాలు, పంచదార - ఒక చెంచా, ఉప్పు- తగినంత, నూనె- పావు కప్పు, ఆవాలు ఒక చెంచా, మినపప్పు, ఒక చెంచా జీలకర్ర,ఒక స్పూను, ఎండు మిరపకాయలు- రెండు, ఇంగువ- తగినంత.

తయారీ విధానం :
కేరట్, బీన్స్,కాలీఫ్లవర్‌ముక్కలను కుక్కర్‌లో ఒక విజిల్ వచ్చే దాకా ఉడికించాలి. ఆ తర్వాత బయటకు తీసి చల్లార్చాలి.
. ఒక మూకుడులో నూనె తీసుకొని అందులో తరిగిన ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్ని రెబ్బలు వేసి దోరగా వేయించి చివరగా పసుపు వేయాలి.
ఈ మిశ్రమంలోనే టమోటాలు వేసి ఉడక నివ్వాల్సిన తరువాత ఉడికించిన కూర ముక్కలు వేయాలి. పంచదార కలపాలి.



. కూరముక్కల్లోని నీళ్లు ఆవిరి అయ్యేదాకా మగ్గనివ్వాలి. ఈ మిశ్రమాన్ని కొత్తిమీర చింతపండు రసం, ఉప్పు వేసిముద్దగా చేయాలి.
దీనిని ఒక గిన్నెలో పెట్టుకోవాలి.
. వేరే మూకుడులో కొద్దిగా నూనె ఆవాలు, మినపప్పు జీలకర్ర, ఎండు మిర్చి, ఇంగువ వేసి వేయించాలి. దీనిని గిన్నెలోని పచ్చడిలో కలపాలి. □

# పిల్లల వాకర్లు

అప్పుడే తప్పటడుగులు వేస్తూ, నడక నేర్చుకుంటున్న పిల్లలకి కన్వర్టబుల్, సీటెడ్ బేబీ వాకర్లు మంచి ఎంపిక. అలసటతో బుజ్జాయిలు పడిపోకుండా వాళ్లకు నచ్చినప్పుడు నడుస్తూ ఇబ్బందిగా ఉన్నప్పుడు కూర్చొనే అవకాశం ఈ రెండింటిలో ఉంటుంది. ఆటవస్తువులుగానూ ఇవి ఉపయోగపడతాయి. వాకర్లమీదే ఆకర్షించే బొమ్మలూ, పాటలూ వచ్చే డిజైన్లు ఉన్నాయి. ఏడాదిన్నర, రెండేళ్ల పిల్లలయితే పుష్‌బేబీ వాకర్‌ను ఇవ్వవచ్చు. కాళ్ల కండరాల బలం, అడుగుల్లో, అవయవాల్లో సమన్వయం పెంచడంలో ఇవి సహాయ పడతాయి. మోటార్‌స్కిల్స్‌నూ మెరుగు పరుస్తాయి. కానీ వాకర్‌ను ఉపయోగించే పిల్లలు, ఉపయోగించని వాళ్లకు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. □

# దక్షిణ మధ్య రైల్వే నుంచి డెహ్రాడూన్ బిలాస్‌పూర్‌లకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 18,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ డెహ్రాడూన్,బిలాస్‌పూర్‌లకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి డెహ్రాడూన్ వెళ్లే నెంబర్ 07077ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 22నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో డెహ్రాడూన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07078ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24నుంచి మే 29వరకు ప్రతి గురువారం డెహ్రాడూన్ నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు కాజీపేట,రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్,బల్హార్షా, నాగ్‌పూర్,ఇటార్సీ, హబీబ్‌గంజ్, బినా,ఝాన్సీ,ఆగ్రా కంటోన్మెంట్, మధుర,హజరత్ నిజామొద్దీన్,మీరట్,రూర్కీ, హరిద్వార్ స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే బిలాస్‌పూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 08263ఎక్స్‌ప్రెస్ మే 12నుంచి జూన్ 2వరకు ప్రతి సోమవారం బిలాస్‌పూర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కాచిగూడ నుంచి బిలాస్‌పూర్ వెళ్లే నెంబర్ 08264ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ మే 13నుంచి జూన్ 3వరకు ప్రతి మంగళవారం కాచిగూడ నుంచి బిలాస్‌పూర్‌కు బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో భాటపారా,రాయిపూర్,దుర్గ్, రాజ్‌నందగావ్, డోంగర్ ఘర్, గొండియా, వాడ్సా, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల, రామగుండం, కాజీపేట, చర్లపల్లి,మల్కాజిగిరి స్టేషన్లలో నిలుస్తాయి.

# నేడు థీమ్ ఇ చెక్ అంశంగా స్వచ్ఛ దివస్ - మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ఈ నె 19 మూడవ శనివారం విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఈనెల థీమ్ ఇ చెక్‌గా నిర్వహించాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్ కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి,చైర్మన్ పట్టాభిరామ్ తో పాటు అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు హాజరయ్యారు..కార్యక్రమం నిర్వహణ,చేయాల్సిన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేసారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతుంది..ఒక్కో నెల ఒక్కో థీమ్ తో పన్నెండు నెలల పాటు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా రాష్ట్రఆన్ని వందశాతం స్వచ్ఛతగా మార్చాలనేది సీఎం లక్ష్యం అని మంత్రి నారాయణ చెప్పారు...ఇప్పటికే మూడు నెలలు పూర్తికాగా ఈనెల అంటే 19 వ తేదీ శనివారం ఇచెక్ అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని మంత్రి సూచించారువరుసగా మూడు నెలల పాటు సీఎం చంద్రబాబు ఏదో ఒక జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో కేవలం మున్సిపల్ కమిషనర్లు మాత్రమే కాకుండా అన్ని శాఖల అధికారులను,ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు..స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా తీసుకోవల్సిన చర్యలపై మంత్రి నా రాయణ అధికారులకు పలు సూచనలు చేసారు. ఇ చెక్ అంటే అన్ని మున్సిపాల్టీలు,గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు,దుకాణాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీయూజ్ చేయడం.దీనికోసం మున్సిపాల్టీల్లో ప్రత్యేకంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు..ఇప్పటికే మున్సిపాల్టీల్లో ఉన్న ఆర్ ఆర్ ఆర్ సెంటర్లను ఇవేస్ట్ కలెక్షన్ సెంటర్లుగా మార్చనున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు....ఈ సెంటర్లలో ఇవేస్ట్ ను సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు...ఇళ్లు,దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు,టీవీలు,ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఇవేస్ట్ కలెక్షన్ సెంటర్లలో ఇవ్వడం ద్వారా వారికి తగినంత నగదు కూడా చెల్లిస్తారు..ఇదే సమయంలో మహిళలకు కూడా ఉపాధి కలగనుంది...రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీల్లో మొత్తం 222 ఇవేస్ట్ కలెక్షన్ సెంటర్లు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి చెప్పారు...స్థానికంగా ఉండే మహిళా సంఘాల్లోని సభ్యులు కూడా ఇవేస్ట్ సేకరించేలా అవకాశం ఉంటుంది...ఇలా సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీయూజ్ చేసేందుకు ఉపయోగించేలా పలు కంపెనీలు ముందుకొస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ కార్యక్రమం శనివారం ఒక్క రోజు మాత్రమే కాకుండా ఇ వేస్ట్ తొలగింపునకు నిత్యం అందుబాటులో కలెక్షన్ సెంటర్లు ఉండేలా ఏర్పాట్లు చేసామన్నారు. శనివారం నుంచి జరిగే ఇవేస్ట్ కలెక్షన్ కోసం మున్సిపల్ కమిషనర్లు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని విజయవంతం చేయాలని మంత్రి నారాయణ సూచించారు.

# ప్రధాని పర్యటనకు ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పనుల శంకుస్థాపన కోసం మే 2వ తేదీన ప్రధాని పర్యటన కోసం మంత్రులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొల్లు రవీంద్రలతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటైంది. ప్రధాని పర్యటన కోసం నోడల్ అధికారిగా జి.వీరపాండియన్ ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రధాని పర్యటన ఏర్పాట్లతో పాటు నిర్మాణ పనుల శంకుస్థాపన, పెట్టుబడుల ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆర్గనైజింగ్ కమిటీ పర్యవేక్షించనుంది. అమరావతి పనుల పునః ప్రారంభానికి మే రెండో తేదీన ప్రధాని మోదీ రానున్న దృష్ట్యా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ సభకు సుమారు 5 లక్షల మంది పాల్గొనేలా, ప్రధాన వేదిక వద్ద 50 వేల మంది కూర్చునేలా, లక్ష మంది రోడ్ల వెంబడి నిలబడి ప్రధానికి స్వాగతం పలికేలా ప్లానే చేస్తున్నారు. మే 2న సాయంత్రం 4 గంటలకు అమరాతి పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక ఏర్పాటు చేస్తున్న బహిరంగసభ వేదిక వద్ద నుంచే పనులను ప్రారంభించనున్నారు. మోదీ పర్యటన దృష్ట్యా వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన వేదిక తూర్పు అభిముఖంగా ఉండనుంది. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలను అధికారులు కేటాయించారు. పీఎం మోదీతో పాటు ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు అవసరం కాగా, సచివాలయం ఎదుట ఇప్పటికే మూడు హెలీప్యాడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరొకటి రెడీ చేస్తున్నారు. హెలీప్యాడ్ నుంచి వేదిక వరకు ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి పీఎం మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు.

ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వరుస సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు.అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ఖరారయిన ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్ అనుసరించి మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక బహిరంగసభ వేదికను ప్రభుత్వం ఎంపిక చేసింది. అక్కణ్నుంచే పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని నిర్వహించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించామని, ఆయా రహదార్లలో ఎక్కడా ట్రాఫిక్ సమస్య కలగకుండా తగిన తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ విజయానంద్ అన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు.

వేసవి దృష్ట్యా ప్రధాని పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉందని సీఎస్ స్పష్టం చేశారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పీఎం మోదీ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సచివాలయం వెనుక 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన వేదికను తూర్పు అభిముఖంగా ఉండేలా రెడీ చేస్తున్నారు. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయనున్నారు. ఈ నెల 28వ తేదీ నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలు కేటాయించారు.

# పర్యావరణ పరిరక్షణ దిశగా పరిశోధనలు సాగాలి

## - ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

**అత్తాపూర్ ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన, విస్తరణ సలహా మండలి 48వ సమావేశం శుక్రవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం సెమినార్ హాల్ లో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనిలో విశ్వవిద్యాలయ బోధన సిబ్బంది, శాస్త్రవేత్తలు, రైతులు, ఉద్యాన, పశుసంవర్ధక విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సంస్థలు, వ్యవస్థలూ మారాలని జానయ్య అన్నారు. అధునాతన సవాళ్లని ఎదుర్కొనేందుకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఎప్పటికప్పుడు పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపడుతుందని అదేవిధంగా తాను ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విశ్వవిద్యాలయంలో మార్పులకి శ్రీకారం చుట్టానన్నారు. వీటిని దశలవారీగా చేపడుతు న్నానన్నారు. ఒకప్పుడు ఆహార భద్రత కోసం అధిక దిగుబడి విధానాలు అవలంబించా మన్నారు. అందు కోసం నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించి ఎరువుల ఫ్యాక్టరీలు విరివిగా స్థాపించామని వివరించారు. అందువల్ల నేడు అన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. 1947-50 ల మధ్యకాలంలో దేశం సాధించిన దిగుబడులు నేడు తెలంగాణ ఒకటే సాధిస్తుందన్నారు. మారిన వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి పెరుగుదల కారణంగా నేడు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని జానయ్య అన్నారు. సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు, రోబోటిక్ టెక్నాలజీ వినియోగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆ దిశగా పరిశోధనలు సాగాలని జానయ్య సూచించారు. అదేవిధంగా ప్రకృతి పరిరక్షణకు అనువైన విధానాల్ని తీసుకురావాలన్నారు. దేశవాళీ వంగడాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇద్దరు, ముగ్గురు రైతులకి విశ్వవిద్యాలయం తరపున నాణ్యమైన విత్తనాలు అందించనున్నామన్నారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం రానున్నదన్నారు. రాష్ట్రంలోని అధిక ఆహార ఉత్పత్తులని ఎగుమతి చేయడానికి ఉన్న అవకాశాల్ని అందిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యల్ని తీసుకుంటుందని.. ఈ అంశంలో విశ్వవిద్యాలయం నాలెడ్జ్ భాగస్వామిగా ఉండనుందన్నారు. రాష్ట్రం నుండి ప్రతి ఏటా సుమారు 20వేల కోట్ల రూపాయల విలువ గల బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉందని.. కానీ అందుకు అవసరమైన వనరులు లేవన్నారు. ఆహార ఉత్పత్తులకి విలువ జోడింపుకు అవసరమైన పరిశోధనలపై దృష్టి పెట్టాలని జానయ్య సూచించారు. పరిశోధన, విస్తరణలకు సంబంధించి 2022-23, 2023-24 నివేదికలని పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఉపకులపతి జానయ్య ఇతర అధికారులతో కలిసి విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ విభాగం వివిధ అంశాలపై రూపొందించిన సీడీ లని విడుదల చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్ విద్యాసాగర్ వందన సమర్పణ చేశారు.



వివిధ అంశాలపై రూపొందించిన సీడీ లని విడుదల చేస్తున్న ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తదితరులు

# ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టు దాడిగానే భావిస్తున్నాం! : సిపిఐ రామకృష్ణ

**విజయవాడ ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కె.రామకృష్ణ వ్యాఖ్యానించారు. జడ్జీలకు బాధ్యత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన సుప్రీంకోర్టు తాజా తీర్పు రాష్ట్రపతిని ఆదేశిస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని కామెంట్ చేశారు. అయితే ఉప రాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నామని రామకృష్ణ అన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన భారతదేశంలో అధికారంలో ఉన్న పెద్దలు న్యాయవ్యవస్థపై దాడి చేస్తున్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం.

19-4-25 TERA PAGE 8.qxd:19-4-25 TERA PAGE 8.qxd 1/1/02 6:30 AM Page 1



తెర

# 'దూరదర్శని' నుంచి లిరికల్ వీడియో

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం దూరదర్శని. కలిపింది ఇద్దరిని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెలుతుందా అనే లిరికల్ వీడియో సాంగ్‌కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు. సింధుజ, శ్రీనివాసన్ ఆలపించిన ఈ బ్యూటిఫుల్ సాంగ్‌కు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి అన్నారు. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ, నా అభిమాన దర్శకుడు, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది. 1990వ నేపథ్యంలో అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం ఎంతో రీసెర్చ్ చేసి దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు" అని తెలిపారు. సువిక్షిత్ బొజ్జ, గీతిర రతన్, భద్రం, కృష్ణా రెడ్డి, కిట్టయ్య, చలపతి రాజు, జెమిని సురేష్, జి.భాస్కర్, భద్రమ్, లావణ్య రెడ్డి, తేజ చిట్టూరు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ:



# 'ఓదెల 2' సక్సెస్ మీట్

తమన్నా భాటియా లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఓదెల 2. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం తమన్నా నాగ సాధువుగా అదరగొట్టారు. వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న విడుదలైన ఓదెల2 అన్ని చోట్ల బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. సక్సెస్ ప్రెస్ మీట్‌లో మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ, మేము ఈ సినిమా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసిన ఆడియన్స్‌కి థాంక్యూ. మేము ఆశించిన రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి రావడం చాలా ఆనందంగా ఉంది. తమన్నా నాగ సాధువుగా ఫస్ట్ లుక్ రిలీజ్ అయినప్పటి నుంచే ఈ సినిమాపై చాలా అంచనాల ఏర్పడ్డాయి. తన పెర్ఫార్మన్స్ ఈ సినిమాకి హైలైట్‌గా ఉండబోతుందని మేము ముందే చెప్పాము. అది ఈరోజు ఆడియన్స్ చెప్పడం చాలా ఆనందంగా ఉంది. తమన్నా వశిష్ట సింహా మధ్య పోటాపోటీ పెర్ఫార్మన్స్ ఉంటుందని చెప్పాము. అది ఆడియన్స్ విట్నెస్ చేస్తున్నారు. ఇది ముఖ్యంగా లేడీస్‌తో ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన సినిమా. ఈరోజు ఒక ప్రీమియర్ లాగా మొదలైంది. ఈ వారాంతం మీ ఫ్యామిలీతో కలిసి వచ్చి ఈ సినిమాని అద్భుతంగా ఎంజాయ్ చేయవచ్చు. ఈ సినిమాలో సైకిల్ ఎపిసోడ్, క్లైమాక్స్‌లో వచ్చే రెండు సర్ప్రైజ్ ఎలిమెంట్స్, అలాగే మరికొన్ని సీక్వెన్స్లు మిమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేయబోతున్నాయి. ఒక మంచి ఎక్స్పీరియన్స్‌తో థియేటర్స్ నుంచి బయటికి రండి. ఈ సినిమాకి చాలా సక్సెస్ సెలబ్రేషన్స్ ఉంటాయి. ప్రేక్షకుల నుంచి వచ్చిన రెస్పాన్స్‌కి థాంక్స్ చెప్పాలని ఈ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సినిమాని దీవించిన శివునికి, ప్రేక్షక దేవుళ్ళకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అన్నారు. ప్రొడ్యూసర్ డి మధు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. సుదర్శన్ 35 ఎంఎం లో ఈ సినిమాని ప్రేక్షకులతో కలిసి చూశాను. చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా అందరికీ కనెక్ట్ అయింది. ముఖ్యంగా లేడీస్ చాలా బాగా కనెక్ట్ అయ్యారు. డివైన్ ఫుల్ క్యారెక్టర్‌లో తమన్నా అద్భుతంగా చేశారు. అలాగే వశిష్ట కూడా పోటాపోటీగా చేశాడు. ఇది మర్చిపోలేని రోజు. సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. ముందు ముందు ఇంకా గొప్ప సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయి అన్నారు. వశిష్ట ఎన్ సింహ మాట్లాడుతూ.. ఇది నాకు చాలా స్పెషల్ డే. థియేటర్స్‌లో ఆడియోస్‌తో కూర్చుని ఈ సినిమా చూశాను. ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. ఇది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. శివతాండవం థియేటర్స్‌లో మొదలైంది. దాని విశ్వరూపం రేపట్నుంచి అందరికీ అర్థమవుతుంది. అందరికీ తెలుస్తుంది. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్యూ అన్నారు.



# 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' ఫస్ట్ సింగిల్ రిలీజ్

యంగ్ ట్యాలెంటెడ్ దీక్షిత్ శెట్టి హీరోగా అభిషేక్ ఎమ్ దర్శకత్వంలో రూపొందుతున్న తెలుగు కన్నడ బైలింగ్వల్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి. బృందా ఆచార్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీ దేవి ఎంటర్ టైనర్స్ బ్యానర్‌పై హెచ్ కె ప్రకాష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ హర ఓం సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. జుధాన్ శ్యాండీ ఈ సాంగ్‌ని డివైన్ వైబ్‌తో పవర్ ఫుల్ నంబర్‌గా కంపోజ్‌చేశారు. ఆశ గురించి తెలియజేసే బట్టు విజయ్ కుమార్ లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా వున్నాయి. మంగ్లీ పవర్ ఫుల్ వోకల్స్ సాంగ్‌ని మరో స్థాయికి తీసుకెళ్ళాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రానికి అభిషేక్ జే డీవోపీగా పని చేస్తున్నారు. తేజస్ ఆర్ ఎడిటర్. రఘు మైసూర్ ప్రొడక్షన్ డిజైనర్. నటీనటులు: దీక్షిత్ శెట్టి, బృందా ఆచార్య టెక్నికల్ టీం: రచన, దర్శకత్వం: అభిషేక్ ఎమ్, నిర్మాత: హెచ్ కె ప్రకాష్, బ్యానర్: శ్రీ దేవి ఎంటర్‌టైనర్స్, సంగీతం: జుధాన్ శ్యాండీ, డీవోపీ: అభిషేక్ జే, ఎడిటర్: తేజస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: రఘు మైసూర్ పీఆర్వో: వంశీ శేఖర్.



# 'కిల్లర్' గ్లింప్స్ విడుదల

శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ మరో సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ కిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందు కొస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్‌పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి నిర్మిస్తున్నారు. కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం ప్యాచ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ నెల 30న ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. సరికొత్త సైఫై యాక్షన్ థ్రిల్లర్‌గా లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలి జెన్స్, థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేందుకు కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ముస్తాభవుతోంది. ఈ సినిమాను త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



నటీనటులు: జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, చందూ, గౌతమ్, దశరథ, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: జగదీశ్ బొమ్మిశెట్టి, మ్యూజిక్: అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, వీఎఫ్ఎక్స్: వర్చువల్ ప్రొడక్షన్: మెర్జ్ ఎక్స్ ఆర్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), బ్యానర్స్: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్ ఆర్, ఏయు అండ్ ఐ, నిర్మాతలు: పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభ రెడ్డి, రచన, దర్శకత్వం: పూర్వాజ్.

# రిలీజ్‌కు రెడీ 'జింఖానా'

మలయాళం బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అలప్పుజ జింఖానా ఇప్పుడు తెలుగులో కూడా సంచలనం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25, 2025న రెండు తెలుగు రాష్ట్రాల థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. నజ్లెన్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు ఖలీద్ రహ్మాన్ దర్శకత్వంలో వైబ్స్, ఫైట్స్, ఫన్ బ్లెండ్‌తో ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్ అయ్యింది. లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ప్లాన్ బి మోషన్ పిక్చర్స్, రీలిస్టిక్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి విష్ణు విజయ్ మ్యూజిక్ అందించారు, జిమ్మి ఖలీద్ డీవోపీగా పని చేశారు. నిషాద్ యూసుఫ్ ఎడిటర్. నటీనటులు: నస్లెన్, లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్, కార్తీక్, షోన్ జాయ్, అనఘ రవి, నంద నిశాంత్ మరియు నోయిలా ఫ్రాన్సీ దర్శకత్వం: ఖలీద్ రెహమాన్ రచన: ఖలీద్ రెహమాన్, శ్రీని శశీంద్రన్, నిర్మాతలు: ఖలీద్ రెహమాన్, జాబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి, సంగీతం: విష్ణు విజయ్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: జిమ్మి ఖలీద్ సాహిత్యం: సుహైల్ కోయా, ఎడిటర్: నిషాద్ యూసుఫ్ ఆర్ట్ డైరెక్టర్: ఆషిక్ ఎస్, పీఆర్వో: వంశీ శేఖర్.



# 'సింగిల్' సాంగ్ లాంచ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడు. ఫస్ట్ సింగిల్ ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీ. సెకండ్ సింగిల్ గ్రూవ్ టు ది ఫ్రస్టేషన్ యాంథమ్ సిర్రకైంది సింగిల్ బతుకు కొద్దిసేపటి క్రితం విడుదలైంది. "ఫ్రస్టేషన్ యాంథెమ్"గా ఈ పాట, ఒంటరి జీవితాన్ని ఒక వేడుకలా చూపిస్తుంది. పాటలో సరదా సాహిత్యం, ఆకట్టుకునే మాస్ అప్పీల్ ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్ వోకల్స్, రామజోగయ్య శాస్త్రి చమత్కారమైన సాహిత్యంతో ఈ సాంగ్ అలరిస్తోంది. శ్రీ విష్ణు, వెన్నెల కిషోర్‌తో కలిసి ఒంటరితనంని హ్యూమర్‌తో జోడిస్తూ చెప్పడం హిలేరియస్‌గా ఉంది. కేతికా శర్మ, ఇవానా ఈ చిత్రంలో హీరోయిన్స్. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్, ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. సింగిల్ మూవీ మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. నటినటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు.






# ఒటిటిలో 'శివంగి'

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వం వహించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే థియేటర్స్‌లో రిలీజ్ అయిన సినిమా అందర్నీ ఆకట్టుకుంది. ఇప్పుడు ఈసినిమా భవానీ మీడియా ద్వారా ఆహా ఓటీటీలో స్ట్రీమ్ అవుతుంది. తెలుగు వర్షన్‌స్ట్రీమ్ అవుతుండగా నేటి నుంచి తమిళ వెర్షన్ ప్రసారం కానుంది. ఆద్యంతం ఆకట్టుకునే గ్రిప్పింగ్గా సాగే ఈ థ్రిల్లర్లో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్‌వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లేతో ఈ చిత్రం ప్రేక్షకుల్ని ఎంటర్టైన్ చేయనుంది. ఈ వీకెండ్‌లో డోంట్ మిస్ ఇట్.



# 'నేను-కీర్తన'కు భారీ స్పందన

చిమటా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం నేనుకీర్తన. చిమటా జ్యోతిర్మయి(యు.ఎస్.ఏ) సమర్పణలో, చిమటా లక్ష్మీ కుమారి నిర్మించారు. గత ఏడాది ఆగస్టు 30న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మంచి ఆదరణ దక్కింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 16 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. 99 రూపాయల రెంట్ తో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రా నికి ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వస్తోంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యూస్ రాబట్టుకుంది. లవ్, సెంటిమెంట్, యాక్షన్, రొమాన్స్, కామెడీ, హర్రర్‌తో పాటు అన్ని ఎలిమెంట్స్‌తో మల్టీ జానర్ మూవీగా చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) ఈ చిత్రాన్ని రూపొందిం చారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ కావడంతో ఈ చిత్రానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతున్నారు. జానీ పాత్రలో రమేష్ బాబు నటించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. జానీ అన్యాయాలను ఎదురించే యువకుడిగా, అపాదలో ఉన్న వారికి సాయం చేసే వ్యక్తిగా నటించారు. అయితే ఓ విషయంలో తను శత్రువులతో పోరాడాల్సి వస్తుంది. అదే టైమ్‌లో జానీ లైఫ్‌లోకి కీర్తన వస్తుంది. ఇద్దరి మధ్య మొదలైన స్నేహం ప్రేమగా మారుతుంది. కీర్తన ప్రమాదంలో ఉన్న విషయం జానీకి తెలుస్తుంది. ఆ ప్రమాదం నుంచి కీర్తను జానీ ఎలా బయటకు తీసుకువచ్చాడనేది చాలా ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. కుల్లు మనాలిలో చిత్రీకరించిన పాత్రలు, యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్‌గా ఉన్నాయి. ఊహిం చని మలుపులతో కథను హర్రర్ వైపుకు తీసుకెళ్ళాడు దర్శకుడు. రిషిత, మేఘన హీరోయిన్లుగా నటించి అందరినీ ఆకట్టుకు న్నారు. రేణు ప్రియా, సంధ్య, జీవా, విజయ్ రంగరాజ్, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ తదితరులు ఇతరపాత్రల్లో మెప్పించారు. ఈ చిత్రం ఐఎమ్‌డీబీలో 8.9 రేటింగ్‌ను సొంతం చేసుకుంది. బుక్‌మై షోలో 9.3రేటింగ్‌ను సొంతం చేసుకుంది. చిత్రం: నేనుకీర్తన, నటీనటులు: చిమటా రమేష్ బాబు, రిషిత, మేఘన, రేణు ప్రియా, సంధ్య, జీవా, విజయ్ రంగరాజ్, జబర్దస్త్ అప్పా రావు, జబర్దస్త్ సన్నీ, మంజు నాథ్ తదితరులు, బ్యానర్: చిమటా ప్రొడక్షన్స్, సమర్పణ: చిమటా జ్యోతిర్మయి(యు.ఎస్.ఏ).



# సూపర్ ఓవర్ కిక్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ మ్యాచ్‌లు ఎంత మజా ఇస్తాయో అంతకంటే ఎక్కువ కిక్ ఇచ్చేది సూపర్ ఓవర్. ప్రస్తుత ఐపిఎల్‌లో తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ ఆ ముచ్చట తీరింది. అయితే ఇప్పటి వరకు ఐపిఎల్‌లో ఎన్నిసార్లు సూపర్ ఓవర్లు జరిగాయనేది అసక్తికరంగా ఉంది. ఐపిఎల్ 2025లో తొలిసారిగా ఈ నెల 16 రాత్రి సూపర్ ఓవర్ జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ టై అవ్వడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఇలా ఇప్పటి వరకు ఐపిఎల్ చరిత్రలో 14 సూపర్ ఓవర్ మ్యాచ్‌లు జరిగాయి. ప్రస్తుతం ఐపిఎల్ 18వ సీజన్ జరుగుతుండగా, ఇప్పటి వరకు 14 మ్యాచ్‌లలో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. ఐపిఎల్‌లో మొదటి సూపర్ ఓవర్ మ్యాచ్ 23 ఏప్రిల్ 2009లో జరిగింది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలిసారిగా సూపర్ ఓవర్ ఆడాయి. ఇరు జట్లు 20 ఓవర్లలో 150 పరుగులు చేయడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 6 బంతుల్లో 16 పరుగుల లక్ష్యానుంచగా, రాజస్థాన్ 4 బంతుల్లోనే ఛేదించింది. అలాగే 12 మార్చి

## 14 మ్యాచ్‌ల్లో సూపర్ ఓవర్‌లో ఫలితం

## మస్తు మజాగా ఐపిఎల్

2010లో కింగ్స్ పంజాబ్ 11, చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 136 పరుగులు చేశాయి. దీంతో సూపర్ ఓవర్‌లో పంజాబ్ 18 పరుగులు చేసి విజయం సాధించింది. 16 ఏప్రిల్ 2013లో బెంగళూరు, ఢిల్లీ డేర్‌డెవిల్స్ మధ్య మ్యాచ్‌లో ఇరు జట్లు 152 స్కోర్ చేయడంతో జరిగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ ఇచ్చిన 12 పరుగులను 2 బంతుల్లోనే బెంగళూరు పూర్తిచేసింది. 19ఏప్రిల్ 2013న సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ రెండు జట్లు 130 పరుగులు చేయడంతో జరిగిన సూపర్ ఓవర్‌లో బెంగళూరు టార్గెట్‌ను హైదరాబాద్ ఈజీగా ఛేదించింది. 2014లో కోల్‌కతాతో జరిగిన సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ 11 పరుగులు చేసి గెలిచింది. 2015లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన సూపర్‌ఓవర్‌లో పంజాబ్ సూపర్ ఓవర్‌లో 12 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. 2017లో గుజరాత్ లయన్స్‌తో సూపర్ ఓవర్ ఫైట్‌లో ముంబై 11 రన్స్‌తో గెలిచింది. 2019లో సన్‌రైజర్స్‌తో సూపర్ ఓవర్ ముంబై ఇండియన్ 9 పరుగులు చేసి విజయానికి చేరుకుంది. 2019లో కోల్‌కతాతో జరిగగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 10 రన్స్‌తో గెలిచింది. 2020లో కింగ్స్ పంజాబ్‌లో జరిగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 2 పరుగులు ఛేదించి విజయం పొందింది. 2020లో ముంబైతో జరిగిన సూపర్ ఓవర్‌లో ఆర్సీబీ, 2020లో సన్‌సైజర్స్‌తో సూపర్ ఓవర్ మ్యాచ్ కోల్‌కతా నైట్‌రైడర్స్ 2 రన్స్ లక్ష్యాన్ని ఛేదించగా, 2020లో అదే రోజు రాత్రి జరిగిన మరో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. ఇందులో ట్విస్ట్ ఏంటంటే ఆ జట్లు 2 సార్లు సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. పంజాబ్ కింగ్స్, ముంబై మధ్య జరిగిన మొదటి సూపర్ ఓవర్ టై అయింది. రెండు జట్లు కూడా ఐదేసి పరుగులు చేయడంతో రెండో సూపర్ ఓవర్ ఆడించగా, దీంటో పంజాబ్ 11 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. 2021లో సన్‌రైజర్స్‌తో సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 3 రన్స్‌తో గెలిచింది.



## జావెలిన్ త్రోలో భారత్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జావెలిన్ త్రోలో భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా 2025 సీజన్‌ను స్వర్ణ పతకంతో శుభారంభం చేశాడు. దక్షిణాఫ్రికాలో జరిన పాచెఫ్‌స్ట్రూమ్ ఇన్విటేషనల్ ట్రాక్ ఈవెంట్‌లో 27 ఏళ్ల నీరజ్ చోప్రా విజేతగా నిలిచాడు. ఆరుగురు పోటీపడ్డ ఈ ఈవెంట్‌లో నీరజ్ జావెలిన్‌ను 84.52 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాకు చెందిన డూ స్మిట్ 82.44 మీటర్లు విసిరి రజతాన్ని సంపాదించగా, దక్షిణాఫ్రికాకే చెందిన మరో జావెలిన్ త్రోయర్ రాబర్ట్ సన్ కాంస్యం సాధించాడు. ఇక నీరజ్ పాల్గొన్న ఈ మీట్‌కు వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ ఛాలెంజర్ ఈవెంట్‌గా గుర్తింపు ఉంది. దిగ్గజం జాన్ ఎలెజ్నిను కొత్త కోచ్‌గా నియమించుకున్నాక నీరజ్ చోప్రా పోటీపడ్డ తొలి టోర్నీలో టాప్ ర్యాంక్‌లో నిలవడం విశేషం. నీరజ్ తదుపరి మే నెల 16వ తేదీన జరిగే దోహా డైమండ్ లీగ్ మీట్‌లో, ఆ తర్వాత మే 24న పంచ్‌కులాలో జరిగే క్లాసిక్ జావెలిన్ త్రో టోర్నీలో నీరజ్ చోప్రా పోటీ పడతాడు.

## మహిళల వరల్డ్ కప్‌కు పాకిస్థాన్ క్వాలిఫై

### థాయ్‌లాండ్‌పై 87 పరుగుల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా ఈ ఏడాది సెప్టెంబర్-అక్టోబరులలో జరగనున్న మహిళల వన్డే వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు పాకిస్థాన్ జట్టు అర్హత సాధించింది. వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో టాప్-1లో నిలిచిన జట్టుకు ప్రపంచ కప్ బెర్త్‌లు లభిస్తాయి. ఈ నేపథ్యంలో క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా లాహోర్‌లో థాయ్‌లాండ్‌తో జరిగిన నాల్గవ లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 87 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 205 పరుగులు చేసింది. సిద్రా అమిన్ 80 పరుగులు, 9 ఫోర్లు, కెవెటన్ సనా ఫాతిమా 62 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా అర్థ సెంచరీలతో రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు దిగిన థాయ్‌లాండ్ 34.4 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లలో సనా ఫాతిమా, నశ్రా సంధూ, రమీన్ షమీమ్ 3 వికెట్లు చొప్పున పడగొట్టారు. దీంతో ఎనిమిది పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న పాకిస్థాన్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్రపంచ కప్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ నెల 19వ తేదీన జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పాకిస్థాన్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడిపోయినా ఆ జట్టుకు వచ్చిన ధోకా ఏమీ లేదు. కాగా బాంగ్లాదేశ్ 8 పాయింట్లతో ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా వరల్డ్ కప్ టోర్నీకి అర్హత సాధించింది. బంగ్లాదేశ్ ఓడిపోయి, వెస్టిండీస్, స్కాట్లాండ్ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో గెలిస్తే ఈ మూడు జట్లు 6 పాయింట్లతో సమ ఉజ్జీలుగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో మెరుగైన రన్ రేట్ ఉన్న జట్లు ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది. ఇలా రన్ రేట్ పరంగా బంగ్లాదేశ్‌కే మరో బెర్త్ దక్కే అవకాశం ఉంది.

## వరల్డ్ బిలియర్డ్స్ ఛాంపియన్‌గా సౌరవ్



**న్యూఢిల్లీ:** ఐబిఎస్‌ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ టోర్నమెంట్‌లో భారత స్టార్ క్యూయిస్టు సౌరవ్ కొఠారీ చాంపియన్‌గా నిలిచాడు. ఐర్లాండ్ వేదికగా జరిగిన ఫైనల్లో సౌరవ్ 725-480 పాయింట్ల తేడాతో ఏస్ క్యూయిస్టు పంకజ్ అద్వానీపై అద్భుత విజయం సాధించాడు. ఇటీవలి చాంపియన్‌షిప్ చరిత్రను పరిశీలిస్తే ఏకంగా 325 పాయింట్లతో సౌరవ్ అద్భుతమైన బ్రేక్ సాధించాడు. ప్రత్యర్థికి ఎక్కడా అవకాశమివ్వని సౌరవ్ 119, 112 స్కోర్లతో గేమ్‌పై పట్టు నిలబెట్టుకున్నాడు. ఈ క్రమంలో తన కెరీర్‌లో తొలిసారి ఐబిఎస్‌ఎఫ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అంతకు ముందు ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ డిఫెండింగ్ ఛాంపియన్ పంకజ్ సెమీ ఫైనల్లో 1070-300తో సహచరుడు ధ్రువ్ సిత్వాలాను చిత్తు చేశాడు. ఆరంభంలో రెండు బ్రేక్‌లు సాధించి 400 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచిన పంకజ్ ఆ తర్వాత అదే జోరు కొనసాగించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. 2016 నుండి పంకజ్ ఈ టోర్నీలో ఓడిపోలేదు. సరిగ్గా 35 ఏండ్ల క్రితం సౌరవ్ తండ్రి, దిగ్గజ క్యూయిస్టు మనోజ్ కొఠారీ ప్రపంచ బిలియర్డ్స్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.

## మహిళల గ్రాండ్ ప్రిలో.... భారత్ స్టార్లు

# దివ్య, హంపి విజయం





**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో నాల్గవ రోజు ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్, మరో గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి మెరిశారు. దివ్య ఖాతాలో మూడో గెలుపు చేరగా, హంపి వరుసగా రెండో విజయం నమోదు చేసింది. భారత్‌కే చెందిన మరో ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు ద్రోణవల్లి హారిక, వైశాలి రమేష్‌బాబుల మధ్య జరిగిన మరో ముఖాముఖి పోరు డ్రా గా ముగిసింది. జార్జియాకు చెందిన మెలియా సలోమతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో ఆడిన మహారాష్ట్ర అమ్మాయి దివ్య 77 ఎత్తుల్లో విజయాన్ని అందుకుంది. రష్యాకు చెందిన పోలీనా షువలోవాతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో ఆడిన హంపి 33 ఎత్తుల్లో గెలిచింది. ఇక వైశాలి, హారిక మధ్య జరిగిన గేమ్ 34 ఎత్తుల్లో డ్రా అయింది. మంగోలియాకు చెందిన బత్కుయాగ్ మున్‌గున్‌తుల్‌తో జరిగిన గేమ్‌లో బల్గేరియాకు చెందిన సుర్గుల్‌సలీమోవా 55 ఎత్తుల్లో, చైనాకు చెందిన జు జినెర్ 39 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా కష్లిన్‌స్కాయాపై గెలుపొందారు. కాగా 10 మంది క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగనుంది.

# 192% పెరిగిన పసిడి దిగుమతులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** ఓవైపు బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నా దీనిపై మోజు మాత్రం తగ్గడం లేదు. ఆ స్థాయిలో దేశంలో బంగారం దిగుమతులు పెరుగుతున్నాయి. తాజాగా మార్చి నెలకు సంబంధించిన గణాంకాలను వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసింది. అంతకుముందు నెలతో పోలిస్తే దిగుమతుల విలువ 191.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు రూ.38 వేల కోట్లు అన్నమాట. దిగుమతులు భారీగా పెరగడంతో అదే స్థాయిలో ద్రవ్యలోటు పెరుగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మార్చి మధ్య సుమారు 58 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి అయ్యింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం 45.54 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే 27.27 శాతం మేర ఈ పెరుగుదల నమోదైంది. ఈ స్థాయిలో దిగుమతులు పెరుగుదల బంగారంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, బ్యాంకుల నుంచి డిమాండ్, ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల విలువ పెరుగుతోంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి పసిడి ధర దేశ రాజధాని ఢిల్లీలో రూ.98 వేలు పైనే పలుకుతోంది. ఇటీవల పెరుగుదలకు అమెరికా అధ్యక్షుడు అనుసరిస్తున్న వాణిజ్య విధానాలే కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. ఇక వెండి దిగుమతులు మాత్రం 85 శాతం మేర తగ్గి 119.3 మిలియన్ డాలర్లుగా నమోదైనట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పూర్తి ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.24 శాతం మేర తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. భారత్ దిగుమతి చేసు కుంటున్న బంగారంలో 40 శాతం వాటాతో స్విట్జర్లాండ్ అగ్రస్థానంలో ఉంది. యూఏఈ 16 శాతం, దక్షిణాఫ్రికా 10 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలోకి దిగుమతయ్యే మొత్తం దిగుమతుల్లో దీని వాటా 8 శాతం అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. టన్నుల్లో చూసుకుంటే 202324 ఆర్థిక సంవత్సరంలో భారత్ 795.32 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకోగా 2024 25 ఆర్థిక సంవత్సరంలో 757.15 టన్నులకు తగ్గింది. ఫిబ్రవరి నెలలో 62 శాతం మేర తగ్గగా.. అంతకుముందు జనవరిలో 40.8 శాతం, 2024 డిసెంబర్‌లో 55.39 శాతం మేర దిగుమతులు పెరగడం గమనార్హం. ప్రస్తుతం చైనా తర్వాత రెండో అతిపెద్ద దిగుమతిదారుగా భారత్ ఉంది. ముఖ్యంగా జువెలరీ ఇండస్ట్రీ నుంచి డిమాండ్



## ఇన్ఫి నారాయణ మూర్తి మనవడికి రూ.3.3కోట్ల డివిడెండ్

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ తాజా త్రైమాసిక ఫలితాల సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.22 చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. దంపతుల సంతానం ఏకాగ్రహ్ రోహన్ మూర్తి. కంపెనీలో తన వాటా షేర్లలో ఏకంగా 15 లక్షల షేర్లను మనవడి పేరు మీద రిజిస్టర్ చేశారు. ఈ షేర్లను రోహన్ నాలుగు నెలల వయసు ఉన్నప్పుడే బహుమతిగా ఇచ్చారు. బహుమతి ఇచ్చే సమయంలో ఈ షేర్ల విలువ రూ.240 కోట్లకు పైగా ఉంది. ఇక తాజాగా ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్ కింద ఒక్కో షేరుకు రూ.22

దీంతో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తి ఇన్ఫీ నుంచి రూ.3.3 కోట్లు అందుకోనున్నారు. ఐటీ సంస్థ ఇన్ఫోసిస్‌లో ఉన్న షేర్ల ద్వారా ఈ ఆదాయం సమకూరనుంది. నారాయణమూర్తి కుమారుడు రోహన్ మూర్తి, అపర్ణ కృష్ణన్ చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఏకాగ్రహ్ 15 లక్షల షేర్లు కలిగి ఉండటంతో డివిడెండ్ రూపంలో రూ.3.3 కోట్లు అందుకోనున్నారు. దీంతో ఇప్పటివరకు ఏకాగ్రహ్ అందుకున్న మొత్తం డివిడెండ్ ఆదాయం రూ.10.65 కోట్లకు చేరుకుంటుంది. ఫలితంగా అతిపిన్న వయస్కులైన మిలియనీర్లలో నారాయణమూర్తి మనవడు ఒకడిగా నిలిచాడు. ఇక కుమార్తె అక్షత మూర్తి ఇన్ఫోసిస్‌లో 1.04శాతం వాటా కలిగి ఉన్నారు. ఇన్ఫోసిస్ డివిడెండ్ ప్రకటన ద్వారా రూ.87.51 కోట్ల భారీ ఆదాయం పొందనున్నారు. ఇక నారాయణ మూర్తి రూ.33.3 కోట్లు, ఆయన భార్య సుధామూర్తి రూ.76 కోట్లు అందుకున్నారు. ఇన్ఫోసిస్ మరో 240 మంది ట్రైనీలపై వేటు వేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వారికి మెయిల్స్‌ను పంపినట్లు కథనాలు వస్తున్నాయి. కంపెనీ నిర్వహించిన అంత ర్గత పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు సమాచారం. ఇదే కారణంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో 300 మందికి పైగా ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించిన విషయం తెలిసిందే.



## శాటిలైట్ టోల్ విధానంపై కేంద్రం క్లారిటీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** శాటిలైట్ ఆధారిత టోల్ విధానం అమలుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మే 1 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయడంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేసింది. ప్రస్తుత ఫాస్టాగ్ ఆధారిత టోల్‌విధానం స్థానే శాటిలైట్ టోల్ విధానాన్ని మే 1 నుంచే అమలు చేయబోతున్నారంటూ కొన్ని వార్తలు వచ్చాయి. దీనిపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం, ఫీజు వసూలుకు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపే అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద అమరుస్తారు. ఇందులో ఎఎన్‌పిఆర్‌తో పాటు ఫాస్టాగ్ కలగలిపి సేవలందిస్తారు. అంటే ఎఎన్‌పిఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే, వాహనాలు ఆగకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్ వసూలు చేస్తారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఇ-నోటీసులు జారీ చేస్తారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధిస్తారు. ఎప్పటి నుంచి అమలుచేయాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ శాఖ తెలిపింది.



## ఉద్యోగుల తొలగింపు అవాస్తవం: టిసిఎస్

# వాణిజ్యం

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)పై పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. అమెరికా ఉద్యోగులపై ఐటీ దిగ్గజం వివక్ష చూపిస్తోందని దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు విమర్శిస్తున్నారు. దీనిపై అమెరికాలో సమాన ఉపాధి అవకాశాల కమిషన్ (ఇఇఒసి) దర్యాప్తు చేపట్టింది. ఈ విషయాన్ని కథనంలో పేర్కొంది. ప్రధానంగా 40 ఏళ్లు పైబడిన దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు టీసీఎస్ తీరుపై పక్షపాత లే ఆఫ్‌లు అమలు చేస్తోందని ఆరోపణలు చేశారు. హెచ్1 బీ వీసా కలిగిన భారతీయ ఉద్యోగులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. ఈ ఆరోపణల్ని టీసీఎస్ ఖండించింది. ఈ మాటల్లో వాస్తవం లేదని కేవలం తప్పుదారి పట్టించడానికి చేస్తున్న ప్రయత్నమని స్పష్టం చేసింది. తాము అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపింది. ఇదే తరహా ఆరోపణలు గతంలో బ్రిటన్‌లోని ఓ ఉపాధి ట్రైబ్యునల్‌లోనూ వెలుగులోకి వచ్చాయి. అక్కడ ముగ్గురు టీసీఎస్ ఉద్యోగులు వయసు, జాతీయత ఆధారంగా వివక్షకు గురైనట్లు ఆరోపించారని ది గార్డియన్ నివేదించింది. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఫలితాలను ప్రకటించిన టీసీఎస్, అమెరికా కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 5.3 శాతం పెరిగి రూ.64,479 కోట్లకు చేరిందని పేర్కొంది. నాలుగో త్రైమాసికంలో ఉద్యోగుల తొలగింపు రేటు 13 శాతం నుంచి 13.3 శాతం పెరిగిందని తెలిపింది. అమెరికా టారిఫ్‌ల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన అనిశ్చితి మధ్య 6.07 లక్షల మంది ఉద్యోగులకు వేతన పెంపును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.




## ఫెడ్ ఛైర్మన్‌ను తొలగిస్తాం: ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ పనితీరుపట్ల ట్రంప్ మండిపడ్డారు. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నా తాను అనుకున్న విధంగా అమెరికా వేగంగా వాటిని తగ్గించడం లేదని అభిప్రాయ పడ్డారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ఇటీవల ఓ సమావేశంలో తెలిపారు. వినియోగదారుల వ్యయంలో మందగమనం సంభవించే అవకాశముందని, ముఖ్యంగా ఆర్థిక పరిస్థితులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతోందని వ్యాపార వర్గాల్లో అంచనాలు నెలకొన్న సమయంలో ఫెడ్ చైర్మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ ప్రభుత్వ విధానాలు ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్న అంశంపై స్పష్టత వచ్చే వరకు ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించడంలో ఏ మాత్రం తొందర పడబోమని పావెల్ స్పష్టం చేశారు. కానీ ట్రంప్ త్వరగా వడ్డీరేట్ల కోతను కోరుకుంటున్నారు. ఇమిగ్రేషన్,టాక్సేషన్, నియంత్రణలు, టారిఫ్ వంటి విధానపరమైన మార్పుల వల్ల ఆర్థిక వ్యవస్థపై కలిగే ప్రభావం పట్ల ఫెడరల్ రిజర్వ్ స్పష్టత కోరుతోందని పావెల్ పేర్కొన్న మరుసటి రోజే ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు (ఇసిబి)ఎప్పుడో రేట్లు తగ్గించిందని ట్రంప్ అన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోతకు పూనుకోవాలని సూచించారు. ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్‌గా జెరోమ్ పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ పదవీ కాలం 2026 చివరి వరకు ఉంది. ఆయనను 2017లో ట్రంప్ ప్రతిపాదించారు. త్వరలో 2022లో బైడెన్ మరో నాలుగేళ్ల పాటు ఫెడ్ ఛైర్మన్‌గా కొన సాగించారు.



## సివిలియన్ హెలికాప్టర్లకు డిమాండ్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో సివిలియన్ హెలికాప్టర్ల సంఖ్య రెట్టింపు అవుతుందని ఎయిర్‌బస్ హెలికాప్టర్స్ అంచనా వేసింది. మెడికల్ ఎమర్జెన్సీలు, డిజాస్టర్ రిలీఫ్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్, టూరిజం రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతుండడం ఇందుకు కారణమని తెలిపింది. ఇది కీలకమైన సేవల కోసం హెలికాప్టర్లపై ఆధారపడడాన్ని సూచిస్తుంది. దేశంలో ప్రస్తుతం 250 సివిల్ హెలికాప్టర్లున్నాయి. ఇది ప్రపంచ సివిలియన్ ఫ్లీట్‌లో సుమారు ఒక శాతంగా ఉంది. ఈ వాటా ప్రస్తుతానికి స్వల్పంగానే ఉన్నప్పటికీ, దేశంలోని వైవిధ్యమైన భౌగోళిక పరిస్థితులు కారణంగా ఎయిర్‌బస్ హెలికాప్టర్లకు అపారమైన మార్కెట్ ఉంటుందని అంచనా వేస్తుంది. కొండ రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాల్లో హెలికాప్టర్ కార్యకలాపాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం కూడా ఈ సర్వీసులను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రాంతీయ హెలికాప్టర్ సేవలతో సహా సరసమైన విమాన కనెక్టివిటీని అందించేందుకు ఉడాన్ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రాజెక్టు సంజీవని ద్వారా మారుమూల ప్రాంతాల్లో వేగవంతమైన వైద్య సహాయం అందించేందుకు చర్యలు చేపడుతుంది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా హెలిపోర్టులను ఏర్పాటు చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తున్నారు. ఎయిమ్స్ రిషికేశ్‌లోహెలికాప్టర్ అంబులెన్స్ సర్వీసులకు ఆదరణ పెరిగింది. ఇక్కడ ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ అత్యవసర వైద్య సేవల కోసం సిబ్బందిని, రోగ్యులను తరలిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.